

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 81 పేజీలు : 10+4 వెల : 6.50


నేటినుంచి గంగా పుష్కరాలు 2లో

ఎముకలు విరిచేసి.. బకెట్‌లో కుక్కి.. అప్పుల గొడవకు బాలుడు బలి 3లో


ప్రారంభానికి ముస్తాబైన హైదరాబాద్‌లోని కొత్త సచివాలయం

# ఉసురు తీస్తున్న వైపరీత్యాలు

## వడగాడ్పులకు ఐరోపా దేశాల్లో 15 వేలమందికిపైగా మృతి

## భారత్, పాక్, చైనాలో తీవ్ర నష్టం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** వాతావరణంలో ఏర్పడిన మార్పులు, వేడి వాతావరణం పెరిగిపోవడం, గ్రీన్‌హౌస్ ఉద్గారాలు తగ్గిపోతున్న కారణంగా ప్రపంచవ్యాప్తంగా వేసి ఉష్ణోగ్రతలకు శీతల దేశాల ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. భారత్‌లో అయితే రుతుపవనాలకు ముందున్న సీజన్‌లో భారత్ పాకిస్తాన్‌లు ఈ వేసవి ఉష్ణోగ్రతల కారణంగా పంటలదిగబడులు కూడా క్షీణించాయి. దీనివల్లనే భారత్ గోధుమ ఎగుమతులపై బ్యాన్ విధించింది. బియ్యం ఎగుమతులపైనా భారత్ ఆంక్షలుప్రకటించింది. గింజధాన్యాల ఎగుమతులకు ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభం అయినప్పటినుంచి మరింతగా కొరత ఎదుర్కొన్నారు. అంతర్జాతీయ ఆహార ఉత్పత్తుల మార్కెట్లలో మరిన్ని సమస్యలు కూడా ఎదురయ్యాయి. గింజధాన్యాలకు మరింత కొరత ఎదుర్కొన్నాయని, ప్రత్యేకించి భారత్‌లో పంటదిగుబడులు తగ్గడంవల్లనేనని ప్రపంచ వాతావరణ సంస్థ ప్రకటించింది. రుతుపవనాల సీజన్‌లో భారత్‌లో వరదలు కూడా ≫2

# ఆ 40 కోట్లు.. ఎవరికెంత?



## దస్తగిరి చెబుతున్నది నిజమేనా అని అవినాష్‌ను ప్రశ్నించిన సిబిఐ

## మూడవ రోజున భాస్కర్ రెడ్డి, ఉదయ్‌ల సమక్షంలో ఆరుగంటలు సాగిన విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం రేపిన మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో హైదరాబాద్ కేంద్రంగా సాగుతున్న సిబిఐ విచారణ వేగం పుంజుకుంది. ఈ కేసులో అనుమానితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డిని వరుసగా మూడవ రోజు సిబిఐ అధికారులు ఆరు గంటల పాటు విచారించారు. ఇప్పటికే బుధ, గురువారాల్లో అవినాష్ రెడ్డిని విచారించిన సిబిఐ తాజా విచారణలో భాగంగా ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగించారు. ఇదే సమయంలో ఈ కేసులో ఇప్పటికే అరెస్టయి చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీలుగా వున్న అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, వీరి ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు చంచల్ గూడ జైలు నుంచి కస్టడీలోకి తీసుకుని ఆరు గంటలకు పైగా విచారించారు. అవినాష్ రెడ్డిని ఈ నెల 25వ తేదీ వరకు నిత్యం విచారించేందుకు సిబిఐ అధికారులు హైకోర్టు నుంచి అనుమతి పొందడం తెలిసిందే. ఇదే సమంలో భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను ఈ నెల 19వ తేదీనుంచి 24వ తేదీవరకు ఆరురోజులపాటు కస్టడీలోకి తీసుకుని ≫7

## హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై 'సుప్రీం' స్టే

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం రేపిన మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయకుండా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిలుపై సుప్రీం కోర్టు శుక్రవారం స్టే విధించింది. అవినాష్ రెడ్డిని అరెస్టు చేయకుండా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి దాఖలుచేసిన అత్యవసర పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం విచారణకు స్వీకరించింది. ఈ సందర్భంగా సునీతారెడ్డి తరపున వాదించిన సుప్రీం కోర్టు సీనియర్ న్యాయ వాది సిద్ధార్థ లూథ్రా వివేకా ≫2

# నేడే రంజాన్



**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండగ శనివారం నాడు జరగనుంది. ఆకాశంలో శుక్రవారం నాడు నెలవంక కనిపించడంతో రంజాన్ శనివారం నాడు జరుపుకోవచ్చని సౌదీ అరేబియాలోని మత పెద్దలతో పాటు ఢిల్లీలోని ముస్లిం మత పెద్దలు శుక్రవారం సాయంత్రం అధికారికంగా ప్రకటించారు. ప్రభుత్వం కూడా శనివారం నాడే రంజాన్ జరగనుందని ప్రకటించడం తెలిసిందే. ఇందులో భాగంగా చివరి శుక్రవారం నాడు హైదరాబాద్ సహా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మసీదులవద్ద ముస్లింలు లక్షలసంఖ్యలో సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద గల చారిత్రాత్మక మక్కా మసీదు పరిసర ప్రాంతాలలో భారీగా ముస్లింలు తరలివచ్చారు. ప్రార్థనలు ప్రశాంతంగాసాగేందుకు సిటీ కొత్వాల్ ఆనంద్, శాంతి భద్రతల అదనపు ≫2

## రేపు త్రిపులార్ టీమ్‌కు అమిత్‌షా తేనేటి విందు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్21:** తెలంగాణలో తమ పార్టీ బలోపేతం కోసం బిజెపి తీవ్రంగాశ్రమిస్తోంది. ప్రజా సంగ్రామయాత్ర పేరిట ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజల్లోకి వెళ్తుంటే... మిగతా ఎమ్మెల్యేలు ప్రెస్‌మీట్లుపెడుతూ ఎప్పటికప్పుడు కెసిఆర్‌సర్కార్ వైఫల్యాలపై విమర్శలు చేస్తున్నారు.ఈ క్రమంలోనే రాష్ట్రంలో పార్టీ సంస్థాగత బలోపేతం, తాజా రాజకీయ పరిస్థితులు,ఇతర పార్టీల నుంచి తమ పార్టీలోకి చేరికలపై చర్చించేందుకు బిజెపి పార్లమెంటరీ ప్రవాస్ యోజన సమావేశాలు నిర్వహిస్తున్నారు. కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఈనెల 23వ తేదీన చేవెళ్లకు రానున్నారు. ఆ రోజు లక్ష మందితో చేవెళ్లలో బిజెపి బహిరంగ సభ నిర్వహిస్తోంది. చేవెళ్ల బహిరంగ సభకు విజయ సంకల్ప సభగా నామకరణం చేశారు. చేవెళ్ల సభను విజయవంతం చేసి తీరుతామని ≫2

# రహదార్ల పక్కన అత్యవసర వైద్యం

## మూడు స్థాయిల్లో .. 6 రకాల ఎమర్జెన్సీ సేవలు

## రాష్ట్ర వ్యాప్తంగా 55 ట్రామా కేర్ కేంద్రాల ఏర్పాటు

## వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు ప్రమాదాల కారణంగా అత్యవసర వైద్య సేవలు అందకుండా జరిగే మారణాలను నివారించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇటువంటి సందర్భాల్లో అత్యవసర వైద్య సేవలను అందించడం కోసం ప్రత్యేకంగా తెలంగాణ ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఇన్షియేషన్(టెరి)ని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా 55 ట్రామా కేంద్రాలను ఏర్పాటు చేయాలని సర్కార్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా 55 చోట్ల ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ట్రామా కేర్ సెంటర్లలో హార్ట్ అటాక్, బ్రెయిన్ స్ట్రోక్, మాతాశిశు అత్యవసర సేవలు, ఇతర మెడికల్, సర్జికల్ ఎమర్జెన్సీ వంటి సమయాల్లో అత్యవసర సేవలు తక్షణం అందుతాయన్నారు. ప్రమాదం జరిగిన సమాచారం తెలిసినప్పటి నుంచి ఆసుపత్రికి చేర్చి అవసరమైన వైద్యం అందించే వరకు సమన్వయంతో సేవలు అందుతాయని మంత్రి తెలిపారు.

ఎక్కడా ఆలస్యం జరగకుండా ప్రాణనష్టం కాకుండా చూసుకోవడం సాధ్యం అవుతుందన్నారు. గుర్తించిన ఆసుపత్రుల్లో ఈ ట్రామా కేంద్రాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి హరీష్ రావు తెలిపారు. అత్యవసర వైద్య సేవలు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం టెరిని ఏర్పాటు చేసింది. రాష్ట్ర వైద్యాధికారులు, తమిళనాడు తరహా విధానంపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, ఇక్కడి అవసరాలకు అనుగుణంగా రూపొందించిన నూతన నివేదికపై మంత్రి గతంలో సమీక్ష నిర్వహించారు. ప్రకృతివిపత్తులు, రోడ్డు ప్రమాదాలు, పనిప్రదేశాల్లో ప్రమాదాలు, అగ్ని ప్రమా దాలు సహా హార్ట్ అటాక్, బ్రెయిన్ ≫2

## పేపర్‌లీక్ స్కాం: మరో ఇద్దరు అరెస్టు

### 19కి చేరిన నిందితులు

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో మరో ఇద్దరు అరెస్టయ్యారు. ఈ స్కాం లో మొదట వెలుగు చూసిన ఎఇ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజిలో తాజాగా వికారాబాద్ జిల్లా ఎంపిడిఓ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టంట్‌గా పనిచేస్తున్న మైబయ్యతో పాటు అతని కుమారుడు జనార్ధన్‌ను సిట్ అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. ఈ స్కాంలో కీలక నిందితుడైన డాక్యా నాయక్ నుంచి మైబయ్య ఎఇ పరీక్ష ప్రశ్నాపత్రాన్ని ఆరు లక్షల రూపాయలకు మాట్లాడుకుని రెండు లక్షల రూపాయలు ఫోన్ ద్వారా చెల్లింపులు జరిపి తన కుమారుడు జనార్ధన్ కోసం ఖరీదు చేశాడు. అనంతరం దీనిని మైబయ్య తన కుమారుడు జనార్ధన్‌కు ఇచ్చి ఎఇ పరీక్ష మంచిగా రాసేలా చూశాడు. కాగా విచారణలో తాజాగా వెలుగుచూసిన వివరాల ఆధారంగా మైబయ్యతో పాటు అతని కుమారుడు జనార్ధన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచి న్యాయమూర్తి ఆదేశాల ప్రకారం తండ్రి, కొడుకులను చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు. కాగా మైబయ్యది మహబూబ్‌నగర్ జిల్లా స్వస్థలం. కాగా ఈస్కాంలో వీరి అరెస్టుతో మొత్తం అరెస్టయిన వారి సంఖ్య 19కి చేరింది.


శుక్రవారం న్యూఢిల్లీలో రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అయిన బండి సంజయ్

## కరీంనగర్- హసన్‌పర్తి రైల్వే లేన్‌కు

# కేంద్రం గ్రీన్ సిగ్నల్

● యుద్ధప్రాదికన రీ సర్వే చేయాలని అధికారులకు రైల్వే మంత్రి ఆదేశం ● అతి త్వరలో నివేదిక సమర్పించాలని కోరిన మంత్రి ● కొమురవెల్లిలో స్టేషన్ ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ● రైల్వే మంత్రికి ధన్యవాదాలు తెలిపిన బండి సంజయ్

**హైదరాబాద్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** దశబ్దాలకు పైగా పెండింగ్‌లో ఉన్న కరీంనగర్-హసన్‌పర్తి కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్రం సానుకూలత వ్యక్తం చేసింది. అందులో భాగంగా కొత్త రైల్వే లేన్ నిర్మాణానికి సంబంధించి యుద్ధ ప్రాతిపదికన రీ సర్వే చేసి నివేదిక సమర్పించాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. సర్వే నివేదిక వచ్చిన అనంతరం నిధులు కేటాయింపుతో పాటు రైల్వేలేన్ నిర్మాణ పనులను ప్రారంభంపై నిర్ణయం తీసుకుంటామని హామి ఇచ్చారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ శుక్రవారం న్యూఢిల్లీలో రైల్వే శాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి కరీంనగర్ - హసన్‌పర్తి లైన్ నిర్మాణానికి ≫7






శుక్రవారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో సివిల్ సర్వీసెసెడే సందర్భంగా అవార్డులు ప్రదానం చేసిన ప్రధాని మోడీ

# అమిత్‌షా తేనేటి విందు

ఇప్పటికే ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే తెలంగాణలో అమిత్‌షా పర్యటన పలుమార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. అయితే ఈసారి పర్యటన మాత్రం పక్కా అని తెలుస్తోంది. అమిత్ షా పర్యటన షెడ్యూల్‌ను రాష్ట్ర నేతలు ప్రకటించారు. ఆదివారంనాడు మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు. మధ్యాహ్నం 3.50 గంటలకు నోవాటెల్ హోటల్‌కు చేరుకుంటారు. సాయంత్రం 4 నుంచి 4 గంటల 30 నిమిషాల వరకు ఆస్కార్ అవార్డు విన్నర్స్ ఆర్ఆర్ఆర్ మూవీ టీం సభ్యులతో సమావేశం కానున్నారు. వారిని అభినందిస్తూ జరిగే తేనేటి విందులో పాల్గొంటారు. తర్వాత సాయంత్రం 4 గంటల 30 నిమిషాల నుంచి 5 గంటల 10 నిమిషాల వరకు బిజెపి ముఖ్య నేతలతో సమావేశం కానున్నారు. సాయంత్రం 6 గంటలకు చేవెళ్ల సభకు అమిత్ షా హాజరు కానున్నారు. రాత్రి 7 గంటల వరకు అంటే గంటపాటు సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. రాత్రి 7 గంటల 45 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాత్రి 7గంటల 50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. కాగా, ఈ పర్యటనలో షా రాష్ట్ర బిజెపి నేతల్లో,కార్యకర్తల్లో ఉత్సాహం నింపడమేగాక,అధికార బిఆర్ఎస్‌పై ఎలాంటివ్యూహం అమలుచేయాలో నాయకులు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది. అమిత్ షా సమక్షంలో ఇతర పార్టీల నాయకులు బిజెపిలో చేరనున్నట్లు సమాచారం.

# ఉసురు తీస్తున్న వైపరీత్యాలు

తీవ్రస్థాయిలో ఉన్నాయి. గత ఏడాది జూన్‌లో ఈశాన్య రాష్ట్రంలో వరదల కారణంగా 700 మంది కిపైగా చనిపోయినట్లు వాతావరణ సంస్థ వివరించింది. అలాగే కొండచరియలు విరిగిపడటం, ఉధృతమైన వరదలకారణంగా ఉరుములు మెరుపులవల్ల మరో 900 మందివరకూ చనిపోయినట్లు ప్రపంచ సంస్థ అంచనావేసింది. యూరోప్ దేశాల్లో మరింత అధ్వాన్నస్థితులు నెలకొంటున్నాయి. ఈ వేసవి వడగాడ్పుల కారణంగా భారత్, పాకిస్తాన్, చైనా దేశాల్లో మరింత నష్టం ఎదుర్కొన్నట్లు అంచనా. కరువు, వరదలు, వడగాడ్పులు ప్రపంచస్థాయిలో పెరుగుతున్నట్లు ప్రపంచ వాతావరణసంస్థ వార్షిక నివేదికలో వెల్లడి అయింది. యూరోప్ దేశాల్లో 2022లో కనీసం 15,700 మరణాలు ఈ వడగాడ్పుల కారణంగానే సంభవించినట్లు సంస్థ ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి అనుబంధంగా పనిచేస్తున్న ప్రపంచ వాతావరణ సంస్థ తన వార్షిక నివేదికలో కొన్ని నిర్దిష్టమైన ప్రాంతాల్లో కర్బన ఉద్గారాలు, మిథేన్, నైట్రస్ ఆక్సైడ్ మరింతగాపెరుగుతు పోవడం వల్లనే వడగాడ్పులుపెరిగాయన్నారు. కరువు, వరదలు, వడగాడ్పులు కొన్ని ప్రాంతాల్లో తీవ్రస్థాయిలో విధ్వంసాన్ని సృష్టించాయి. ప్రతి ఉపఖండంలోను ఉన్న దేశాల్లో ఈ వాతావరణ మార్పులు భారీస్థాయిలో ప్రభావం చూపించినట్లు తెలిపారు. అంటార్కిటిక్ సముద్రంలో మంచుగడ్డలు అత్యంత కనిష్టానికి చేరుకున్నాయి. ఐరోప్ కరిగిపోతున్నట్లు సంస్థ గుర్తించింది యూరోపియన్ హిమానీనదాల్లోనే ఈ తరహా పరిస్థితులు ఎక్కువ ఉన్నాయని ప్రపంచ వాతావరణ సంస్థ హెచ్చరించింది. ప్రపంచస్థాయిలో సగటు ఉష్ణోగ్రతలు గడచిన ఎనిమిదేళ్లలో అత్యంత గరిష్టంగా ఉన్నాయి. 1.15 డిగ్రీల సెల్సియస్ ఎక్కువ కూడా ఉన్నాయి. 1850:1900 నాటి సగటుకంటే ఎక్కువ ఉన్నట్లు వెల్లడించింది. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు తరచూ పెరుగుతున్నాయని దీనివల్ల వాతావరణంలో మార్పులు కూడా పెరుగుతున్నట్లు ప్రపంచ వాతావరణసంస్థ సెక్రటరీ జనరల్ పెట్టెరి తలాస్ తన నివేదికలో వెల్లడించారు. 2022లో తూర్పు ఆఫ్రికాలో కరువు తాండవించిందన్నారు. పాకిస్తాన్‌లో రికార్డుస్థాయిలో వర్షపాతం కురిసింది. చైనా, యూరోప్ దేశాల్లో వడగాడ్పులు గతంలో ఎన్నడూ లేనంతగా వీచినట్లు ఆయన తెలిపారు. దీనివల్ల మిలియన్లకొద్దీ జనాభా ఎంతో ఇబ్బందులు పాలయ్యారని, ఆహార కొరత ఎదుర్కొని సామూహిక వలసలకు కారణం అయిందని పేర్కొన్నారు. ఆకలినష్టం కొన్ని బిలియన్ డాలర్లలో ఉంటుందని తాలాస్ వెల్లడించారు. రుతుపవనాల సీజన్‌లో భారత్‌లో కూడా అంచనాలకు మించి వరదలు సంభవించాయి. ప్రత్యేకించి గత ఏడాది జూన్‌లో ఈశాన్యంలో వరదలు ఎక్కువ వచ్చాయి. సుమారు 700కుపైగామరణాలు సంభవించాయి. మరో 900 మంది ఉరుములు మెరుపుల కారణంగా చనిపోయినట్లు ప్రపంచవాతావరణ సంస్థవెల్లడించింది. చైనాలో అయితే ఇంతకుముందెన్నడూ లేనంతగా వడగాడ్పులు కొనసాగాయి. జాతీయ రికార్డులు సైతం బ్రేకయినట్లు తేలింది. జూన్‌మధ్యస్థంనుంచి ఆగస్టువరకూ గత ఏడాది అత్యంత వేడి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 0.5 డిగ్రీ సెల్సియస్ తేడాతోనే వేడి గాలులు పెరిగాయి. చైనాలోని దక్షిణప్రాంతం గ్యాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో మాత్రం సీజనల్ వర్షపాతం 20శాతం నుంచి 50శాతం సగటుకు తక్కువగా నమోదయినట్లు తేలింది. ఇక యూరోప్‌లో కూడా లెక్కలేనన్నిసార్లు వడగాడ్పులు సంభవించాయి. వేసవిలో స్పెయిన్‌లో 4600 మంది చనిపోగా జర్మనీలో 4500, యుకెలో 2800మంది చనిపోయారు. ఎక్కువగా మరణాల్లో 65 లేదా అంతకుమించిన వారే ఎక్కువ ఉన్నారు. ఫ్రాన్స్‌లో వెయ్యి, పోర్చుగల్ వంటిప్రాంతాల్లో మరింత ఎక్కువమంది వడగాడ్పులకు చనిపోయినట్లుప్రపంచ వాతావరణసంస్థ పేర్కొంది.




అస్సాం, అరుణాచల్ మధ్య వివాద పరిష్కారానికి అమిత్‌షా సమక్షంలో శుక్రవారం చరిత్రాత్మక ఒప్పందం కుదిరిన దృశ్యం

# మధ్యంతర ఉత్తర్వులపై 'సుప్రీం' స్టే

హత్య కేసు చాలా దారుణమైనదని అభిప్రాయపడింది. వివేకానంద రెడ్డి హత్యకుగురై రక్తపు మడుగులో పడివుంటే ఆయన గుండెపోటుతో చనిపోయారని నిందితులు ప్రచారం చేశారని ఆయన తెలిపారు. ఈ కేసులో కడప ఎంపి తండ్రి భాస్కర్ రెడ్డిని, మరో ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిని అరెస్టు చేయగా, అవినాష్ రెడ్డిని మాత్రం అరెస్టు చేయకుండా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. ఈ కేసులో రాజకీయ వైరుధ్యాలతో పాటు అనేక అంశాలు వున్నాయని, మొదట్లో ఈ కేసును విచారించిన సిఐని సస్పెండ్ చేయగా ఆ తరువాత వచ్చిన వారి పైన తిరిగి నియమించారని, ఇలా జరగడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. సునీతా రెడ్డి న్యాయవాది వాదనలపై స్పందించిన సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ తెలంగాణ హైకోర్టు ఆదేశాలపై ఎందుకు అభ్యంతరాలు తెలపలేదని సిబిఐ తరపు న్యాయవాదిని ప్రశ్నించారు. దీనికి స్పందించిన సిబిఐ తరపు న్యాయవాది ఈ కేసులో అనుమానితుడుగా వున్న అవినాష్ రెడ్డి ఏపీ సిఎం జగన్‌కు తమ్ముడని తెలిపారు. ఈ కేసులో సాంకేతిక అంశాల ఆధారంగా విచారణ సాగుతోందని, నిందితులకు ఇస్తానన్న 40కోట్ల రూపాయల సుఫారీలో కొంతమేర ముట్టిందని సిబిఐ తరపు న్యాయవాది తెలిపారు. వివేకా హత్య తరువాత నిందితులు ఆయన ఫోటోలనుతీశారని, దీని తరువాత గుండె పోటుగా నమ్మించేదుకు మరికొన్ని ఫోటోలు తీశారని ఆయన తెలిపారు. ఇరువర్గాల వాదనలువిన్న సుప్రీం కోర్టు ఈ కేసులో అవినాష్ రెడ్డి అరెస్టుపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. దీనిపై తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసు తదుపరి విచారణకు ఒక గంట ముందుగానే న్యాయవాదులు కోర్టులో వుండాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.

# నేడే రంజాన్

సిపి విక్రం సింగ్ మాన్ సహా ఇతర అధికారులు భద్రతను పర్యవేక్షించారు. మరోవైపు శనివారంనాటి రంజాన్ పండగకోసం ఈద్‌గాహ్‌ల వద్ద పోలీసు విభాగాలు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశాయి. పాతబస్తీలోని మీర్ ఆలం చెరువు వద్ద గల ఈద్‌గాహ్‌తో పాటు సికింద్రాబాద్ వద్దగల ఈద్‌గాహ్ వద్ద సామూహిక ప్రార్థనల కోసం ఏర్పాట్లు చేయగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల ఈద్‌గాహ్‌ల వద్ద కూడా మస్జిదుల సామూహిక ప్రార్థనలు చేసేందుకు వీలుగా మౌలిక వసతులు కల్పించారు. కాగా ఈద్‌గాహ్‌ల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా వుండేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. ఇదే సమయంలో పాతబస్తీలోని మీర్ ఆలం వద్దగల ఈద్‌గాహ్‌లో ప్రార్థనల సమయంలో వాహనాలను ఇతర ప్రాంతాల గుండా కొన్ని గంటలపాటు మళ్లించనున్నారు. సికింద్రాబాద్ వద్ద గల ఈద్‌గాహ్ వద్ద సామూహిక ప్రార్థనల సమయంలోనూ కొన్ని గంటల పాటు ట్రాఫిక్‌ను ఇతర ప్రాంతాల గుండా మళ్లించనున్నారు.

# 8 రాష్ట్రాలు అప్రమత్తం

## మరింతగా విస్తరిస్తున్న కరోనా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** కరోనా వైరస్ కొత్తకేసులు పెరుగుతుండటంతో కేంద్రం ఎనిమిది రాష్ట్రాలను అప్రమత్తంచేసింది. కోవిడ్‌పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని ప్రతి వంద పరీక్షలకు పెరుగుతున్న పాజిటివిటీరేటును పరిగణనలోనికి తీసుకుని అందుకుతగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేసింది. కొవిడ్ కారణంగా మరణాలు తక్కువగానే ఉన్నప్పటికీ రాష్ట్రాలు జిల్లాల్లో ఎక్కువకేసులు నమోదవుతున్నాయని, దీనివల్ల వైరస్ వ్యాప్తి స్థానికంగాపెరుగుతున్నట్లు గుర్తించాలనిసూచించారు. ఎనిమిదిరాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్, మహారాష్ట్ర, కేరళ, కర్ణాటక, హర్యానా, ఢిల్లీ రాష్ట్రాలున్నాయి. ఈరాష్ట్రాల్లో వైరస్ వ్యాప్తి ఉన్న జిల్లాలు పదిశాతం పాజిటివిటీరేటు ఉన్న జిల్లాలు కూడా ఉన్నాయి.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:21/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 846314
2nd Prize Rs.7000/- 70228
3rd Prize Rs.3500/-
24626 36073 37248 40120 46872
48623 58065 68786 74130 91282
4th Prize Rs.200/-
1830 1897 1946 4249 5263 5653 6027
7856 7900 9114
5th Prize Rs.100/-
2079 2110 2175 2772 3828 4627 7200
7275 7556 8995
6th Prize Rs.50/-
0050 1962 2926 4353 5289 7005 8974
0053 2016 2963 4406 5442 7383 9024
0134 2033 2994 4505 5493 7415 9209
0562 2046 3505 4538 5594 7499 9350
0889 2170 3537 4579 5680 7626 9440
0945 2177 3584 4676 5703 7696 9487
0962 2276 3585 4766 5955 7803 9516
1032 2377 3668 4770 6100 7910 9632
1038 2422 3924 4834 6264 8126 9833
1202 2493 3965 4866 6454 8188 9919
1583 2506 3974 4930 6679 8240
1606 2561 4007 4942 6720 8769
1780 2613 4023 4966 6762 8841
1818 2845 4194 5027 6776 8856
1843 2892 4241 5185 6823 8860

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 138259
2nd Prize Rs.7000/- 38121
3rd Prize Rs.3500/-
03377 09571 12448 26453 26876
31778 37051 40285 41750 75186
4th Prize Rs.200/-
0968 1607 1913 2981 4177 4586 5235
5534 6473 7429
5th Prize Rs.100/-
0144 2608 2683 3421 3784 5192 5846
6169 6974 8972
6th Prize Rs.50/-
0016 1856 3116 4908 6520 7948 9214
0023 2057 3150 5170 6673 8016 9280
0100 2100 3253 5196 6824 8253 9419
0194 2129 3297 5463 6873 8288 9510
0202 2199 3378 5482 6897 8293 9521
0251 2366 3510 5654 7088 8373 9698
0335 2417 3823 5726 7110 8394 9800
0425 2583 3881 5744 7211 8481 9806
0497 2797 3987 5911 7225 8603 9834
0518 2866 4047 5952 7293 8771 9932
0622 2879 4346 6034 7396 8857
0891 2900 4536 6161 7445 9010
0896 2958 4573 6248 7470 9013
1342 2978 4668 6300 7551 9084
1376 3048 4863 6371 7796 9209

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:21/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 214936
2nd Prize Rs.7000/- 83437
3rd Prize Rs.3500/-
00010 13492 43187 49503 51631
53497 84412 89807 92257 92834
4th Prize Rs.200/-
2297 2917 3120 3711 4598 5479 5884
7434 8328 9913
5th Prize Rs.100/-
1285 1332 3017 3702 3726 4207 4491
5580 6205 9648
6th Prize Rs.50/-
0335 1622 3049 4765 5890 7323 8910
0590 1641 3090 4773 5914 7612 8958
0656 1765 3118 4977 5932 7655 9090
0954 1887 3533 5032 5988 7700 9441
0956 1951 3936 5049 6183 7721 9495
0990 1966 4019 5057 6250 7850 9546
1113 2075 4061 5085 6580 7851 9607
1160 2111 4091 5137 6662 7949 9718
1170 2677 4137 5151 6701 8176 9844
1207 2709 4139 5210 6870 8247 9873
1283 2720 4250 5240 6956 8373
1316 2744 4339 5379 6991 8528
1452 2790 4454 5516 7072 8712
1474 2903 4483 5826 7094 8722
1499 2923 4588 5838 7194 8829

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 459721
2nd Prize Rs.7000/- 99532
3rd Prize Rs.3500/-
05449 23461 25158 38329 45428
46584 52926 65148 65428 96775
4th Prize Rs.200/-
3095 3247 3695 4607 4903 5863 6149
7431 8335 8382
5th Prize Rs.100/-
2268 4952 5010 5783 5820 5897 6444
7478 8475 9071
6th Prize Rs.50/-
0036 0928 2822 4532 6082 7391 8623
0126 1157 2826 4537 6090 7499 8641
0176 1357 2908 4617 6201 7516 8787
0247 1413 2990 4652 6339 7545 9067
0353 1889 2992 4722 6438 7571 9113
0402 2004 3127 4843 6556 7628 9198
0489 2133 3279 4928 6577 7666 9431
0550 2174 3485 4957 6700 7672 9511
0616 2238 3644 4961 6876 7938 9569
0736 2397 3703 5416 6923 8060 9886
0775 2423 3746 5508 6999 8300
0869 2508 3836 5580 7095 8325
0897 2529 3838 5642 7150 8398
0902 2593 3984 5798 7364 8487
0918 2618 4141 5880 7369 8558

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:21/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 539287
2nd Prize Rs.7000/- 44881
3rd Prize Rs.3500/-
02409 07800 08656 10783 21666
26022 60718 77738 89116 91895
4th Prize Rs.200/-
0897 1049 1095 2182 3037 3072 3393
4639 4692 6971
5th Prize Rs.100/-
0296 2244 4053 4830 5045 7447 8425
9096 9105 9489
6th Prize Rs.50/-
0080 2098 4115 5731 6906 8317 9472
0171 2111 4245 6030 6931 8325 9585
0304 2216 4314 6039 6965 8348 9603
0819 2236 4513 6137 6986 8436 9609
0914 2466 4532 6251 7109 8684 9691
1126 2628 4676 6518 7206 8712 9706
1168 2718 4843 6540 7343 8755 9757
1477 2927 5053 6546 7423 8894 9835
1604 3081 5192 6584 7761 8900 9865
1734 3295 5231 6657 7951 8920 9891
1781 3364 5331 6782 7980 8926
1893 3493 5333 6802 8015 9078
1921 3841 5392 6856 8023 9123
1933 3849 5425 6882 8099 9210
1947 3926 5558 6899 8301 9261

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 358492
2nd Prize Rs.7000/- 02805
3rd Prize Rs.3500/-
05414 19259 28539 28540 28886
40968 54011 54688 82539 89054
4th Prize Rs.200/-
0134 1258 2721 3472 3513 4844 5069
6122 6546 7910
5th Prize Rs.100/-
0445 1262 2480 3194 4308 5421 5435
6467 7091 7537
6th Prize Rs.50/-
0133 1784 3710 4753 6742 8194 9435
0310 1883 3815 5008 6872 8271 9453
0320 1924 3859 5065 6880 8275 9483
0384 1986 3864 5264 6944 8431 9563
0443 2009 4035 5402 7147 8529 9574
0668 2054 4146 5427 7155 8632 9593
0685 2418 4218 5953 7222 8760 9713
0792 2465 4304 6014 7299 8862 9826
0802 2604 4317 6105 7307 9070 9840
0960 2630 4338 6216 7417 9124 9848
1063 2750 4362 6240 7528 9138
1137 3019 4377 6509 7564 9235
1148 3048 4410 6532 7764 9254
1424 3072 4605 6570 7965 9295
1569 3431 4628 6655 8077 9335

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:21/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 637422
2nd Prize Rs.7000/- 90280
3rd Prize Rs.3500/-
09059 12276 25365 33823 51932
72055 73767 80025 83722 94915
4th Prize Rs.200/-
1286 4315 4488 4538 4653 5054 6452
6991 8483 9689
5th Prize Rs.100/-
0568 1179 1220 1467 1637 1742 2818
5632 5945 9166
6th Prize Rs.50/-
0017 1629 2608 4009 5658 7453 8565
0040 1648 2687 4124 5692 7488 8599
0163 1664 2700 4150 5817 7574 8756
0265 1833 2753 4261 5886 7778 8786
0315 1882 2803 4375 5900 7960 9036
0457 1993 2931 4528 5921 7993 9051
0481 2086 3144 4625 6241 7996 9376
0611 2190 3155 4839 6306 8066 9489
0695 2202 3359 5171 6344 8106 9691
0893 2217 3636 5284 6393 8143 9988
1143 2235 3701 5300 6487 8246
1289 2240 3714 5340 6607 8269
1385 2419 3817 5457 6686 8421
1507 2439 3828 5567 7024 8498
1555 2471 3998 5612 7223 8544

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 591863
2nd Prize Rs.7000/- 28288
3rd Prize Rs.3500/-
21465 37096 37214 40275 66992
68369 70353 73365 92521 92539
4th Prize Rs.200/-
0387 1729 2578 3234 3250 5706 5952
7320 9097 9874
5th Prize Rs.100/-
0475 2608 2916 2933 3399 5081 5932
7612 8994 9033
6th Prize Rs.50/-
0013 1569 3388 4635 6567 8130 9228
0052 1707 3483 4680 6722 8148 9242
0270 1708 3521 4748 6947 8176 9255
0365 1905 3590 4773 6998 8226 9384
0404 2011 3908 5292 7117 8341 9562
0573 2052 4003 5403 7158 8354 9573
0609 2065 4059 5410 7189 8443 9665
0661 2450 4069 5473 7255 8532 9691
0687 2583 4179 5713 7274 8578 9732
0689 2646 4286 5763 7353 8629 9997
0749 2935 4311 5786 7379 8773
1047 3023 4363 5787 7400 8938
1431 3193 4459 5997 7690 8943
1516 3212 4508 6477 7848 9004
1565 3378 4594 6527 7913 9109

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:21/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 732500
2nd Prize Rs.7000/- 47247
3rd Prize Rs.3500/-
10681 12717 29940 38499 52146
55076 70943 78251 79803 82625
4th Prize Rs.200/-
0599 0876 1088 4835 4876 5451 5690
5720 9609 9816
5th Prize Rs.100/-
1261 2661 2810 2917 3784 3800 5692
6377 7196 8460
6th Prize Rs.50/-
0073 1681 3211 4621 6374 7968 9006
0248 1687 3225 4649 6660 8158 9129
0472 1724 3360 4859 6712 8170 9399
0712 1800 3372 4884 6849 8256 9482
0745 1801 3401 4951 7128 8260 9490
0923 1999 3548 5128 7157 8382 9497
0991 2250 3591 5182 7291 8485 9633
1089 2283 3604 5540 7376 8507 9787
1100 2314 3662 5642 7427 8516 9806
1157 2385 3732 5795 7469 8593 9860
1266 2414 3879 5965 7643 8690
1321 2585 4268 6035 7836 8703
1366 2883 4291 6051 7847 8786
1440 3049 4362 6140 7885 8802
1499 3190 4472 6288 7910 8876

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 145609
2nd Prize Rs.7000/- 62720
3rd Prize Rs.3500/-
22066 25357 41954 44651 46021
47499 62577 77144 82210 97952
4th Prize Rs.200/-
1908 2955 3716 3831 4575 4591 7313
7448 8859 9656
5th Prize Rs.100/-
0012 0451 1545 5282 5914 6025 6902
7191 7845 9178
6th Prize Rs.50/-
0037 1277 2654 3926 4895 6510 8835
0155 1383 2862 3995 4899 6623 8911
0288 1384 2931 4063 5032 6640 8932
0337 1388 2984 4115 5056 7065 8998
0373 1460 3026 4142 5237 7079 9022
0428 1741 3215 4181 5292 7178 9447
0490 1775 3258 4209 5746 7260 9521
0549 1873 3306 4234 5757 7335 9628
0560 1885 3386 4276 5782 7557 9880
0632 1955 3391 4291 5787 7700 9931
0673 2326 3394 4407 5859 7850
0839 2441 3460 4476 6129 7875
0852 2445 3586 4714 6177 7943
1060 2528 3749 4729 6369 8332
1257 2543 3879 4745 6409 8625

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:21/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 625737
2nd Prize Rs.7000/- 71580
3rd Prize Rs.3500/-
14559 25107 36441 47611 58308
58789 69541 71241 82110 93643
4th Prize Rs.200/-
0168 1960 3096 4435 6002 6500 6678
7261 8650 8800
5th Prize Rs.100/-
1810 2712 4875 5049 5966 6588 6812
6829 8099 8877
6th Prize Rs.50/-
0084 1366 2314 3252 5807 6965 8568
0196 1398 2315 3298 5830 7037 8589
0199 1417 2380 3418 5849 7175 9184
0234 1451 2482 3448 5880 7251 9290
0314 1458 2500 3473 5992 7605 9400
0415 1480 2651 3685 6053 7672 9562
0433 1586 2726 4054 6351 7840 9677
0447 1658 2877 4072 6380 7860 9850
0592 1837 2934 4085 6570 8090 9932
0622 1919 2970 4455 6638 8182 9963
0770 1957 3034 5403 6645 8205
0883 2088 3053 5466 6710 8258
1005 2094 3082 5685 6856 8532
1021 2211 3097 5713 6943 8536
1327 2302 3111 5773 6945 8539

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 768598
2nd Prize Rs.7000/- 35986
3rd Prize Rs.3500/-
13405 24293 35238 46361 57920
68828 79608 81746 92136 92764
4th Prize Rs.200/-
0600 3568 3796 4440 4473 4491 5923
6118 8284 9360
5th Prize Rs.100/-
2633 3016 3397 4309 5171 5320 6031
7055 7699 8593
6th Prize Rs.50/-
0001 1297 2769 4240 6095 7871 8981
0043 1303 2804 4437 6238 7901 9416
0230 1306 2812 4508 6598 7964 9558
0266 1477 2877 4519 6779 8028 9659
0272 1630 2940 4702 6859 8126 9733
0302 2139 2992 5011 6903 8151 9800
0495 2351 3076 5111 6944 8452 9813
0645 2404 3083 5134 7002 8566 9893
0676 2429 3306 5140 7037 8575 9911
0726 2468 3555 5162 7075 8624 9974
0811 2546 3612 5166 7266 8661
0889 2594 3703 5176 7385 8803
1048 2612 3894 5570 7423 8819
1063 2677 3938 5685 7456 8830
1174 2707 4091 6044 7820 8962

# ప్రీతిది ఆత్మహత్యే

## చావుకు సైఫ్ ప్రధాన కారణం: వరంగల్ సిపి రంగనాథ్

## మావోయిస్టు సానుభూతి పరులు అరెస్ట్



**వరంగల్ క్రైం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ మెడికల్ విద్యార్థిని ప్రీతి నాయక్‌ది ఆత్మహత్యేనని, అయితే ఆమె ఆత్మ హత్యకు సైఫ్ ప్రధాన కారణమని వరంగల్ సిపి రంగనాథ్ వెల్లడించారు. శుక్రవారం కమీషనరేట్‌లో ఏర్పాటు చేసిన పాత్రి కేయుల సమావేశంలో సిపి మాట్లాడుతూ ప్రీతిది ఆత్మహత్యేనని రిపోర్ట్ ద్వారా వెల్లడైందన్నారు. కానీ ఈ ఆత్మహత్యకు మాత్రం సైఫ్ ప్రధాన కారణమని కూడా పేర్కొన్నారు. వారం పది రోజుల్లో ఈ కేసుకు సంబంధించి చార్జ్‌షీటును దాఖలు చేయనున్నట్లు తెలిపారు. సైఫ్ వేదింపుల వల్ల పాయిజన్ ఇంజెక్షన్ తీసుకొని ఆత్మహత్య చేసుకున్నదని అన్నారు. నిషేధిత మావోయిస్టు నిషేధిత పార్టీ దండకారుణ్య స్పెషల్‌జోన్ సభ్యుడితో పాటు ఒక సానుభూతి పరుడిని సుభేదారి పోలీసులు అరెస్టు చేసినట్లు వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ తెలిపారు.

వీరి వద్దనుండి 21వేల నగదు, విప్లవ సాహిత్యం, ఒక పెన్‌డ్రైవ్, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు. అరెస్టు చేసిన వారిలో మంచిర్యాల జిల్లా బబ్బేరు గ్రామంకు చెందిన మూల దేవేందర్(63) అలియాస్ కరప అలియాస్ మాధవ్, ఇతను సెంట్రల్ జోన్ సభ్యుడిగా టెక్నికల్ విభాగంలో పని చేస్తున్నాడని తెలిపారు. గుర్రం తిరుపతి రెడ్డి (53) హన్మకొండ జిల్లాకు చెందిన ఇతను ప్రస్తుతం కేంద్రకమిటి సభ్యుని హోదాలో సానుభూతి పరుడిగా పని చేస్తున్నాడని, వీరు నాలుగు దశాబ్దాలుగా అనేక హోదాల్లో అనేక పేర్లతో విధ్వంసంలో పాల్గొన్న ఘటనలు ఉన్నాయని తెలిపారు. 1994 సంవత్సరంలో 11అప్పటి పీపుల్స్‌వార్ పోలీసులకు జరిగిన ఎదురు కాల్పుల్లో ఇతని భార్య జ్యోతి మృతి చెందిందని, ఇతను టెక్నికల్ విభాగంలో 850 పైగా తూపాకులు తయారు చేసి పార్టీ సభ్యులకు అందజేసినట్లు విచారణలో తేలిందన్నారు. ప్రస్తుతం ఇతనికి కళ్లు సరిగా కనబడక పోవడంతో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌కు తిరుపతి రెడ్డితో కలిసి వెళ్తుండగా హన్మకొండ సుభేదారి బస్‌స్టాప్‌లో బస్‌కోసం ఎదురు చూస్తుండగా పోలీసులకు చిక్కారని తెలిపారు. ఈసమావేశంలో హన్మకొండ ఏసిపి కిరణ్‌కుమార్, సుభేదారి ఇన్స్‌పెక్టర్ సుకూర్ పాల్గొన్నారు.

# నేటి నుంచి గంగా పుష్కరాలు

## పవిత్ర స్నానాలకు సిద్ధమైన ఘాట్లు

**వారణాసి, ఏప్రిల్ 21:** ఈ యేడాది గంగా పుష్కరాలు ఏప్రిల్ 22 నుంచి ప్రారంభమై మే 3 వరకు 12 రోజులపాటు సాగనున్నాయి. దాంతో, గంగా నది తీరప్రాంతం భక్తులతో కళకళలాడనున్నది. పన్నెండేళ్లకోసారి వచ్చే పుష్కరాల సందర్భంగా గంగా నదిలో పవిత్రస్నానం ఆచరించడాన్ని హిందూ భక్తులు ఆనవాయితీగా పాటిస్తున్నారు. అందుకోసం గంగానదీ తీరంవెంబడి ఉన్న గంగోత్రి, గంగాసాగర్, హరిద్వార్, బద్రీనాథ్, కేదార్‌నాథ్, వారణాసి, అలహాబాద్ క్షేత్రాల్లో ఘాట్లు సిద్ధమయ్యాయి. ఈసారి గంగా పుష్కరాల కోసం వెళ్లే భక్తులకోసం ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి. వారణాసి వెళ్లే భక్తులకు కాటేజీలు అందుబాటులో లేకపోతే టెంట్‌సిటీలో గదులు బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. గంగానది తీరంలో 100 హెక్టార్లలో ఏర్పాటు చేసిన ఈ టెంట్‌సిటీని కొన్ని నెలల క్రితమే ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. కాశీ విశ్వేశ్వరుడిని దర్శించే భక్తుల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఈ ఏర్పాట్లు చేశారు. గంగాఘాట్ సమీపంలో నిర్మించిన టెంట్ సిటీలో ఒకే విడత 200మందికి వసతి అందుబాటులో ఉంటుంది.

## వారం - వర్జ్యం

22-4-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కారి అశ్వని
విదియ ఉ.08-05; కృత్తిక రా.11-48
వర్జ్యం ఉ.11-33 ల 01-10
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# అత్యవసర వైద్యం

స్ట్రోక్, మాతా శిశు అత్యవసర సేవలు, మెడికల్, సర్జికల్ ఎమర్జెన్సీస్ వంటి 6 రకాల ప్రమాద బాధితులకు అవసరమైన వైద్యాన్ని తక్షణం అందించడం, తద్వారా ప్రాణ నష్టాన్ని సాధ్యమైనంత వరకు నివారించడమే దీని ప్రధాన లక్ష్యం. సకాలంలో స్పందించడం ద్వారా 30 నుంచి 40 శాతం హాస్పిటల్ మరణాలను నివారించవచ్చని అధ్యయనాలు కూడా చెబుతున్నాయి. 55 ట్రామా కేర్ సెంటర్లలో నిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, 17 టీచింగ్ ఆసుపత్రులు, 21 జిల్లా ఆసుపత్రులు, 16 ఏరియా హాస్పిటల్స్ ఉన్నాయి. తెలంగాణలోని అన్ని రహదార్లు కవర్ అయ్యేలా దీన్ని రూపొందించారు. ట్రామా కేర్ ఏర్పాటు చేయనున్న ఆసుపత్రుల్లో నూతన మార్పులు చేయనున్నారు. అంబులెన్స్ సులభంగా వచ్చి పోయేలా ఏర్పాటు చేయడంతోపాటు.. దిగగానే ఎమర్జెన్సీ సేవలు అందేలా సదుపాయం కల్పిస్తారు. ఎమర్జెన్సీ విభాగం సులువుగా గుర్తించేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తారు. ప్రత్యేక ఓపీసేవలు కొనసాగిస్తారు. కుర్చీలు, స్ట్రెచ్చర్లు, ట్రాలీలు, వీల్‌ఛైర్లు వంటివాటిని ఎమర్జెన్సీ వద్ద అందుబాటులో ఉంచుతారు. ఎమర్జెన్సీ విభాగంలో టీచింగ్ ఆసుపత్రుల్లో 30 బెడ్స్, టీవీవీపీ హాస్పిటల్స్‌ల్లో పడకల సామర్థ్యాన్ని బట్టి 5, 10, 15, 15, 20 బెడ్స్ ఎమర్జెన్సీకి కేటాయిస్తారు. ఆటోక్లేవ్ మిషన్, మొబైల్ ఎక్స్‌రే, ఈ ఫాస్ట్, సెక్షన్ ఆపరేటర్స్, డిఫ్రిబ్రిలేటర్స్, సీఆర్మ్, ఆల్ట్రాసోనోగ్రఫీ, ఆల్ట్రా సౌండ్, సీటీ స్కాన్, వెంటిలేటర్లు, ఓటీ ఎక్విప్‌మెంట్ వంటి అవసరమైన అధునాతనమైన వైద్య పరికరాలు సమకూర్చుకోవడం జరుగుతుంది. మొత్తం 7 విభాగాలకు చెందిన స్పెషాలిటీ వైద్యులు 7 విభాగాల నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది ఒక్కో ట్రామా కేర్ సెంటర్‌లో ఉంటారు. మొత్తంగా లెవల్ 1లో 237 మంది.. లెవల్2లో 101 మ ంది.. లెవల్ 3లో 73 మంది ఉండి సేవలందిస్తారు. వీరందరికీ జిల్లాస్థాయిలోనే ప్రత్యేక శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ అందజేస్తారు.

# టిఎస్‌పిఎస్సీకి 10 కొత్త పోస్టులు

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టుగా.. టిఎస్‌పిఎస్సీ నిర్వహించే పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు లీకేజీ అయి కమిషన్‌కు ఉన్న పేరు ప్రతిష్టలు మంటగలిసిన తరువాత .. ఇప్పుడు ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు ప్రారంభించింది. టిఎస్‌పిఎస్సీలో 10 కొత్త పోస్టులను మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వాటిలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ (సిఒఇ) పోస్టును మంజూరు చేసింది. సిఒఇ తోపాటు మరో 9 పోస్టులను మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు శుక్రవారం జిఒఎంఎస్ నంబర్ 37ను జారీ చేశారు. కమిషన్ కొన్ని పోస్టులు కావాలని ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించిందని..కమిషన్ ప్రతిపాదనలను పరిశీలించిన ప్రభుత్వం 10 కొత్త పోస్టులను మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. కమిషన్‌కు సిఒఇని క్యాడర్ పోస్టుగా మంజూరు చేశారు. మిగిలిన వాటిల్లో డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్, సీనియర్, జూనియర్ నెట్ వర్క్ అడ్మినిస్ట్రేటర్, జూనియర్ నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్, సీనియర్ ప్రోగ్రామర్, జూనియర్ ప్రోగ్రామర్, జూనియర్ సివిల్ జడ్జి క్యాడర్‌లో లా ఆఫీసర్ పోస్టును మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

**టిఎస్‌పిఎస్సీ అదనపు కార్యదర్శిగా బిఎం సంతోష్**

టిఎస్‌పిఎస్ అదనపు కార్యదర్శి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ (సిఒఇ)గా ఐఎఎస్ అధికారి బిఎం సంతోష్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఔటర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్ డైరక్టర్ బాధ్యతల నుంచి సంతోష్‌ను బదలీ చేసి టీఎస్‌పీఎస్సీ అదనపు కార్యదర్శిగా నియమించారు. అదనపు కార్యదర్శి, సీఓఈగా సంతోష్ వ్యవహరించనున్నారు.

**9 పోస్టులు డిప్యూటేషన్ ద్వారా భర్తీ**

టిఎస్‌పిఎస్‌సీలో కొత్తగా 10 పోస్టులను మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అందులో సిఒఇ పోస్టును ఐఎఎస్ అధికారితో భర్తీ చేయగా మిగిలిన పోస్టులను డిప్యూటేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. 9 పోస్టుల్లో అనుభవాన్ని బట్టి వివిధ శాఖల్లో పనిచేస్తున్న వారిని ఆయా పోస్టులకు డిప్యూటేషన్‌పై తీసుకోనున్నారు.

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**వృషభం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మిథునం:** గృహ సౌఖ్యం. రుణాలు చేయాల్సి వస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:** ప్రతికూలతలుంటాయి. వృథా ఖర్చులుంటాయి. శుభ వార్తలు వింటారు.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం. వస్త్రాభరణాలు కొనుగోలు.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. అనుకోని ధన యోగం.

**వృశ్చికం:** రుణాలు తీరుస్తారు. సామాజిక న్యాయం కోసం కృషి చేస్తారు.

**ధనుస్సు:** కుటుంబ ఖర్చులు అధికం. సమస్యలు పరిష్కారమవుతాయి.

**మకరం:** శారీరక, మానసిక ఒత్తిడికి లోనవుతారు. ఉద్యోగులకు బాగుంటుంది.

**కుంభం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆర్థికాభివృద్ధి సంతృప్తికరం.

**మీనం:** వృత్తి ఉద్యోగాల్లో వ్యతిరేకతలు. మనోధైర్యంతో ముఖ్యమైన పనులు పూర్తి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## నాపై ఆరోపణలను ఈటల నిరూపించగలరా?

### భాగ్యలక్ష్మి అమ్మవారిపై ఒట్టేసి చెబుతా : రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రాజకీయంగా దిగజారి మాట్లాడుతున్నారంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ నిర్వహించారు. మునుగోడు ఎన్నికల్లో రూ.25 కోట్ల కాంగ్రెస్‌కు కెసిఆర్ ఇచ్చారని రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారన్నారు. ఒక్క రూపాయి కూడా టిఆర్‌ఎస్ నుంచి గానీ, కెసిఆర్ నుంచి సాయంత్రం పొందలేదన్నారు. మునుగోడు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన ప్రతి రూపాయి కార్యకర్తలు చందాలు వేసుకున్నవే అన్నారు.
కాంగ్రెస్ పార్టీలోని బలహీనవర్గాల నాయకులే మునుగోడు ఎన్నికలకు ఆర్థిక సాయం చేశారన్నారు. వారి శ్రమకు, ఆర్థిక సాయాన్ని అవమానించేలా ఈటల మాట్లాడటం సమంజసం కాదన్నారు. బిజెపి భాగ్యలక్ష్మి అమ్మవారి నమ్ముతారన్నారు. ఆదివారం సాయంత్రం 6గంటలకు వాళ్ల నమ్మే భాగ్యలక్ష్మి టెంపుల్‌లో దేవుడిపై ఒట్టేసి చెబుతా, నాపై ఆరోపణలను ఈటల నిరూపించడానికి సిద్ధమా? అన్నారు. చార్మినార్ భాగ్యలక్ష్మి టెంపుల్‌లో తడి బట్టలతో ప్రమాణం చేయడానికి నేను సిద్ధం అన్నారు. రాజకీయాల కోసం ఈటల దిగజారి మాట్లాడటం క్షమించరాని నేరం అన్నారు. నాపై ఆరోపణలను రాజేందర్ 24గంటలలో నిరూపించాలన్నారు. ఆదివారం సాయంత్రం 6గంటలకు భాగ్యలక్ష్మి ఆలయం వద్ద ఈటల సిద్ధంగా ఉండాలన్నారు. భాగ్యలక్ష్మి దేవుడిపై నమ్మకం లేకుంటే ఏ ఆలయంలోనైనా తడి బట్టలతో ప్రమాణానికి సిద్ధం అన్నారు.

## ఎముకలు విరిచేసి.. బకెట్‌లో కుక్కి..

### ● అప్పుల గొడవకు బాలుడి బలి

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** ఇమ్రాన్ అనే ట్రాన్స్‌జెండర్ బాలుడిని గొంతు నులిమి చంపి..ఆపై కరెంట్ వైర్‌తో మెడకు బిగించింది..కాళ్ళు చేతులు వైర్‌తో కట్టి, ఎముకలు విరిచి..బకెట్‌లో కుక్కింది.. సనత్‌నగర్ పరిధిలో ఓ బాలుడిని అత్యంత దారుణంగా చంపారు. ఆర్థిక లావాదేవీలు ఎనిమిదేళ్ల బాలుడి హత్యకు దారితీసింది. తాను ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకుండా..డబ్బుల విషయంలో తనతో గొడవ పడిన వ్యక్తి కుమారుడిని తన ఇంటికే రప్పించుకుని నిర్దాక్షిణ్యంగా హత్యచేసిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సనత్‌నగర్ పారిశ్రామికవాడలోని అల్లాదున్ కోటిలో రెడీమేడ్ దుస్తుల వ్యాపారి పసీంఖాన్ తన కుటుంబంతో నివసిస్తున్నాడు. ఆయన కుమారుడు అబ్దుల్ వహీద్(8)ను స్థానికంగా నివసించే ఫిజాఖాన్ అనే ఓ హిజ్రా హత్య చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చిట్టీల వ్యాపారం నిర్వహించి ఫిజాఖాన్ వద్ద పసీంఖాన్ చిట్టీలు వేశాడు. దీనికి సంబంధించిన డబ్బును ఫిజాఖాన్ ఇవ్వకపోవడంతో గత కొంత కాలంగా ఇద్దరి మధ్య గొడవ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరి మధ్య గురువారం కూడా వాగ్వాదం జరిగింది.ఈ క్రమంలో గురువారం సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన అబ్దుల్ వహీద్ నమాజ్ చేసేందుకు బయటకు వెళ్లాడు. మజీద్ నుంచి ఇంటికి వస్తున్న అబ్దుల్ వహీద్‌ను తన ఇంట్లోకి పిలిచిన హిజ్రా..ఓఆర్‌ఎస్ తీసుకురమ్మని చెప్పింది. ఓఆర్‌ఎస్ తీసుకుని ఇంటికి వచ్చిన బాలుడిని లోపల వేసి గడియపెట్టి హత్య చేసింది. బాలుడి మృతదేహాన్ని జింకలవాడ సమీపంలోని ఓ నాలాలో వేసినట్లు నిందితులు అంగీకరించడంతో గురువారం అర్ధరాత్రి పోలీసులు స్థానికుల సాయంతో నాలాలో వెతికారు. ఓ ప్లాస్టిక్ సంచిలో మృతదేహం ఉన్నట్లు గుర్తించి వెలికి తీశారు. బాలుడిని హత్య చేసిన నిందితులు..ఎముకలను ఎక్కడికక్కడ విరిచి ఓ బకెట్‌లో కుక్కారు. బకెట్‌ను ప్లాస్టిక్ సంచిలో తీసుకుని వెళ్లి నాలాలో విసిరేసినట్లు తెలిసింది. ఐదుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కాగా మూఢనమ్మకాలతో అమావాస్య రోజున హిజ్రా ఆ బాలుడిని నరబలి ఇచ్చినట్లు ప్రచారం జరగడంతో అల్లాదున్ కోటి బస్తీలో ఉద్రిక్తత నెలకొంది.



వహీద్‌ఖాన్(ఫైల్)

### నరబలి కాదు..ఫైనాన్షియల్ గొడవ: డిసిపి శ్రీనివాసరావు

కాగా అబ్దుల్ వహీద్ అనే బాలుడి నరబలి అంటూ వచ్చిన వార్తలపై డిసిపి శ్రీనివాసరావు స్పందించారు. బాలుడు మిస్ అవగానే సిసిటివి ఫుటేజ్ ద్వారా గాలింపు మొదలుపెట్టామని, బాలుడిని చంపేసినట్లు గుర్తించామని వెల్లడించారు. ఇమ్రాన్ అనే ట్రాన్స్‌జెండర్ బాలుడిని హత్యచేసి ఆటో డ్రైవర్ సహాయంతో నాలాలో పడేశారన్నారు. అబ్దుల్ వహీద్‌ను నరబలి కాదని, ఫైనాన్షియల్ గొడవల వల్ల మర్డర్ జరిగిందని డిసిపి వెల్లడించారు. చిన్నారిని డెడ్‌బాడీని నాలాలో గుర్తించామన్నారు. బాలుడు ఇమ్రాన్ ఇంటికి ఆడుకోవడానికి వెళ్లాడన్నారు. సదరు ట్రాన్స్‌జెండర్..ఇంట్లో బాలుడిని చంపేసి బకెట్‌లో డెడ్ బాడీని పెట్టి..గోనె సంచిలో నాలాకి తీసుకెళ్లిందని డిసిపి శ్రీనివాసరావు వివరించారు. అప్పు తీర్చాలంటూ గత కొంతకాలంగా ఇద్దరి మధ్య జరుగుతున్న గొడవ హత్యకు దారితీసింది. బాలుడిని నరబలి ఇచ్చినట్లుగా కుటుంబసభ్యులు ఆరోపించినప్పటికీ..ఆర్థిక వ్యవహారాల నేపథ్యంలోనే ఈ దారుణం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించామని బాలానగర్ డిసిపి శ్రీనివాసరావు తెలిపారు.

### బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం: మంత్రి తలసాని

ఈ ఘటన చాలా బాధాకరమని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఆర్థిక లావాదేవీల కారణంగానే ఈ హత్య జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెలుగులోకి వచ్చిందన్నారు. చిన్నారిని హత్య చేయడం దారుణమని తలసాని ఆవేదన వ్యక్తం చేశారు. "ఏదైనా సమస్య ఉంటే తల్లిదండ్రులతో మాట్లాడుకోవాలి. అంతేకాని బాలుడిని హత్య చేయడం దారుణం. ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కేసు విచారణ జరిగేలా చర్యలు తీసుకుంటాం. నిందితులకు ఉరిశిక్ష పడాలి. హత్యకు సంబంధించిన ఆధారాలను సేకరించి కోర్టులో ప్రవేశపెడతాం. సంఘటన తర్వాత బస్తీలతో ఉన్న తల్లిదండ్రులు భయపడుతున్నారు. బస్తీవాసులు భయాన్ని పోగొట్టేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తాం. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం" అని మంత్రి తలసాని చెప్పారు.

## గోమాతకు సోమనాథుని పూజలు

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** అమ్మను, ఆవును పూజించడం మన భారతీయ సంప్రదాయం. భారత అంతరిక్ష పరిశోధనలో అనేక ప్రయోగాలు, విజయాలు అందుకున్న పరమభక్తుడు ఎస్.సోమనాథ్ ఇస్రో ఛైర్మన్ హోదాలో గోపూజ చేశారు. శుక్రవారం ఉదయం ఆయన సూళ్లూరు పేటలోని శ్రీచెంగాళమాతా పరమేశ్వరి ఆలయాన్ని దర్శించుకున్నారు.
ప్రతి రాకెట్ ప్రయోగ సమయానికి ముందు ఆయన ఈ ఆలయంలో అత్యంత శక్తివంతమైన దేవతగా దక్షిణాదిన పూజలందుకుంటున్న చెంగాళమ్మకు మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ.
అదేవిధంగా శనివారం జరగనున్న పిఎస్‌ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగ విజయాన్ని కోరుతూ శుక్రవారం ఉదయం చెంగాళమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూజల అనం తరం తిరిగి వెళుతూ ఆలయం ముందు ప్రతి శుక్రవారం గోపూజ జరిగే ప్రాంతాన్ని చూశారు. ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రా రెడ్డి, కార్యనిర్వ హణాధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డిలను గోపూజ గురించి అడిగి తెలుసుకొని అక్కడ గోమాతకు ప్రదక్షణలు చేశారు. భక్తితో గోవుకు నమస్కారం చేశారు. అక్కడ ఉన్న వారు అందించగా, అరటిపండ్లు తినిపించారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన ఇస్రో ఛైర్మన్ ఆల యం బయట భక్తిశ్రద్ధలతో గోవును పూజిం చడం అప్పటికే ఆలయానికి చేరిన పలువురు భక్తులు, స్థానికులకు సంతోషం కలిగించింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లా డుతూ తాము ప్రయోగించే ప్రతి రాకెట్ విజ యవంతంకావాలని దేశప్రజలతో పాటు మీడియా వారు ఆసక్తిని చూపిస్తుంటారని, తాము కూడా షార్ కేంద్రానికి దగ్గరలోని సూళ్లూరు పేట చెంగాళమ్మను దర్శించుకొని ఆమె ఆశీస్సులు తీసుకుంటున్నామని తెలిపారు.
శనివారం మధ్యాహ్నం పిఎస్‌ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఇస్రో ఆధ్వర్యాన ఇప్పటి దాకా జరిగిన అన్ని రాకెట్ ప్రయోగాలలో ఇది పూర్తిగా 5వకమర్షియల్ ప్రయోగమని ఆయన చెప్పారు. మన ఉపగ్రహాలు లేకుండా కేవలం విదేశీ ఉపగ్రహాలను మాత్రమే ఈ రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నామన్నారు. శ్రీహరికోటలో మరికొన్ని సరికొత్త ప్రాజెక్టులు అందు బాటులోకి వచ్చాయని, అందులో భాగంగానే పిఎస్‌ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి భవనంలో ఈ రాకెట్‌ను త్వరితగతిన అనుసంధానం చేసి ప్రయోగిస్తున్నామన్నారు. ఏడా దికి 12 పిఎస్‌ఎల్‌వి ప్రయోగాల లక్ష్యమే ఈ భవన నిర్మాణానికి కారణ మన్నారు.
అవసరమైతే జిఎస్‌ఎల్‌వి వంటి భారీ రాకెట్లను కూడా ఇటు వంటి రెండుచోట్ల అనుసంధానించే భవనాలు అందుబాటులోకి తీసుకొ స్తామన్నారు. గతంలో పిఎస్‌ఎల్‌వి రాకెట్ అనుసంధానానికి 35 నుంచి 40 రోజుల సమయం పట్టేదని, ప్రస్తుతం 30 రోజుల కన్నా తక్కువగానే సమయం వెచ్చిస్తామన్నారు. షార్ నుంచి త్వరలో జిఎస్‌ఎల్‌వి రాకెట్ ద్వారా నావిక్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తామని ఇస్రో ఛైర్మన్ చెప్పారు. అనం తరం చంద్రయాన్-3, ఆదిత్య ఎల్-1 ప్రయోగాలతో పాటు మరిన్ని రాకెట్ల ను కూడా ఈ ఏడాది ప్రయోగిస్తున్నామన్నారు. ఇస్రో ఛైర్మన్ వెంట ఎం ఎస్‌ఎ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు ఉన్నారు.



సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయం వద్ద గోమాతకు అరటిపండ్లు తినిపిస్తున్న సోమనాథ్

## విదేశాల్లో ఉద్యోగాల పేరిట మోసగించే వారిపై కఠిన చర్యలు



విదేశాలకు అక్రమంగా కార్మికులను తరలించే సంస్థలపై చర్యలు తీసుకునే విషయమై జరిగిన సమావేశంలో పాల్గొన్న డిజిపి అంజనీకుమార్, విదేశాంగ శాఖ కార్యదర్శి ఔసాఫ్ సయీద్ తదితరులు.

### డిజిపి అంజనీకుమార్ వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ నుంచి విదేశాలకు ఉద్యోగాల కోసం వెళ్లే వారి విషయంలో మోసాలకు పాల్పడే ఏజెన్సీలపై ఇకముందు కఠిన చర్యలు తీసుకుంటామని డిజిపి అంజనీ కుమార్ తెలిపారు. ఈ విషయంలో విదేశాంగ శాఖతో కలిసి పోలీసు శాఖ సంయుక్తంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. డిజిపి కార్యా లయంలో శుక్రవారం నాడు విదేశాంగ శాఖ ఆధ్వర్యంలో౦ విదేశాలకు వెళ్లే వలస కార్మికులు, ఉద్యోగుల భద్రత, క్రమబద్ధీకరణ, పోలీసు శాఖ చేబట్టాల్సిన చర్యలుు అనే అంశంపై జరిగిన సమావేశంలో డిజిపి మాట్లాడుతూ అనేక అంశాలపై స్పష్టతనిచ్చారు.. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలకు ఆయా రంగాలలో నిపుణులైన వారిని పంపించడంలో భారత్ అగ్రస్థానంలో వుందని, ఇందులో తెలంగాణ రాష్ట్రం ముఖ్య పాత్ర వహిస్తోందని డిజిపి తెలిపారు. తరహా మోసాలు ఇటీవల అనేకం వెలుగు చూశాయని, ఈ తరహా మోసాలకు పాల్పడే సంస్థలపై చర్యలకు విదేశాంగ శాఖ అధికారులు పోలీసు శాఖ సహాయం కోరారని డిజిపి చెప్పారు. ఈ క్రమంలో రాష్ట్రంలో గుర్తింపులేని విదేశీ నియామక సంస్థలు, అక్రమ నియామక సంస్థలు, టూరిస్టు ఏజెన్సీలపై కఠిన నిఘా వుంచుతామని డిజిపి హెచ్చరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విదేశాంగ శాఖ కార్యదర్శి ఔసాఫ్ సయీద్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాల పేరిట అనుమతులు లేకుండా అక్రమంగా విదేశాలకు పంపే సంస్థలపై కఠిన చర్యలు చేబట్టేందుకు ఇప్పుడున్న చట్టాలను మారుస్తున్నట్లు తెలిపారు. కొత్త చట్టాలలో మా ర్పులు, చేర్పుల కోసం రాష్ట్రాల సలహాలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గత ఏడాది భారత్ నుంచి 3.70 లక్షల మంది ముఖ్యంగా నర్సి ంగ్, పారా మిలటరీ విభా గాల్లో సుశిక్షితులైన అనేక మంది మధ్య ప్రాచ్య దేశాలతో పాటు యూరప్ దేశాలకు పంపడంలో తెలంగాణ ముందంజలో వుందని ఆయన అన్నారు. అయితే ఇదే సమ యంలో గల్ఫ్ దేశాలకు వెళుతున్న కార్మికులు అనేక మంది ఏజెంట్లను నమ్మి నిండా మునుగుతున్నారని, ఇందులో నిరక్షరాస్యులే ఎక్కువగా వుంటున్నారని డిజిపి చెప్పారు. ఈ కార్మికులు అనేక దేశాలకు వలస వెళ్లా రని, ఇందులో కొందరు అక్రమంగా వెళ్లారని ఆయన తెలిపారు.
తెలుగు రాష్ట్రాలతో పాటు పంజాబ్ నుంచి విదేశాలకు వెళుతున్న మహిళలు ఎక్కువగా మోసాలకు గుర వుతున్నారని ఆయన తెలిపారు. వీరిని పంపుతున్న సంస్థలపై పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సిటీ కొత్వాల్ ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణలో సుమారు 82 అనధికార, రిజిస్ట్రర్ లేని రిక్రూటింగ్ సంస్థలు పనిచేస్తున్నాయని, ఇందులో హైదరాబాద్‌లోనే 52 వున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిజిపిలు అభిలాష్ బిస్త్, రాచకొండ కొత్వాల్ డిఎస్ చౌహాన్, ఇమ్మిగ్రేషన్ ప్రొటెక్షన్ జనరల్ జాయింట్ సెక్రటరీ బ్రహ్మ కుమార్, శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు. ఇదే సమయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో తెలంగాణ టాంకో సీఈఒ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో ఆర్-5జోన్ ఏర్పాటుపై తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో పేదలకు నివేశన స్థలాలు ఇచ్చేందుకు సీఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేసి, ఆర్-5 జోన్ ఏర్పాటు అంశంపై దాఖలైన పిటిషన్లపై విచారణను హైకోర్టు పూర్తి చేసింది. కేసుకు సంబంధించి తీర్పును రిజర్వు చేసింది.రాష్ట్రంలో ఏ ప్రాంతానికి అంటే సీఆర్డీఏ పరిధిలోని పేదలకు ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకు రాజధాని పరిధిలో సీఆర్డీఏ నిర్ణయించింది.సీర్డీఏ పరిధిలోని మంగళగిరి మండలం కృష్ణాయ పాలెం, నిడమర్రు,కురగల్లు, తుళ్ళూరు మండలంలోని మందడం, ఐనవోలు గ్రామాల పరిధిలో దాదాపు 900 ఎకరాలను ఆర్-5 జోన్‌లోకి ప్రభుత్వం తీసుకుని వచ్చింది. ఆ జోన్‌లో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి చర్యలు చేపట్టింది.దీనిపై ఏపీ హైకోర్టులో రైతులు పిటిషన్లు వేసారు.పిటిషనర్ల తర పున వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది.ఆర్-5 జోన్‌లో పేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వడాన్ని రైతు సంఘాల పేరిట కొందరు రైతులు వ్యతిరేకిస్తున్నారు.జోన్ ఏర్పాటు ఉత్తర్వులపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలంటూ వారు హైకోర్టును చేసిన అభ్యర్థనను న్యాయస్థానం తిరస్కరించింది.అక్కడ పేద లకు ఇళ్ల స్థలాలు ఇస్తే తప్పేమిటని ప్రశ్నించింది.దాంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ అంశంలో కీలక వ్యాఖ్యలే చేసింది.పేదలకు ఇళ్ళు ఇవ్వొద్దు అనడాన్ని ప్రశ్నించింది.హైకోర్టులో ఉన్న ఈ అంశంలో స్టే ఇవ్వలేమన్నది దాంతో రైతులు సుప్రీం కోర్టు కేసును ఉపసం హరించుకున్నారు. హైకోర్టు శుక్రవారం కుడా ఈ కేసులో వాదోపవాదాలు విన్నది, తీర్పును రిజర్వు చేసింది.

## ప్రయాణికులతో మర్యాదగా ఉండాలి

### ఆర్టీసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** ప్రయాణీకులే సంస్థకు ఆధారమని, వారితో మర్యాదగా వ్యహరించాలని ఆర్టీసీ ఎండి సజ్జనార్ సూచించారు. సంస్థకు డ్రైవర్లు, కండక్టర్లు బ్రాండ్ అంబాసిడర్లని చెప్పారు. కండక్టర్ల శిక్షణా కార్యక్రమంపై శుక్రవారం వర్చువల్‌గా పాల్గొని మాట్లాడుతూ చిన్న చిన్న పొరపాట్ల వల్ల సంస్థ విశ్వసనీయత దెబ్బతింటుం దన్నారు. బస్సులు, ప్రయాణీకుల రేషియో 69గా ఉందని, దాన్ని 75కు పెంచాలనే లక్ష్యంతో ఉన్నట్లు వెల్లడిం చారు. ఇందుకు అనుగుణంగా సిబ్బంది పనిచేయాలన్నారు. ఇటీవల హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి రీజియన్లలో 6 వేల మంది డ్రైవర్లకు టాక్ట్ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. వచ్చే మూడు నెలల్లో సంస్థలోని అందరికీ శిక్షణ ఇస్తామన్నారు.

## నోటీసులపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లాయర్ల వినతి

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయవాదులకు సీఐడీ నోటీసులు ఇవ్వడంపై వారు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్‌కుమార్ మిశ్రా ను శుక్రవారం కలిసి వినతి పత్రాన్ని అందించారు.ఛార్టెర్డ్ అకౌంటెంట్ కె.శ్రా వణ్‌కుమార్‌ను అరెస్ట్ చేయడంపై విజయవాడలో ఏపీ ప్రొఫెషనల్ ఫోరం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఇటీవల నిర్వహించారు.ఈ సమా వేశంలో పాల్గొని మాట్లాడిన న్యాయవాదులకు సీఐడీ160 సీర్పీసీ నోటీసులు జారీ చేసింది. సీఐడీ న్యాయవాదులకు నోటీసులు ఇవ్వడంపై వారు తీవ్రంగా తప్పుబట్టారు. సీఐడీ వ్యవహారసరళిపై రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్‌కుమార్ మిశ్రాకు వివరించారు.అనంతరం న్యాయవాదుల బృందం మీడియాతో మాట్లాడుతూ న్యాయవాదుల హక్కులను రక్షిస్తామని రాష్ట్ర హైకో ర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్‌కుమార్ మిశ్రా హామీ ఇచ్చినట్లు వారు తెలి పారు. పోలీసులు తాము చేసిన తప్పులను సరిదిద్దుకోవాలన్నారు.నోటీసులను ఉపసంహారించకుంటే న్యాయవ్యవస్థ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. పోలీ సుల చర్యను ప్రాథమిక హక్కులకు సంబంధించిన అంశంగా భావిస్తున్నట్లు వారు స్పష్టం చేసారు.వాక్ స్వాతంత్ర హక్కు పరిధిలోనే తాము మాట్లాడు తున్నట్లు తెలిపారు.

## అసెంబ్లీలో అడుగు పెడతాం

### ప్రజావాణికి గొంతుకలవుతాం
### పొత్తులు ఇంకా ఫైనల్ కాలేదు
### బిజెపిని అడ్డుకునేందుకు బిఆర్‌ఎస్‌తో చెలిమి
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** అసెంబ్లీలోకి అడుగు పెట్టడమే తమ లక్ష్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఖమ్మం జి ల్లా సిపిఐ జిల్లా కార్యాలయం గిరి ప్రసాద్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ వ్యతిరేకంగా పోరాడుతున్న బీఆర్‌ఎస్‌తో కలిసి ఎన్నికల్లో పోటీ చేయాలని సిపిఐ, సిపిఎం పార్టీలు నిర్ణయించుకున్నప్పటికీ ఇంకా పొత్తులు ఫైనల్ కాలేదని ఆయన తెలిపారు. పొత్తులు గౌరప్రదంగా ఉండాలని రెండు పార్టీలు కోరుకుంటున్నాయని, అందుకు అనుగుణంగా తాము బలమున్న స్థానాల్లో పోటీ చేస్తామని తెలిపారు. ఇప్పటికే బలమైన స్థానాలను గుర్తించామని, 40,50 స్థానాల్లో తమకు బలమైన క్యాడర్, శాఖలు ఉన్నాయనిఅన్నారు. చర్చలు, పొత్తులు ఉభయులకు ఆమోదయోగ్యంగా ఉండాలని తాము భావిస్తున్నామని అన్నారు. పొత్తులు ఉన్నంత మాత్రాన ప్రజా సమస్యలపై తమ పోరాటాలు ఆగవని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై రెండు పార్టీలు సిఎం అపాయింట్‌మెంట్ తీసుకొని కలుస్తామని అందులో ప్రధానమైనది పోడు భూములు కాగా, రెండవది విఆర్ఓల రెగ్యులరైజేషన్, మూడవది ధరణి సమస్యలపై చర్చిస్తామన్నారు. సీఎం నుంచి సానుకూలమైన నిర్ణయాలు ఉంటాయని ఆశిస్తున్నామని లేకపోతే పోరుబాట తప్పదన్నారు. కమ్యూనిస్టులంగా తమకు ప్రజలు, దేశ ప్రయోజనాలే ముఖ్యమని అందుకు రాజీ లేని పోరాటాలు మొదటి నుంచే నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణలో నాటి సాయుధ రైతాంగ పోరాటం నుంచి నేటి వరకు భూమి భుక్తి, విముక్తి కోసం అనేక మంది కమ్యూనిస్టులు బలైయ్యారని వారి త్యాగాల ఫలితంగానే నైజాం సర్కార్ నుంచి తెలంగాణ విముక్తి చెందిన విషయాన్ని మర్చి పోరాదని గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తన సొంత ఎజెండాతో ప్రతిపక్షాలను అణగదొక్కుతూ ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేస్తుందని ధ్వజమెత్తారు. గుజరాత్ మోడల్ అంటూ దేశాన్ని అదోగతి పాలు చేస్తున్న బీజేపీని అధికారంలోకి రాకుండా నిరోధించడమే కమ్యూనిస్టుల ముందున్న కర్తవ్యమని అన్నారు. గోద్రా అల్లర్లకు కారణమైన వారి శుద్ధులు చెప్పడంపై సాంబశివరావు మండిపడ్డారు. ఆరోపణలు ఎదుర్కొన్న అమిత్ షా కేంద్ర మంత్రి అవ్వడం సిగ్గు చేటన్నారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా నాయకులు ఎర్ర బాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, శివరామకృష్ణలు పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి చెక్కు.. బ్యాంకు రుణానికి జమ!

### లబ్ధిదారు మీడియాను ఆశ్రయించగా తిరిగి నగదు అందజేత

**వర్ధన్నపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకం నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోంది.ఈ పథకం ద్వారా రాష్ట్రంలో లక్షలాది మంది పేదలు లబ్ధిపొందుతున్న తరుణంలో వచ్చిన చెక్కును బ్యాంకుల్లో డిపాజిట్ చేయగా అప్పు కింద జమా కట్టడంతో లబ్దిదారులకు అన్యాయం జరుగుతున్న సందర్భాలు లేకపోలేదు. వివరాల్లోకి వెళితే.. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణానికి చెందిన కొండేటి సుగుణ ఎల్లయ్య దంపతులు సంవత్సరం క్రితం తమ కూతురు భవాని వివాహం చేశారు. నిరుపేద కుటుంబం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్నారు.ఈ నెల 16న స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేష్ లబ్దిదారులైన సుగుణ ఎల్లయ్యకు రూ.100116ల విలువ గల చెక్కును అందజేశారు.ఈ చెక్కును స్థానిక ఎస్‌బిఐ బ్యాంకులో విడిపించుకునేందుకు వెళ్లిన లబ్దిదారు. కి అక్కడి బ్యాంకు అధికారులు షాక్ ఇచ్చారు.మహిళా సంఘంలో రూ.50వేల అప్పు ఉందని దాని కింద జమ చేసుకొని మిగిలిన రూ.50వేలు లబ్దిదారునికి ఇచ్చారు. ఇట్టి విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.నాలుగు సార్లు బ్యాంకు చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకోలేదని పదిమంది ఉన్న మహిళ సంఘం గ్రూపులో తన వద్ద నుండి ఎలా డబ్బులు జమ చేసుకుంటారని బ్యాంకు అధికారులతో బాధిత మహిళ గొడవకు దిగింది.తనకు జరిగిన అన్యాయంపై మీడియాను అశ్రయించగా స్థానిక తహశీల్దార్ రవిచంద్రరెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన తహశీల్దార్ జిల్లా అధికారితో చరవాణిలో సంప్రదించి కళ్యాణలక్ష్మి చెక్కు ఎలా బ్యాంకు అప్పు కింద జమ చేసుకుంటారని అన్నారు.స్పందించిన బ్యాంకు అధికారులు వెంటనే బాధితురాలికి కళ్యాణలక్ష్మి చెక్కు సంబందించిన పూర్తి డబ్బులు ఇచ్చారు. దీంతో తహశీల్దార్ రవిచంద్రరెడ్డి తీసుకున్న చొరవతో బాధితురాలు హర్షం వ్యక్తం చేశారు.

## టిటిడిలో బదిలీలు షురూ!

### మూడేళ్లు తిష్టవేసిన డిప్యూటేషన్ అధికారులను తాకని టిటిడి

**తిరుమల,ఏప్రిల్ 21ప్రభాత వార్త ప్రతినిధి:** ప్రఖ్యాత ధార్మికసంస్థ టిటిడిలో, తిరుమల పుణ్యక్షేత్రంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న విజిలెన్స్ అధికా రులు, డిప్యూటీ ఇఒల బదిలీలు మొదలయ్యాయి. పాలనపరమైన బదిలీల్లో శుక్రవారం టిటిడిలోని పలువురు డిప్యూటీ ఇఒలను బదిలీ చేస్తూ ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉత్తర్వులిచ్చారు. ప్రస్తుతం తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒగా పనిచేస్తున్న ఎం.రమేష్‌బాబును హైదరాబాద్ ఆలయ డిప్యూటీ ఇఒగా బదిలీ చేసింది. ఆలయ డిప్యూటీ ఇఒగా తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో పనిచేస్తున్న ఎం.లోకనాథంను నియమించారు. పద్మావతి అమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ ఇన్‌ఛార్జిగా గోవిందరాజులు నియమితులయ్యారు. ఇక విజిలెన్స్ విభాగం ఆలయ ఏవిఎస్ఒగా పని చేస్తున్న అల్లం సురేంద్రను అలిపిరి ఏవిఎస్ఒగా, ఆలయ ఏవిఎస్ఒగా మనో హర్‌ను నియమించారు. ఇంకా టిటిడిలో విజిలెన్స్ విభాగంలో డిప్యూటేషన్‌పై వచ్చిన పలువురు అధికారులు మూడేళ్ల పాలన పూర్తయినా బదిలీలు కాకుండా తిష్టవేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## వాణిజ్యపన్నుల లక్ష్యం రూ.85 వేల కోట్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** రాష్ట్ర ఖజానాకు అత్యధిక ఆదాయాన్ని సమకూర్చే వాణిజ్య పన్నుల శాఖపై తెలంగాణ సర్కార్ దృష్టిసారించింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య పన్నుల శాఖ ద్వారా 85,412 కోట్ల రూపాయల మేర రాబడి లక్ష్యంగా తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన రాబడి 72,525 కోట్ల రూపాయల కంటే ఈ ఏడాది 12,887 కోట్ల రూపాయలు అధికం కావడం విశేషం. ఈ మేరకు ఆదాయ లక్ష్యాలను అధికమించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని వాణిజ్య పన్నుల శాఖ యంత్రాంగాన్ని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యాపార, వాణిజ్య సంస్థలు తాము నిర్వహిస్తున్న ఆర్థిక లావాదేవీలకు అనుగుణంగా పన్నులు చెల్లిస్తున్నాయా లేదా అనే కోణంలో నిశితంగా పరిశీలించాలని అధికారులకు స్పష్టం చేసింది. పన్ను ఎగవేతదార్లను గుర్తించి వారి నుండి బకాయిలను వసూలు చేయాలని తేల్చిచెప్పింది.

## రూ.3కోట్ల జరిమానా చెల్లింపుతో దిగొచ్చిన కేంద్రం

### విదేశీ కరెన్సీ విరాళాల డిపాజిట్‌కు అనుమతి



**తిరుమల,ఏప్రిల్21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామికి విదేశాల్లోని భక్తులు విరాళాలుగా సమర్పించే విదేశీ కరెన్సీని బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకునే వెసలుబాటు కల్పిస్తూ కేంద్రప్రభుత్వం అనుమతించింది. ఈ వ్యవహారంపై గత కొంతకాలంగా వివాదం కావడం, విదేశీ కరెన్సీ విరాళాలను స్వీకరించేందుకు టిటిడి లైసెన్స్‌ను రెన్యూవల్ చేసు కోలేకపోవడం వంటి సమస్యలు తలెత్తిన విషయం విదితమే.ఈ జాప్యానికి 3కోట్ల రూపాయలు టిటిడి కేంద్రప్రభుత్వానికి జరిమానా చెల్లించేసింది. దీనిపై భక్తుల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో ఆ మొత్తాన్ని వెనక్కు ఇవ్వాలని బోర్డు విజ్ఞప్తి చేసింది. ఇదే సమయంలో టిటిడి వద్ద ఉన్న విదేశీ కరెన్సీ విరాళాలను బ్యాంకులో డిపాజిట్ చేసుకునే వెసలుబాటు కల్పించింది. శుక్రవారం టిటిడికి సమాచారం అందింది. విదేశీ కరెన్సీ విరాళాలు సమర్పిం చిన దాతలు తమ వివరాలు ఇవ్వకున్నా బ్యాంకులో డిపాజిట్ చేసుకునేం దుకు కేంద్రప్రభుత్వం టిటిడికి మినహాయింపునిచ్చింది .సెక్షన్ 50 ప్రకారం టిటిడికి మాత్రమే ఇలాంటి మినహాయింపునిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ కార్య దర్శి ముత్తుకుమార్ సమాచారం ఇచ్చారు.

వార్త


ఏకాంతంలో ప్రతిభ అభివృద్ధి చెందినట్లే, ప్రపంచపు రణగొణ ధ్వనుల మధ్య వ్యక్తిత్వం ఎదుగుతుంది.

–గోథే

# వ్యాపారంగా మారుతున్న భిక్షాటన!

ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే పరిస్థితులు దారుణంగా ఉంటాయి. అడ్డదారులకు అదుపుఆజ్ఞా ఉండదు. భిక్షాటన కూడా అలా రూపాంతరం చెందుతున్నదేమోననిపిస్తున్నది. యజమానులు లేని సమయంలో వారి పిల్లలను తీసుకువెళ్లి వారిని చూపి భిక్షాటన చేస్తున్న సంఘటనలు పలువురిని కలచివేస్తున్నాయి. అసలు సమాజం ఎటువైపు పయనిస్తున్నది. చివరకు ఎటుదారితీస్తున్నది తదితర అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులు కావడంతో వారిసంవత్సరం వయసు ఉన్నబాబును ఇంటివద్ద ఒక పని మనిషికి అప్పగించి కార్యాలయాలకు వెళ్లితే ఆ పనిమనిషి బాబును తీసుకువెళ్లి సికింద్రాబాద్ స్టేషన్ వద్ద రోడ్డుపై పడుకోబెట్టి భిక్షాటన చేసిన సంఘటన చర్చనీయాంశమైంది. ఆ పనిమనిషిని గుర్తించిన ఆ పసికందు తండ్రి స్నేహితుడు ఒకరు ఫోన్ చేయడంతో సంఘటన వెలుగుచూసింది. హైదరాబాద్ నగరంలోనే కాదు తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా పుణ్యక్షేత్రాల్లో ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. భిక్షాటనే వృత్తిగా జీవనం సాగించేవారి సంఖ్య పెరుగుతున్నా చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు విషయంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదు. భిక్షాటనకు మించిన లాభసాటిగా ఉండే వ్యాపారం మరొకటి లేదని చెప్పొచ్చు.అందుకే ఈవృత్తిలోకి దిగేవారు ఎవరైనా దాన్ని వదిలి రావడానికి ఏమాత్రం అంగీకరించరు,వదిలిపెట్టరు. కాకపోతే ప్రారంభించేటప్పుడు కొంత ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, గౌరవం వంటి పదాలకు చోటు ఇవ్వకుండా అవి త్యాగం చేయగలిగితే, పట్టించుకోకపోతే ఇంతకుమించిన లాభసాటి వృత్తి మరొకటి లేదనేది నిర్వివాదం. ఈ వృత్తిని ఆశ్రయించేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. విధివంచనకు గురై అంగవికలురై మరే పనిచేయలేక, పొట్టగడవక, నా అనే వారు లేక భిక్షాటన వైపు మొగ్గుతున్నవారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సానుభూతి ప్రకటించవచ్చు. వారికి అంతో ఇంతో సహాయం చేయవచ్చు.అలాంటి వారికి చేయూత నివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావు లేదు. సాటి మానవులుగా చేతనైనంత సహాయం చేయడం మన విధి,ధర్మం. కానీ దాన్ని ఆసరాగా చేసుకొని కాళ్లుచేతులు అన్ని సక్రమంగా ఉండి పనిచేసే శక్తి ఉన్నా భిక్షాటన చేయడం ఎంతవరకు సమంజసం? చివరకు దీన్ని వ్యాపారంగా మార్చేశారు. చిన్నపిల్లలను సైతం ఈ వృత్తిలోకి దించి వారితో వ్యాపారం చేస్తున్నారంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు. ప్రాంతాల వారీగా భిక్షాటన చేసే ప్రదేశాలను పంచుకుంటున్నారు. ఆయా ప్రదేశాల్లో తానుతప్ప మరొకరు భిక్షం ఆడుక్కోరాదని నిషేధం విధిస్తున్నారు.దీంతో భిక్షగాళ్ల మధ్య ఘర్షణలు కూడా జరుగుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు ఈసంఖ్య పెరిగిపోతున్నది.రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, ప్రార్థనామందిరాల ప్రాంగణాలు, ఒక్క చోట అనేమిటి అడుక్కోవడానికి వీలైన ప్రతిచోటు వీరితో నిండిపోతున్నది. వీరివల్ల చౌరస్తాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహన చోదకులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముందు,వెనుక చూడకుండా ఒక్కసారిగా వాహనాలకు అడ్డంపడుతున్నారు. కదులుతున్న వాహనాల్లో చేతులు చాస్తున్నారు. ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి.వీరివెనుక కొన్ని ముఠాలు పనిచేస్తున్నాయనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. తీవ్ర కరవుతో అన్నానకిదొరక్క అల్లాడుతున్న రాష్ట్రాల్లోని దుర్భిక్ష ప్రాంతాలకు ఈ ముఠాలు వెళ్లి అక్కడ నుంచి పదేళ్లలోపు పిల్లలను తీసుకువస్తున్నారు. వారి తల్లిదండ్రులకు అంతోఇంతో ముట్టచెప్పి మూడు నెలలు కాంట్రాక్టుగా ఈ వృత్తిలోకి దింపుతున్నారు. ఇలా ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున యాచకులు తెలుగు రాష్ట్రాల్లోకి చేరుకుంటున్నారు. అంతపెద్దఎత్తున ఎందుకు తరలివస్తున్నారంటే ఆ రాష్ట్రాల్లో భిక్షాటనఅంత లాభదాయకంగా లేదని, ముఖ్యంగా ఇక్కడి ప్రజలు ఔదార్యం, దానగుణం ఎన్నదగినవని యాచకులే పోలీసు అధికారులతో ఎన్నోసార్లు చెప్పారు. పైగా పొరుగునున్న మహారాష్ట్ర, కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో భిక్షాటన నిరోధక చట్టం అమలులో ఉంది. తెలుగు రాష్ట్రాల్లో లేదని కాదు.ఏనాటినుంచో అమలులో ఉన్నట్లు రికార్డులు రాసుకుంటున్నారు. హైదరాబాద్‌ను యాచకరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ఎన్నోసార్లు ప్రయత్నాలు జరిగాయి.1970 నుంచే ఆకోణంలోప్రభుత్వం ఆలోచనకు శ్రీకారంచుట్టింది. 1977లో భిక్షాటన నిరోధక చట్టాన్ని రూపొందించారు. (ఏపీయాక్ట్ నెం.12/77) ఆతర్వాత దాన్ని పట్టించుకోకపోవడం,అమలుచేసే విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టలేదు.న్యాయస్థానాలు కూడా ఈవృత్తిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ భిక్షాటనను నియంత్రించే సూచనలు,సలహాలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వమే గతంలో ఒకసారి బహిరంగంగానే విజ్ఞప్తిచేసింది.రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శినేతృత్వంలో రాష్ట్రస్థాయి కమిటీని కూడా ఏర్పాటుచేసి ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ చట్టం అమలు తీరును సమీక్షించాలని నిర్ణయించారు. జిల్లాస్థాయిలో కూడా కమిటీని ఏర్పాటు చేశారు.అన్నీ కాగితాలకే పరిమితమైపోయాయి.ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత పటిష్టంచేసి అమలు చేసేందుకు శ్రీకారంచుట్టాలి. అలాగే మరోదారిలేక యాచకులు అయినవారి సంక్షేమాన్నికూడా పాలకులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

> ప్రజాస్వామ్యం అంటే చర్చ ద్వారా జరిగే ప్రభుత్వం. ప్రజలు మాట్లాడకుండా నీవు పరిపాలించినప్పుడు అది శక్తివంతమైన ప్రభుత్వం అవుతుంది.
>
> అట్లీ



> ఏ పాలనా విధానమైతే ప్రజల నిత్యజీవితంలో అతి తక్కువగా జోక్యం చేసుకుంటుందో అదే ఉత్తమ ప్రభుత్వం.
>
> జెరిమి బెంథామ్



## ప్రజావాక్కు

### ఎవరిని నమ్మాలి?

రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆర్థిక పరిస్థితి భేషుగ్గా ఉందని, తలసరి ఆదాయం పెరిగిందని, పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయని ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ వేదికల మీద నుంచి బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. మరోవైపురాష్ట్రప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఖజానాలో నిధులు లేవని చేతులెత్తేశారు. జగనన్నే మా భవిష్యత్తు అంటూ ఇంటింటికి స్టిక్కర్లు అంటిస్తున్నారు.ముఖ్యమంత్రిగారు బటన్ నొక్కి రోజులు గడుస్తున్నా ఖాతాలోడబ్బులు పడలేదని లబ్ధిదారులు లబోదిబోమంటూప్రభుత్వకార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మాకే జీతాలు, బకాయిలు రాలేదంటూ ఉద్యోగులు ముక్తసరి సమాధానాలతోసరిపెడుతున్నారు.ఇకప్రజలుఎవరిని నమ్మాలి?

–కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వైద్యసదుపాయాలు కల్పించాలి

తెలంగాణరాష్ట్రంలో బాసర,యాదగిరిగుట్ట, ధర్మపురి, వేములవాడ,కాళేశ్వరం, ఆలంపురం భద్రాచలం, బీచ్‌పల్లి కొండగట్టు, మద్దిమడుగు, ఉమామహేశ్వరం ఇలా అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి.ఈ పుణ్యక్షేత్రాలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. అందువలన భక్తులకు జబ్బు చేస్తే ఇబ్బందులు రాకుండా పుణ్యక్షేత్రాలలో మెరుగైన వైద్యసేవలు అందించాలి.తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు ఈ విషయాన్ని గమనించి తెలంగాణ పుణ్యక్షేత్రాలలో మెరుగైన వైద్యసేవలు అందించేలా చూడాలి.

–సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### పరిశోధనకు విద్యార్థులు దూరం

ఉన్నతవిద్య చదివే విద్యార్థుల సంఖ్య యేటా పెరుగుతున్నా వివిధ రంగాల్లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ–పిహెచ్‌డి కోర్సుల్లో చేరే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తుంది. ఇటీవల కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన అఖిల భారత స్థాయిలో ఉన్నత విద్యపై సర్వే నివేదిక ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తుంది. పిహెచ్‌డి చేసిన వారికి సరైన ఉద్యోగ అవకాశాలు లేనందువల్ల ఈ కోర్సుల్లో చేరికలు తగ్గుతున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఈ కోర్సు పూర్తి చేసిన వారు నిరాశలో ఉన్నట్లు తెలుస్తోంది.దీంతో పలు విశ్వవిద్యాలయాల్లో సీట్లు ఖాళీగా ఉంటున్నాయి.ఒకప్పుడు పిహెచ్‌డి సాధించడంగొప్ప గౌరవంగా భావించేవారు. ఇప్పుడు గౌరవంతోపాటు ఉపాధి కూడా ముఖ్యమైన భావనలో యువత ఉండటం వల్ల పరిశోధన చేసేందుకు విద్యార్థులు ముందుకు రావడం లేదు.

–సి.చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### టెండర్లు వేయడం అవసరమా?

రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు పలుపనులు, సేవల కోసం పదేపదే టెండర్లువేస్తున్నా గుత్తేదార్లు ముందుకు రావడం లేదు! గతప్రభుత్వంలో ఇలాంటి దుస్థితి చూడలేదు. మరోవైపు చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని గుత్తేదార్లు కోర్టులకు పోవడం, ఆందోళనకు దిగడం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యకార్యదర్శి చావుకబురు చల్లగా చెప్పినట్లు రాష్ట్ర ఖజానా నిండుకుందని చెప్పారు.ఇక ప్రభుత్వం టెండర్లు వేయడం, ఎవరూ ముందుకు రాలేదని పత్రికల్లో వార్తలు రావడం ప్రభుత్వానికే తలవంపులు. టెండర్ల ప్రక్రియను ఆర్థిక పరిస్థితి మెరుగుపడేవరకు నిలిపివేయడం ఉత్తమం.

–గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### జడలు విప్పుతున్న కరోనా

జాగ్రత్తలకు తిలోదకాలిచ్చి విచ్చలవిడిగా తిరుగుతున్న ప్రజలు మూల్యం చెల్లించుకోక తప్పదు. దేశంలో జనాభాతో పాటు కరోనా కూడా పోటీగా పెరగడం గమనించదగిన విషయం. దేశంలో కొత్త కేసులు పదివేలు దాటిందనే కేంద్ర ఆరోగ్యశాఖ బులెటిన్ విడుదల చేసినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు.అధికారంకొరకు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకొంటు న్నారు. ఇంకా ప్రజా సంక్షేమం ఎక్కడా? కరోనా వ్యాపించకుండా బూస్టర్ డోస్లు వేసుకున్నా జాగ్రత్త సూచనలు పాటించకుండా ఉంటే మరోసారి లాక్‌డౌన్ తప్పదు. తస్మాత్ జాగ్రత్త.

–జి.కృష్ణా, ముస్తాబాద్, కృష్ణాజిల్లా

### వృద్ధులకు ఆసరా కల్పించాలి

ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మన దేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణ వంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి.సొంతంగా పనులుచేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా చీత్కారాలకు గురవడం బాధాకరం. ఇక గ్రామీణ వృద్ధుల జీవితాలు గాలిలో దీపం చందాన తయారయ్యాయి. వృద్ధులకునిత్యావసరాలుతీరేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, బస్, రైల్వే,ఇతర చోట్ల ఉచిత ప్రయాణం, ఉచిత అంబులెన్స్, వైద్యసౌకర్యాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేయాలి. వృద్ధాశ్రమాలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలి. వారికి సరైన సౌకర్యాలు కల్పించాలి.

–సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దు!

*పరీక్షల నిర్వహణలో కీలకపాత్ర వహిస్తున్న అధికారులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. ఒక్కనిమిషం ఆలస్యమైతే పరీక్షలకు అనుమతించని లాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న పాలకులు విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటూ అక్రమాలకు, నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులను తొలగించడమేకాదు, క్రిమినల్ కేసులు పెట్టిప్రాసిక్యూట్ చేయాలి. ప్రభుత్వం అంతకఠినంగా వ్యవహరించకపోతే ఈ అక్రమాలు, అవకతవకలు నిరంతరంగా, నిరాటంకంగా జరిగిపోతూనే ఉంటాయి. ఇళ్లు, ఒళ్లు మరిచి రాత్రింబవళ్లు కష్టపడి చదివే విద్యార్థుల జీవితాలు అంధకారం*

**దామెర్ల సాయిబాబా**

అయ్యవారు ఏంచేస్తున్నారంటే చేసిన తప్పులు దిద్దుకుంటున్నారన్నట్టుగా ఉంది ఇంటర్మీడియేట్ బోర్డు వ్యవహారం. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన విషయాలపై నిర్ణయాలు తీసుకోవడంలోనూ, పరీక్షల నిర్వహణలోనూ చివరకు ప్రశ్నపత్రాలు రూపొందించడంలోనూ ఇంటర్‌బోర్డు చేస్తున్న విన్యాసాలు అన్నీఇన్నీకావు. గుర్తింపులేని కాలేజీలు నడుస్తున్నా, మరికొన్ని నిబంధనలు పాటించకపోయినా, ఇంకొన్ని ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నా పట్టించుకోలేని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రశ్నలు రూపొందించడంలో పొరపాట్లు జరగడం, ఆతర్వాత వాటికి మార్కులు కలుపుతామని చెప్పడం ఆనవాయితీగా మారిపోయింది. చివరకు కీలకమైన ఎంసెట్ పరీక్షాపత్రాల్లో కూడా పొరపాట్లు జరుగుతున్నాయంటే ఏమనుకోవాలి? ఎవరిని నిందించాలి? మరొకపక్క మారిన, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో పాలకులు అంతగా సఫలీకృతులు కాలేపోతున్నారు. ఇదేదో తెలుగు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు వచ్చిన తర్వాత జరుగుతుందని చెప్పడం లేదు. ఏనాటి నుంచో ఆరంభమై రానురాను పెరిగిపోతున్నది. లక్షలాది రూపాయలు ప్రభుత్వరంగంలో విద్యాబోధనకు వెచ్చిస్తూనే ఉన్నారు. అందుకు తగిన ఫలితాలు అందడం లేదు. పరీక్షావిధానంలో ఎన్ని మార్పులు,చేర్పులు చేశారో చెప్పలేం. ఒకసారి తప్పు జవాబుకు మైనస్ మార్కులంటారు. మరొకసారి మైనస్ మార్కులు విధానాన్ని తీసివేశామంటారు. ఇక అన్నింటికంటే అస్తవ్యస్తమైన ఈ పరిస్థితుల్లో వెయిటేజి మార్కులు వద్దు అని ఎందరో విద్యారంగ నిపుణులే ఎన్ని విధాలుగా చెప్పినా పట్టించుకోని పెద్దలు వెయిటేజి విధానాన్ని అమలుకు శ్రీకారం చుట్టారు.మళ్లీ ఇప్పుడు తాజాగా విద్యాసంవత్సరం పూర్తి అయిన తరువాత ఆకస్మికంగా వెయిటేజి విధానాన్ని శాశ్వతంగా ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారిచేశారు. ప్రభుత్వరంగంలో విద్యాప్రమాణాలు పడిపోతున్నాయనే ప్రచారంతో ప్రైవేట్‌రంగం పుంజుకుంటున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఏం జరుగుతున్నది? పాఠాలు ఎలా చెప్తున్నారు? ఎన్ని పోస్టులు ఎంతకాలం ఖాళీగా ఉన్నాయి? అందువల్ల విద్యార్థులకు జరుగుతున్న నష్టం ఏమిటనేది అంచనా వేసి అధ్యయనం చేసి లొసుగులను సరిదిద్దే పర్యవేక్షణ యంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. ప్రధానంగా ఇంటర్మీడియేట్ విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. పాఠశాల విద్యకు, ఉన్నత విద్యకు ఇంటర్ విద్య ఒక వారధిలా పనిచేస్తుంది. ఈస్థాయిలోనే ఇంటర్ విద్యార్థులు తమ గమ్యాన్ని ఎంచుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకుంటారు. ఈ విధానంలో ఎన్ని మార్పులు చేశారో, మరెన్నిసార్లు సవరణలు చేశారో చెప్పలేం. ఇప్పుడు తాజాగా ఎంసెట్ మార్కులకు ఇరవైఐదు శాతం ఇంటర్ మార్కులు వేయిటేజిని కలిపే విధానాన్ని రద్దు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఎంసెట్ మార్కులకు డెబ్బైఐదు శాతం వెయిటేజి ఇంటర్‌లోనే భాషేతర సబ్జెక్టుకు అంటే ఆరువందల మార్కులకు ఇరవైఐదు శాతం వెయిటేజి ఇచ్చి ర్యాంకు కేటాయించేవారు. ఇక ఈసారి నుంచి ఇంటర్ మార్కులతో సంబంధం లేకుండానే ఎంసెట్ స్కోరును మాత్రమే పరిగణనలోకి తీసుకునే విధంగా జీవో జారీచేశారు. కరోనా కారణంగా గత మూడు సంవత్సరాలుగా ఇంటర్ వెయిటేజిని తొలగించారు. అయితే ఇప్పుడు దాన్ని శాశ్వతంగా రద్దుచేస్తూ గతంలోని జీవోను సవరిస్తూ తాజాగా విద్యాశాఖ కార్యదర్శి జీవో నెం.18ని జారీచేశారు. వాస్తవంగా ఎంసెట్‌కు ఇంటర్‌మార్కులను వేయిటేజి కింద కలిపే విధానం పట్ల అప్పట్లోనే తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. అయినా 2008లో మొదటిసారిగా ఇంటర్మీడియేట్ మార్కులను వేయిటేజీగా కలిపారు. అప్పటి నుంచి ఇంటర్మీడియేట్ పరీక్షలకు గతంలో లేని ప్రాధాన్యత సంతరించుకున్నది. ప్రైవేట్ కాలేజీల ప్రాబల్యం పెరిగిపోయింది. ఎంసెట్‌లో కేవలం ఒకటి, రెండు మార్కుల తేడాతో వందల ర్యాంకులతో వెనుకబడిపోయి మెడిసిన్, పేరుమోసిన కాలేజీల్లో ఇంజినీరింగ్ చదివే అవకాశం కోల్పోయిన విద్యార్థులు ఎందరో ఉన్నారు. ఎంసెట్ అనేది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే అత్యంత కీలకమైంది. దీనితో ఇంటర్

## ఒక్క మాట

మార్కుల వేయిటేజి కలిపే విషయంలో ఆనాడే కుప్పలుతెప్పలుగా అభ్యంతరాలు వచ్చాయి. అసలు ఎంసెట్ పరీక్షలనే తీసివేయాలనే వాదన కూడా బయలుదేరింది. అంతకు ముందు లాగానే కేవలం ఇంటర్మీడియేట్ మార్కుల ఆధారంగా ప్రొఫెషనల్ కోర్సులో అడ్మిషన్ ఇవ్వాలని మరికొందరు డిమాండ్ చేశారు. అయితే ఈ వేయిటేజి ఇవ్వడం వల్ల అరకొర వసతులతో బోధనా సిబ్బంది కొరతతో ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో చదువుతున్న విద్యార్థులు నష్టపోతారని ఆనాడు ఎందరో నిపుణులు ఎన్ని రకాలుగా చెప్పినా పట్టించుకోలేదు. అనేక తర్జనభర్జనల అనంతరం ఈ విషయంలో అభిప్రాయసేకరణ కోసం ప్రొఫెసర్ దయారత్నం ఆధ్వర్యంలో ఒక కమిటీని అప్పటి పాలకులు నియమించారు. ఆ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ముఖ్యమైన కేంద్రాల్లో సమావేశాలు పెట్టి అభిప్రాయాలు సేకరించింది. ఎక్కువ మంది ఎంసెట్ ఉండాలనే అభిప్రాయాన్ని వెల్లడించారు. అసలు గతంలో జరుగుతున్నది పరిశీలిస్తే ప్రొఫెషనల్ కోర్సుల్లోకి ప్రవేశం ఇంటర్మీడియేట్ లేదా ఆనాడు ఉన్న పీయూసీ లేక మల్టీపర్పస్ పాఠశాలలో పన్నెండోతరగతి పాస్‌అయిన విద్యార్థులకు వారి మార్కులను బట్టి నేరుగా సీట్లు కేటాయించేవారు. కానీ రాను రాను ఆ పరీక్షల నిర్వహణ కష్టంగా మారడం, కాపీయింగ్‌ను నిరోధించలేకపోవడంతో ఆనాడు ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్ పరీక్షలకు అప్పటికే రెండువేలకు పైగా కేంద్రాలుండగా ఎంసెట్ కేవలం మూడువందల కేంద్రాలకు కుదించారు. అందువల్ల పర్యవేక్షణ పకడ్బందీగా ఉంది. అవకతవకలకు అవకాశం లేకుండా ఉంటుందని భావించారు. కొన్ని ప్రైవేట్ యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గి రాజకీయ జోక్యంతో వేయిటేజి విధానాన్ని అమలులోకి తీసుకువచ్చారనే ఆరోపణలను కొట్టివేయలేం. ఎంసెట్ పరీక్షల్లో కూడా ఇప్పటివరకు ఒక్కసారి కూడా తప్పులు లేకుండా పరీక్షాపత్రాలను రూపొందించలేకపోయారంటే నిర్వాహకుల సామర్థ్యం అర్థం చేసుకోవచ్చు. ఇక లీక్‌ల గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదేమో. ఒక యేడాది అయితే పేపర్లకు పేపర్లే అమ్ముకున్నారు. మరొకసారి పేపర్లు రూపొందించిన ఆ ప్రొఫెసరే అమ్ముకొని పట్టుబడ్డాడు. మొన్న 2016లో తెలంగాణలో మెడికల్ విద్యకు జరిగిన పరీక్షల్లో ప్రశ్నపత్రాలు సంపాదించి ర్యాంకులు సాధించిన కొందరు ప్రబుద్ధులు బయటపడ్డారు. ప్రభుత్వం సిఐడి దర్యాప్తునకు ఆదేశించింది. పోలీసులు ఆగమేఘాల మీద రంగంలోకి దిగి లీకులకు మూలకారకుడైన వ్యక్తిని అరెస్టు చేశారు. ఇంటర్మీడియేట్ పరీక్షా పత్రాలు లీక్ అయిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఆ కేసులన్నీ ఏమయ్యాయో, ఎవరి మీద చర్యలు తీసుకున్నారో ఇప్పటికీ తెలియదు. ఇక ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తూనే ఉన్నాయి. ప్రాక్టికల్స్ పరీక్షల్లో కొన్ని ప్రైవేట్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు వస్తున్న మార్కులను పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. ఇంటర్మీడియేట్ స్థాయిలో నిర్ణయాలపై కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు ఎంత బలంగా ప్రభావం చూపుతున్నాయో జరిగిన, జరుగుతున్న సంఘటనలు పరిశీలిస్తే అర్థమవుతుంది. గుర్తింపులేని ఇంటర్మీడియేట్ కాలేజీలు యేళ్లతరబడి కొనసాగుతున్నాయంటే అర్థం చేసుకోవచ్చు. వీటన్నింటికి ప్రభుత్వపరంగా బాధ్యులైన అధికారులపై చట్టపరంగా పటిష్టమైన చర్యలు తీసుకోలేకపోవడం వల్లనే పరిస్థితి అంతకంతకు దిగజారుతున్నది. గతంలో ఒకసారి ఇంటర్మీడియేట్ పరీక్షాపత్రాలకు సంబంధించి అప్పటి విద్యాశాఖమంత్రి ముద్దుకృష్ణమనాయుడు రాజీనామా చేయగా, పదోతరగతి ప్రశ్నపత్రాలకు సంబంధించి రామచంద్రరావును మంత్రి పదవి నుంచి తప్పించారు. కానీ ఈ పరీక్షల నిర్వహణలో కీలకపాత్ర వహిస్తున్న అధికారులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. ఒక్కనిమిషం ఆలస్యమైతే పరీక్షలకు అనుమతించని లాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న పాలకులు విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటూ అక్రమాలకు, నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులను తొలగించడమేకాదు, క్రిమినల్ కేసులు పెట్టి ప్రాసిక్యూట్ చేయాలి. ప్రభుత్వం అంతకఠినంగా వ్యవహరించకపోతే ఈ అక్రమాలు, అవకతవకలు నిరంతరంగా, నిరాటంకంగా జరిగిపోతూనే ఉంటాయి. ఇళ్లు, ఒళ్లు మరిచి రాత్రింబవళ్లు కష్టపడి చదివే విద్యార్థుల జీవితాలు అంధకారం అవుతాయి. ●

# పది పరీక్షలు నేర్పుతున్న పాఠాలు!

**తండ ప్రభాకర్‌గౌడ్**


పది పరీక్షల పేపర్లు లీకేజీనా, మాల్ ప్రాక్టీసా అన్న మీమాంస ప్రక్కకు పెడితే సాధారణంగా జరగాల్సిన బోర్డు పరీక్షలు ఎందుకింత గందరగోళానికి దారితీసాయి? ఇన్విజిలేటర్ల సస్పెన్షన్ నుండి ప్రతిపక్ష నాయకుల అరెస్టు వరకు పరిస్థితులు దారితీయడానికి కారణమెవరు? చూచిరాత పోటీల్లా మారిన టెన్త్ ఎగ్జామ్స్ అవసరమా?ఎస్‌ఎస్‌సి పరీక్షలు రద్దు చేయాలా? ఇలా అనేక ప్రశ్నలు నేడు చర్చకువస్తున్నాయి. నిజానికి పది పరీక్షలు గత కొన్ని సంవత్సరాలుగా ప్రహసనంగా మారాయి. అవాంఛనీయ ఉత్తీర్ణత శాతాన్ని నిజమైన ప్రగతిగా భావిస్తున్నారు. ఇంటర్ విద్యావ్యాపారాన్ని చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో అధికారులు నూరుశాతం ఫలితాలు సాధించాలని టీచర్లను ఆదేశాలు ఇస్తున్నారు.ఎవరికి వారు మా జిల్లా ఫలితాల్లో తొలిస్థానాల్లో నిలవాలని చూస్తున్నారే కానీ పరీక్షల నిర్వహణలో ప్రమాణాల జోలికి వెళ్లడం లేదు. పేరుకు సీసీ కెమెరాలు పెట్టినా అవి కేవలం సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ రూపంలో మాత్రమే ఉంటాయి. విద్యార్థుల రూమ్‌లో జరిగే చూచిరాతను నిరోధించే మార్గాలు అన్వేషించడం లేదు. కొన్ని చోట్ల ప్రయోగాత్మకంగా అన్ని రూమ్‌లలో కెమెరాలు పెడితే గతంలో తల్లిదండ్రులే వద్దనిఆందోళనలు చేశారు.దాంతో ప్రభుత్వం అవి కూడా తీసేసింది. పది పరీక్షలు జరుగుతున్న తీరు పాఠశాల విద్యపట్ల గత కొంతకాలంగా ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువుటద్దమని చెప్పవచ్చు. ప్రధానంగా విద్యాపర్యవేక్షణ, తనిఖీ రాష్ట్రంలో పడకేసింది. ఒక జిల్లాలో విద్యాపర్యవేక్షణకు ఆయువుపట్టయిన జిల్లా విద్యాశాఖాధికారి పోస్టులు సంవత్సరాలుగా ఇంఛార్జిలతో నెట్టుకొస్తున్నారు.ఐదు నుండి ఆరు మండలాలకు ఒక మండల విద్యాశాఖాధికారిగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులను ఇంఛార్జిలుగా నియమించారు. దీనివల్ల హైస్కూల్‌లో పర్యవేక్షణ లేక విద్యాప్రమాణాలు పడిపోతున్నాయి. సీనియర్ టీచర్ హెచ్‌ఎమ్ బాధ్యతలు,కాంప్లెక్స్ పరిధిలో 20కి పైగా స్కూళ్లపర్యవేక్షణ చూసేసరికి అతని సబ్జెక్టు వెనుకబడిపోవడం జరుగుతోంది.అనేక హైస్కూళ్లలో సబ్జెక్టుటీచర్లు లేక ప్రాథమికపాఠశాలల్లో చెప్పే టీచర్లను సర్దుబాటుచేశారు.వీరికి విషయ నైపుణ్యం తక్కువ కావడం వల్ల ఫలితాలపై ప్రభావం పడుతోంది. 2006-07 సక్సెస్ ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టాక ఐదు వరకు తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థిని ఆరులోకిఆంగ్ల మాధ్యమంలో ప్రవేశం కల్పించారు.దీనివల్ల ప్రతి తరగతిలో 50 నుండి 60 శాతం విద్యార్థులు కనీసం పాఠ్యపుస్తకం చద వలేని స్థితిలోఉంటున్నారు. ఇక వీరికిఅందులోని విషయజ్ఞానం అర్థమై సొంతమాటల్లో ఇంగ్లీషులో రాయాలంటే రాయలేకపోతున్నారు. వీరి బాధను ఎవరు అర్థంచేసుకోవడంలేదు. వీరు భవిష్యత్తులో పోటీలోనిలిచే అవకాశాలు తక్కువ. అక్కడికక్కడ కొడిగట్టిన దీపంలా మిగిలిన తెలుగుమీడియం విద్యార్థుల న్యూనతాభావానికిలోనై చదువు వెళ్లదీస్తున్నారు.మన ఊరు,మనబడి కింద అభివృద్ధి ప్రారంభించినా జరగాల్సిన నష్టంజరిగిపోయింది.ప్రభుత్వం రేషనలైజే షన్‌తో మార్పులకు శ్రీకారం చుట్టాలి. జిల్లా పరిషత్ గురుకుల పాఠశాలలుగా ప్రస్తుత హైస్కూళ్లను మార్పుచేయాలి. ప్రతిమండలానికి రెండునుండి మూడు జెడ్‌పి హైస్కూళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్‌చేయాలి.పాఠశాల విద్యలో కెజి నుండి పిజివరకు ఇంచార్జ్ అధికారులు అనేవ్యవస్థను తక్షణమే రద్దుచేయాలి.హైస్కూల్ హెచ్‌ఎం,ఎమ్ఇఒ పోస్టులను భర్తీచేయాలి.అడ్మిషన్లు, టిసిలు, పరీక్షలు తరగతి గదిబోధన పర్యవేక్షణకు మెరుగైన విధానాలుప్రవేశపెట్టాలి.1 నుండి 10తరగతుల వరకు అన్నిపరీక్షలు సీసీకెమెరాల పర్యవేక్షణలోనే జరిగేలా చేయాలి.●

# ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించలేరా?



డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాసవర్మ

ఎన్నో తరాలుగా ప్రకాశం జిల్లా ప్రాంత ప్రజల్ని ఫ్లోరోసిస్ వ్యాధి పట్టి పీడిస్తోంది. తాగునీటిలో మితిమీరిన ఫ్లోరైడ్ చేరి ఆ నీటిని తాగిన ప్రకాశం జిల్లా వాసులు ముఖ్యంగా పశ్చిమ ప్రకాశం ప్రజలు దుర్భర పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. యాభై యేళ్లు కూడా నిండకుండానే కాళ్లూచేతులు పనిచేయక సత్తువ లోపించి ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాల్లోని ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. భూమిలోని నీళ్లల్లో ఫ్లోరైడ్ శాతం ఎక్కువ ఉండటం వల్ల అవసరమైన దానికన్నా ఎక్కువ మోతాదులో ఫ్లోరైడ్ నీరు తాగిన వారి శరీరంలో చేరుతూ ఉంటుంది. తాగేనీటిలో ఫ్లోరైడ్ శాతం 1.5 పిపిఎం మించితే ప్రమాదకరమని భారతీయ ప్రమాణాల సంస్థ పేర్కొంటోంది. అయితే ప్రకాశంజిల్లాలోని చాలా ప్రాంతాల్లో ఇది 1.5 పిపిఎం నుంచి 14 పిపిఎం వరకు ఉంది. ప్రకాశం జిల్లాలోని కొండపి, కనిగిరి, మార్కాపురం, సంతనూతలపాడు తదితర నియోజకవర్గాల్లోని చాలా ప్రాంతాల్లో ఫ్లోరైడ్ బాధిత ప్రజల పరిస్థితి దారుణం. ఈ నేపథ్యంలో 1995లో అప్పటి ముఖ్యమంత్రి విజయ భాస్కరరెడ్డి హయాంలో ప్రకాశం జిల్లా ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు నీరందించేందుకు వెలిగొండ ప్రాజెక్టు రిపోర్టును తయారు చేశారు.ఈ ప్రాజెక్టు రిపోర్టు ప్రకారం కృష్ణా నదిపై ఉన్న శ్రీశైలం రిజర్వాయరు నుండి 10.7 టిఎంసిల నీటిని మూడువేల క్యూసెక్కుల డిశ్చార్జ్ సామర్థ్యంతో ఏడు మీటర్ల వ్యాసం గల సొరంగం ద్వారాను అక్కడ నుండి కాలువ ద్వారా సుంకేశుల, గొట్టిపడియ, కాకర్ల వద్ద ఆనకట్టల నిర్మాణం ద్వారా ఏర్పడే నల్లమల జలాశయానికి తీసుకువెళ్లడానికి ప్రతిపాదించారు. ఆ తర్వాత ఎన్టీఆర్ అధికారంలోకి రాగా ఆయననుండి అధికారం చేజిక్కించుకున్న చంద్రబాబు ఈ మొదటి దశ నిర్మాణానికి 1996 మార్చి 5న శంకుస్థాపన చేశారు. కానీ అప్పటి నుంచి 2004 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయే వరకు కనీసం ప్రాజెక్టు పనులు కూడా మొదలుపెట్టకుండా కేవలం చంద్రబాబు శంకుస్థాపనకే పరిమితమయ్యారు.అయితే 2004లో అధికారంలోకి వచ్చిన డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞంలో భాగంగా రెండు దశలతో కూడిన వెలిగొండ ప్రాజెక్టును చేపట్టేందుకు నిర్ణయించారు. దీని ప్రకారంపైన చెప్పిన మొదటి దశతోపాటు రెండో దశలో 8,582 క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యంతో 9.2 మీటర్ల వ్యాసంతో మరోసొరంగం నిర్మించడానికి ఈ జంట సొరంగాల ద్వారా మొత్తం 43.5 టిఎంసిల కృష్ణానది నీటిని కొల్లం వాగు సమీపంలో శ్రీశైలం రిజర్వాయరు నుండి సొరంగాల ద్వారా నల్లమల జలాశయంలోనికి అక్కడి నుండి తీగలేరు, గొట్టిపడియ, తూర్పుమెయిన్ కెనాల్స్ ద్వారా ప్రకాశంజిల్లా పశ్చిమ ప్రాంతంతోపాటునెల్లూరు, కడపజిల్లాలకు తరలించడానికి నిర్ణయించి వెలిగొండ ప్రాజెక్టుకు 2004 అక్టోబరు 27న డా.వై.ఎస్ రాజశేఖర్



రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరవు ప్రాంతాల్లో 4,472 లక్షల ఎకరాలకు సాగునీరందించడం తోపాటు 14,800 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలతోపాటు మొత్తం 15.25లక్షల మందికి తాగు నీరు అందించేందుకు నిర్మిస్తున్న వెలిగొండ ప్రాజెక్టు సాంకేతికంగా అత్యంత సంక్లిష్టమైనది. ఈ ప్రాజెక్టులో ఏడుమీటర్ల వ్యాసం గల సొరంగం పొడవు 18.798 కిలోమీటర్లు కాగా 9.2 మీటర్ల వ్యాసం గల సొరంగం పొడవు 18.787 కిలోమీటర్లు. ఈ రెండు సొరంగాలు కూడా నల్లమల కొండల లోపలనుండి సాగి నల్లమల సాగర్ రిజర్వాయరుకు నీటిని చేరుస్తాయి. ఈ టన్నెల్‌పైన ఉన్న వెలుగొండల్లోనే రాజీవ్‌గాంధీ వన్యప్రాణి అభయారణ్యం ఉంది. కాలువలు సొరంగాల ద్వారా తవ్వటం వల్ల ఈ అభయారణ్యానికి ఎటువంటి ఇబ్బంది లేకపోయినా ఈనిర్మాణ క్రమంలో వెలుగొండల్లో పర్యావరణానికి ఎటువంటి ముప్పులేకుండా ప్రాజెక్టును నిర్మించవలసి ఉంది. ఇన్ని జాగ్రత్తల మధ్య ఎట్టకేలకుప్రాజెక్టు పనులను వైఎస్సార్ ప్రభుత్వం 2005 అక్టోబర్‌లో ప్రారంభించింది. అయితే ఈ సొరంగాలు తవ్వేక్రమంలో మట్టి, సుద్దరాయితోపాటు అత్యంత గట్టిదనంతో కూడిన రాయి ఉండటం వల్ల సొరంగ మార్గ నిర్మాణంలో అనేక సాంకేతిక సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. అయినా సరే డా.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం మరింత పట్టుదలతో పనులను ముందుకు తీసుకెళ్లింది. టన్నెల్ తవ్వడానికి జర్మనీ నుండి అత్యంత ఆధునిక టెక్నాలజీతో కూడిన టన్నెల్ బోరింగ్ మెషిన్ (టి.బి.ఎమ్)ను రప్పించి ఒకటవ టన్నెల్ పనులను 2008లో మొదలుపెట్టారు. ఆ తర్వాత అమెరికా నుండి మరో టి.బి.ఎమ్‌ను రప్పించి 2009లో రెండవ టన్నెల్ తవ్వకం మొదలుపెట్టారు. అయితే తరువాత వచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టు నిర్మాణాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశాయి.2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యే నాటికే ఏడు మీ.వ్యాసం గల సొరంగం 11,568 కిలోమీటర్లమేర 9.2మీ.వ్యాసం గల సొరంగం 8,767 కిలోమీటర్ల పూర్తయిపోయింది. ఆయన హయాంలోని ఐదేళ్లకాలంలో కేవలం టన్నెల్–1లో 4.33 కిలోమీటర్లు, టన్నెల్–2లో 2.35 కిలోమీటర్లు మాత్రమే తవ్వగలిగారు.చంద్రబాబు హయంలో వెలిగొండ ప్రాజెక్టుపై నిరంతరం సమీక్షలు చేయడం తప్ప ప్రాజెక్టులో పనుల్లో మాత్రం ఏమాత్రం పురోగతి సాధించలేకపోయారు. 2014లో అధికారం చేపట్టిన చంద్రబాబు వెలుగొండను 2016 కల్లా పూర్తి చేస్తామని చెప్పారు. మళ్లీ 2017 డిసెంబర్ కల్లా తొలిదశ ద్వారా నీరందిస్తామన్న చంద్రబాబు చెప్పినట్టు చేయలేకపోగా 2019లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందే ప్రాజెక్టు ద్వారా నీళ్లందిస్తామని మళ్లీ చెప్పుకున్నారు.కానీ ఇలా చంద్రబాబు తన ఐదేళ్లపదవీ కాలమంతా ప్రజల్ని మభ్యపెట్టి కాలం వెళ్లబుచ్చటం తప్ప అయిన హయాంలో ప్రాజెక్టుపనులు ముందుకు సాగలేదు.వై.ఎస్.జగన్ ప్రభుత్వం వచ్చిన వెంటనే టన్నెల్స్ మిగిలిన పనులకు రివర్స్ టెండరింగ్ ద్వారా బిడ్‌లను ఖరారుచేసి రూ.62 కోట్లను ఆదా చేయగలిగింది. టన్నెల్–1లో మిగిలిన 2.90 కి.మీ తవ్వి మొదటి టన్నెల్ పనులు రికార్డు సమయంలో పూర్తి చేయగలిగారు. ఇక 9.2మీ. వ్యాసంగల రెండో టన్నెల్‌లో5.92 కి.మీ పూర్తి చేశారు.ఇక మిగిలిన 1.75 కి.మీ సొరంగాన్ని, ఇతర పనులను ఈ యేడాది అక్టోబర్ చివరి కల్లా పూర్తిచేసి మొదటి టన్నెల్ ద్వారా 3వేల క్యూసెక్కుల నీరు, రెండోటన్నెల్ ద్వారా 8,582 క్యూసెక్కులనీటిని విడుదలచేసే లక్ష్యంతో వెలిగొండ ప్రాజెక్టు పనులు చేస్తున్నారు.ప్రాజెక్టుప్రారంభానికి ఎటువంటి ఇబ్బందిరాకుండా ఉండేందుకు రూ.1365 కోట్లు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిమిత్తం జగన్ ప్రభుత్వం గత యేడాది నిధులను ఖర్చు చేసింది. ●

# బ్రిటన్ ఉప ప్రధాని డొమినిక్ రాబ్ రాజీనామా



**లండన్, ఏప్రిల్ 21:** బ్రిటన్ ఉప ప్రధాని, న్యాయశాఖ మంత్రి డొమినిక్ రాబ్ తన పదవికి రాజీనామా చేశారు. తన మంత్రిత్వ శాఖలోని సిబ్బంది పట్ల బెదిరింపులకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు పూర్తయింది. తాజాగా ఈ నివేదికను ప్రధాని రిషి సునాక్‌కు దర్యాప్తు అధికారి సమర్పించిన కొన్ని గంటల్లోనే ఆయన తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని రిషి సునాక్‌కు రాసిన రాజీనామా లేఖను ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. దర్యాప్తులో ఏం తేలినా సరే, తన మాటకు కట్టుబడి ఉండడమే ముఖ్యమని భావిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రవర్తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి ఇలా కీలక పదవులను రాజీనామా చేసిన వ్యక్తుల్లో డొమినిక్ రాబ్ మూడో వ్యక్తి కావడం విశేషం. రాబ్‌తో కలిసి పనిచేసే సివిల్ సర్వెంట్స్ నుంచి ఆయన ప్రవర్తన పట్ల ఆరోపణలు వచ్చినట్లు అక్కడి మీడియా వెల్లడించింది. దీనిపై ప్రధాని రిషి సునాక్, సీనియర్ న్యాయవాది ఆడమ్ టోలీతో దర్యాప్తునకు ఆదేశించారు. మంత్రిపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేయాలని సూచించారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు పూర్తిచేసిన టోలీ, గురువారం ఉదయమే సునాక్‌కు నివేదిక పంపించినట్లు ప్రధాని అధికార ప్రతినిధి నిర్ధారించారు. మరోవైపు ఇదే అంశంపై మాట్లాడిన సునాక్, రాబ్‌పై తనకు పూర్తి విశ్వాసం ఉందని, దర్యాప్తు నివేదికలోని అంశాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అయితే ఆ నివేదికను ఎప్పుడు బహిర్గతం చేస్తారనే అంశాన్ని మాత్రం ఆయన వెల్లడించేందుకు నిరాకరించారు. రాబ్‌పై వచ్చిన ఆరోపణలు ఈ నివేదికలో నిజమని రుజువైతే, ఆయనపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయనే తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రధానికి లేఖ రాయడం విశేషం.

# గోద్రారైలు దహనం కేసులో 8 మందికి బెయిల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** గుజరాత్‌లో 2002నాటి గోద్రా రైలు దహనం కేసులో 8మంది దోషులకు సుప్రీంకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. 17 యేళ్లకుపైగా జైలు జీవితం గడిపారన్న కారణంతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం వారికి బెయిల్ మంజూరు చేసింది. ప్రస్తుతం ఈ 8మంది యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్నారు. నేరంలో కీలక పాత్ర దృష్ట్యా మరో నలుగురు బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఆ నలుగురికి ట్రయల్ కోర్టు తొలుత మరణశిక్ష విధించగా..గుజరాత్ హైకోర్టు శిక్షను తగ్గించి యావజ్జీవ శిక్షగా మార్చింది. 2002 ఫిబ్రవరి 27న గుజరాత్‌లోని గోద్రా రైల్వేస్టేషన్‌లో ఓ రైలుకు నిప్పంటించిన ఘటనలో దాదాపు 58మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో అధికభాగం అయోధ్యలోని రామాలయ నిర్మాణం కోసం ఆనాడు జరిగిన ఉద్యమంలో పాల్గొన్న కరసేవకులున్నది గమనార్హం. ఈ ఘటన అనంతరం గుజరాత్‌లో పెద్ద ఎత్తున మతకలహాలు జరిగాయి. ఆ అల్లర్లలో దాదాపు 2000మంది చనిపోయారు. ఆ సమయంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రస్తుత ప్రధాని మోడీ ఉన్నారన్నది గమనార్హం. గోద్రా రైలు దహనం కేసులో విచారణ జరిపిన ట్రయల్ కోర్టు 2011లో 11మందికి మరణశిక్ష, మరో 20మందికి జీవిత ఖైదు విధించింది. ట్రయల్ కోర్టు తీర్పును గుజరాత్ హైకోర్టు సమర్థించింది. అయితే, 11మంది మరణశిక్షను యావజ్జీవ శిక్షగా మార్చింది. హైకోర్టు తీర్పును దోషులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. 2018 నుంచి ఈ కేసు విచారణ పెండింగ్ పడుతూ వచ్చింది. దోషులు తీవ్రమైన నేరాలు పాల్పడినందున బెయిల్ ఇవ్వొద్దని గుజరాత్ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. అయితే, పిటిషనర్లు ఇప్పటికే 17 యేళ్లు జైలుశిక్ష అనుభవించారని, వారి తరపు న్యాయవాదులు వాదించారు. దాంతో, సుప్రీంకోర్టు వారికి బెయిల్ మంజూరు చేసింది.



## జాతి నిర్మాణంలో ఐఎఎస్‌ల పాత్ర కీలకం

### ప్రధాని నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచదేశాల్లో నంబర్‌వన్‌గా భారత్‌నిలిచిందని ప్రధానమంత్ర ఇనరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లలో మరిన్ని భారీ లక్ష్యాలే సాధించేందుకు మరింత వడివడిగా అడుగులు వేయాల్సి న సమయం వచ్చిందని ప్రధానమంత్రి చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ ఏడాది సివిల్ సర్వీస్‌డే ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న నరేంద్రమోడీ మాట్లాడుతూ జాతినిర్మాణంలో సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల పాత్ర ఎంతో ఉన్నతమైనదని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో వీరిదే కీలకపాత్ర అని పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో మనం అగ్రస్థానంలో ఉన్నామని, దేశ గ్రామీణ ఆర్థికవ్యవస్థ పుంజుకుంటోందని వ్యాఖ్యానించారు. ఈరోజు తాను భారత్‌లోని ప్రతి పౌరసేవా అధికారికి ఒక్కటే చెప్పదలుచుకున్నానని, మీరు ఎంతో అదృష్ట వంతులని ఈ కాలంలో దేశానికి సేవచేసే అవకాశం మీకు లభించిందన్నారు. మనకు ఎంతో తక్కువ సమయం ఉందని కానీ ఎక్కువ సామర్థ్యం ఉందని మన లక్ష్యాలు ఎంతో కష్టమైనవని కానీ మన ధైర్యం ఎవరికి తీసిపోనిదని అన్నారు. మన ప్రణాళికలు ఎంత గొప్పగా ఉన్నా అవి కాగితంపై ఎంతో బాగుంటున్నా క్షేత్రస్థాయికి చేరుకోవడమే కీలకమని సివిల్‌సర్వీస్ అధికారులు జాతినిర్మాణానికి ఎంతో కృషిచేస్తున్నారని, గడచిన తొమ్మిదేళ్లలో దేశం ఎంతో అభివృద్ధిచెందిందని, దానివెనుక వారి కృషి ఉందని, తొమ్మిదేళ్లలో దేశంలోని నిరుపేదలు సుపరిపాలనపై నమ్మకం పెంచుకున్నారన్నారు. కొవిడ్ సంక్షోభం ఉన్నప్పటికీ నేడు భారత దేశం ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ అని మోడీ వివరించారు.

# కెనడా ఎయిర్‌పోర్ట్‌లో భారీ చోరీ

## బంగారంతో నిండిన కంటైనర్ మాయం

**అట్టావా, ఏప్రిల్ 21:** కెనడాలోని టొరొంటో అంతర్జాతీయ విమానా శ్రయంలో భారీ చోరీ జరిగింది. రూ.కోట్ల విలువైన బంగారం, ఇతర వస్తువులతో నిండిన కార్గో కంటైనర్‌ను దుండగులు అపహరించారు. ఏప్రిల్ 17న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. టొరంటో ఎయిర్‌పోర్టులో ఓ విమానం నుంచి దాదాపు ఆరు చదరపు అడుగులున్న ఓ కంటైనర్‌ను సోమవారం కిందకు దించారు. దానిలో సుమారు 20 మిలియన్ కెనడియన్ డాలర్ల విలువైన బంగారం, ఇతర వస్తువులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ కంటైనర్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించే క్రమలో అదృశ్యం కావడం విశేషం. ఈ చోరీ వివరాలను పోలీసులు వెల్లడించారు. అయితే ఈ కంటైనర్ ఎక్కడ నుంచి వచ్చిందో, ఎవరు రవాణా చేశారో వంటి వివరాలేవీ వెల్లడించలేదు. ఘటన జరిగి మూడు రోజులు గడచినా ఇప్పటి వరకు అనుమానితులను పేర్కొనలేదు. కెనడా ఎయిర్‌పోర్టులో ఇంత భారీ చోరీ జరగడం ఇదే తొలిసారి కాదు. 1952లో టొరంటో ఎయిర్‌పోర్టులో అప్పట్లోనే 2.15 లక్షల డాలర్లు విలువైన బంగారం అపహరణకు గురైంది. ఇప్పుడు దాని విలువ 23 లక్షల డాలర్లకు సమానం. ఈ కేసు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. అలాగే 1974లో అట్టావా విమానాశ్రయంలో సురక్షిత ప్రదేశంలో ఉంచిన బంగారాన్ని ఒక గార్డు తుపాకీతో బెదిరించ దొంగిలించాడు. దాని విలువ నేడు 4.6 మిలియన్ కెనడియన్ డాలర్లకు సమానం.



# కలరవపెడుతున్న కరోనా ఉప వేరియంట్లు

## ప్రపంచ దేశాల్లో 68.62 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.58 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 21:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కరోనా ఉప వేరియంట్లు ఉధృతి ఎక్కువగా ఉండటంతో ఆందోళన మరింతపెరిగింది. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.62కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.58 లక్షలమందిచనిపోయారు. మరో 39,535 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ప్రతి పదిలక్షలజనాభాలో 88,038 మందికి వైరస్‌సోకి వారిలో 880 మంది చనిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. రికవరీలు 65.87 కోట్లకుపైగా నమోదుకాగామరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.85 కోట్లమందికికరోనాసోకి 20.48 లక్షలమందిచనిపోయారు. మరో 6415 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.42 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.68 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.60 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.26 లక్షలమంది చనిపోయారు. మరో 6683 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.43 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.61 కోట్లకుపైగా కరోనా బాధితులు నమోదుకాగా వారిలో 15.43 లక్షలమందిచనిపోయారు.మరో 15,637 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 20.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమందివరకూ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.53 లక్షలమందిచనిపోయారు. మరో 10,163 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7.15 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,705 మంది చనిపోయారు.

# గుజరాత్ బిజెపి రాజకీయాల్లోకి మాయా కొడ్నాని

## నరోడాగామ్ కేసు నుంచి ఉపశమనంతో ఆమె మళ్లీ ఎంట్రీ

**అహ్మదాబాద్, ఏప్రిల్ 21:** గుజరాత్ నరోడాగామ్ నరమేధం కేసునుంచి విముక్తిపొందడంతో గుజరాత్ మాజీ మంత్రి మాయా కొడ్నాని రాజకీయ జీవితం పునఃప్రారంభానికి కసరత్తులు చేస్తున్నారు. బిజెపి మంత్రి మాయా కొడ్నాని ఇపుడు గుజరాత్ క్రియాశీలక రాజకీయాల్లోకి రావాలని యోచిస్తున్నారు. దశాబ్దం తర్వాత క్షీణించిన ఆమె రాజకీయ గ్రాఫ్‌ను పునరుద్ధరించుకునేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారు. వైద్యవృత్తిలో ఫిజిషియన్‌గా కొనసాగుతూ రాజకీయాల్లోకి వచ్చిన మాయా కొడ్నాని నరేంద్ర మోడీ మంత్రివర్గంలో మంత్రిగాపనిచేసారు. అంతే కాకుండా రాజకీయాల్లో రైజింగ్‌స్టార్‌గా నిలిచారు. 68 ఏళ్ల కొడ్నానిపై నమోదయిన నరోడాగామ్ నరమేధం కేసులో అభియోగాలను గుజరాత్‌కోర్టు కొట్టివేసింది. అంతకుముందు నరోడా పాటియా కేసులో కూడా ఈ బిజెపి మంత్రిపేరు నమోదు చేసినా తర్వాత ఆమెపేరును కొట్టివేసారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే కొడ్నాని బిజెపిలో క్రియాశీలకంగాపనిచేస్తుంటారు. ఆమెక్రియాశీలకంగా కొనసాగాలనుకుంటే పార్టీ అమెకు ఖచ్చితంగా ముఖ్యబాధ్యతలే అప్పగిస్తుందని బిజెపినేతలు చెపుతున్నారు. నరోడాగామ్, నరోడా పాటియా రెండు ప్రాంతాలు కూడా ఆమెప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గపరిధిలోనే ఉన్నాయి. 2022 డిసెంబరు అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే కొన్ని బిజెపి కార్యక్రమాల్లోకనిపించారు. టాప్ నాయకులతో కలిసి వేదికపై కూడా కనిపించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేస్తూనే ఆమెపై ఈ రెండుకేసులతో మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత గుజరాత్ హైకోర్టు ఆమెకు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను కూడా తిరస్కరించింది. దీనితో ఆమె సుప్రీంకోర్టు నియమించిన సిట్ టీమ్ ముందు లొంగిపోయారు. నరోడా పాటియా నరమేధం కేసులో 2012లో ఆమెకు యావజ్జీవఖైదు విధిస్తూప్రత్యేక కోర్టు తరీఉచెప్పింది. అహ్మదాబాద్ బిజెపి మహిళా మోర్చానుంచి ఆమె కెరీర్‌ప్రారంభించి మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా ఎన్నికయి ఆ తర్వాత మున్సిపల్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గాకూడా పనిచేసారు. వృత్తిపరంగా గైనకాలజిస్టు అయిన కొడ్నాని అహ్మదాబాద్‌లోని నరోడా నియోజకవర్గం నుంచి ఆమె 1998లో మొదటిసారి ఎన్నికయ్యారు. 74,500 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించారు. 2002 దాడుల కేసు తర్వాత ఆమె లక్ష ఓట్లకుపైగా మెజార్టీతో గెలిచారు. పార్టీ అహ్మదాబాద్‌యూనిట్ అధ్యక్షురాలిగా ఆమె 2003లో నియమితులయ్యారు. మూడోసారి నరోడానుంచి 2007లో పోటీచేసారు. ఆ ఎన్నికల్లో ఆమె 1.80 లక్షల ఓట్లతో గెలిచారు. మూడోసారి ఎన్నికయైన తర్వాతనే ఆమె మోడీ ప్రభుత్వంలో మంత్రిగా నియమితులయ్యారు. మహిళా శిశుసంక్షేమశాఖ, ఉన్నత విద్యాశాఖల మంత్రిగా పనిచేసారు. నరోడాగామ్, నరోడా పాటియా అల్లర్లకేసుల్లో ఆమె నిందితురాలిగా నమోదు కావడంతో సుప్రీం నియమించిన సిట్‌ముందు ఆమె లొంగిపోయారు. తర్వాత 2009లో ఆమె మంత్రిపదవికి రాజీనామాచేసారు. ఇపుడు ఆమెపై నమోదయిన కేసు కొట్టివేయడంతో ఆమె మళ్లీక్రియాశీల రాజకీయాల్లో ముమ్మరంగా పాల్గొనేందుకు కసరత్తులు చేస్తున్నారు.



# ఐఐటి మద్రాస్‌లో మహారాష్ట్ర విద్యార్థి ఆత్మహత్య

## యేడాదిలో నాలుగో ఆత్మహత్యకేసుగా నమోదు

**చెన్నై, ఏప్రిల్ 21:** మద్రాసు నగరంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మరో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. మహారాష్ట్రకు చెందిన విద్యార్థి కెమికల్ ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. పోలీసులు తొలుత ఈ విద్యార్థి మృతిని ఆత్మహత్యగా నమోదుచేసి తర్వాత సమగ్ర దర్యాప్తునిర్వహిస్తామని వెల్లడించారు. ఐఐటి మద్రాసులో ఈఏడాది వరుసగా నాలుగో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు అధికారులు చెపుతున్నారు. అంతకుముందు ఇదేనెలలో 32 ఏళ్ల పిహెచ్‌డి విద్యార్థి కూడా ఒకరు తన గదిలోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ఆ విద్యార్థి పశ్చిమబెంగాల్‌కు చెందినవాడుగా నిర్ధారించారు. అంతకుముందు ఇంజనీరింగ్ మూడోసంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యచేసుకున్నాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 20 ఏళ్ల యువకుడని వర్సిటీ అదికారులు తెలిపారు. అలాగే ఈ ఏడాది ఫిబ్రవరిలోకూడా మహారాష్ట్రకు చెందిన ఒక రీసెర్చి స్కాలర్ ఐఐటి మద్రాసు క్యాంపస్‌లోనే చదువుతూ ఆత్మహత్యచేసుకున్నాడు.



## పెన్షన్ కోసం వృద్ధురాలి అవస్థ

### స్పందించిన కేంద్ర మంత్రి సీతారామన్

**భువనేశ్వర్, ఏప్రిల్ 21:** ఒడిశాలో 70యేళ్ల వృద్ధురాలు సూర్య హరిజన్ పింఛన్ కోసం స్టిక్ చైర్‌ను ఆధారంగా చేసుకుని మైళ్ల కొద్దీ నడిచి వచ్చిన ఘటన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను కదిలించింది. దీనిపై ఆమె బ్యాంకు అధికారుల వివరణ కోరారు. మానవతా కోణంలో స్పందించాలని ఆదేశించారు. జారిగోన్‌లోని ఎస్‌బిఐ శాఖ నుంచి పింఛన్ తెచ్చుకునేందుకు ఆమె ఇంత కష్ట పడాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించిన విడియో సామాజిక మాధ్యమాల్లోకి చేరడంతో అది వైరల్‌గా మారింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విడియోని చూసి ట్విట్టర్‌లో స్పందించారు. దీన్ని చూసి మానవీయంగా స్పందించాలని ఆమె ఎస్‌బిఐ అధికారులను కోరారు. ఆమె నివసించే ప్రాంతంలో బ్యాంకు మిత్ర లేరా? అని ప్రశ్నించారు. మంత్రి ఆదేశాలతో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు ఆగమేఘాల మీద స్పందించారు. ీ ఎమేడమ్ మేము కూడా ఈ విడియోని చూసి అంతే బాధపడ్డాం. ఈ విడియోలోని శ్రీమతి సూర్య హరిజన్ ప్రతి నెల తన గ్రామంలోని సిఎస్‌పి పాయింట్ వద్ద వృద్ధాప్య పింఛన్ తీసుకునే వారు. వయసు పెద్దది కావడంతో ఆమె వేలిముద్రలు సిఎస్‌పి పాయింట్ డేటాతో సరిపోలడం లేదు. దీంతో ఆమె తన బంధువును వెంటబెట్టుకుని జారిగోన్‌లోని బ్రాంచ్‌ను సంప్రదించారు. బ్రాంచ్ మేనేజర్ వెంటనే ఆమె ఖాతా నుంచి డెబిట్ చేసి ఆమెకు చెల్లింపులు చేశారు. ఇకనుంచి ఇంటివద్దేపింఛన్ ఇస్తామన్నారు.


# పొరపాటున సొంత నగరంపైనే భారీ బాంబును జారవిడిచిన రష్యా సైన్యం

**మాస్కో, ఏప్రిల్ 21:** ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా..తాజాగా సొంత నగరంపైనే ఓ శక్తివంతమైన బాంబును పొరపాటున జారవిడిచింది. 4 లక్షల జనాభా ఉన్న బెల్గొరాడ్ అనే నగరంపై ఈ బాంబు జారి పడింది. సుఖోయ్ యుద్ధ విమానం నుంచి జారిపడిన బాంబు పేలడంతో..ఆ నగరంలోని ఓ కూడలి వద్ద దాదాపు 40 మీటర్ల వ్యాసంతో పెద్ద గొయ్యి పడింది. పేలుడు ధాటికి పలు భవనాలు దెబ్బతిన్నాయి. పలు వాహనాలు ఎగిరిపడ్డాయి. ఓ కారు ఎగిరి సమీపంలోని ఓ ఇంటి పైకప్పు మీద పడినట్లు రష్యా వార్తా సంస్థ ఆర్‌ఐఎ వెల్లడించింది. గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు స్థానికులకు గాయాలైనట్లు ఆ నగర మేయర్ వాలెంటిన్ దెమిదోవ్ వెల్లడించారు. ఘటన జరిగిన నగరం ఉక్రెయిన్ సరిహద్దుకు 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఉక్రెయిన్‌పై యుద్ధానికి తాజాగా రష్యా సైన్యానికి సుఖోయ్ 34 రకం యుద్ధ విమానాలను అందించారు. విభిన్న ఆయుధాలను మోసుకువెళ్లగల సామర్థ్యం ఈ విమానాలకు ఉంది. తాజా ఘటనలో ఏ రకమైన బాంబు జారి పడిందన్నది రష్యా రక్షణశాఖ వెల్లడించలేదు. ప్రమాదం జరిగిన బెల్గొరాడ్ నగరంలోనే రష్యా ఆయుధ కేంద్రం కూడా ఉంది.



# ప్రముఖులకు షాకిచ్చిన ట్విట్టర్ - బ్లూ టిక్ తొలగింపు

**వాషింగ్టన్, ఏప్రిల్ 21:** ట్విట్టర్ పలువురు ప్రముఖులకు షాకిచ్చింది. కొందరి రాజకీయ ప్రముఖుల ఖాతాల ట్విట్టర్ బ్లూ టిక్ తొలగించింది. బ్లూ టిక్ కోల్పోయిన వారిలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. ట్విట్టర్ బ్లూ టిక్ సబ్‌స్క్రిప్షన్ చేసుకోవాలంటే, వెబ్‌లో అయితే నెలకు రూ.650, మొబైల్ యాప్‌లో అయితే రూ.900 చెల్లించాలి. భారతీయ జనతా పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీల అధికారిక ట్విట్టర్ హ్యాండిల్స్ కూడా వారి ధృవీకరణ బ్యాడ్జ్‌లను కోల్పోయాయి. ట్విట్టర్‌ను ఎలాన్ మస్క్ స్వాధీనం చేసుకున్నప్పటి నుంచి చాలా మార్పులు తీసుకొచ్చాడు. ఇంతకుముందు బ్లూ టిక్‌లు ఉన్నతస్థాయి వ్యక్తులు, పాత్రికేయులు, కార్యనిర్వాహకులు, రాజకీయ నాయకులు, సంస్థలకు వారి గుర్తింపులను ధృవీకరించిన తర్వాత ఇచ్చేవారు. ఇప్పుడు డబ్బులు పే చేస్తే బ్లూ టిక్ ఇచ్చేస్తున్నారు. బ్లూ టిక్ కోల్పోయిన వారిలో పోప్ ఫ్రాన్సిస్, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మైక్రోసాఫ్ట్ కార్ప్ కోఫౌండర్ బిల్ గేట్స్ ఉన్నారు. ట్విట్టర్ బ్లూ టిక్‌లను కోల్పోయిన వారిలో బాలీవుడ్ తారలు షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, దీపికా పదుకొనే, అమితాబ్ బచ్చన్, అలియా భట్ కూడా ఉన్నారు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ ట్విట్టర్ ఖాతా ధృవీకరించింది. పేటిఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ, ఆపిల్ సిఇఒ టిమ్‌కుక్ సబ్‌స్క్రిప్షన్ కోసం డబ్బు చెల్లించారు. దీంతో వారి బ్లూ టిక్ కొనసాగుతోంది. సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, కంపెనీలు, బ్రాండ్‌లు, వార్తా సంస్థలు మరియు ఇతర ప్రజా ప్రయోజనాల ఖాతాలు నిజమైనవని గుర్తించడానికి కంపెనీ 2009లో బ్లూ టిక్ మార్క్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ధృవీకరణ కోసం కంపెనీ ఇంతకుముందు ఎలాంటి డబ్బులు వసూలు చేయలేదు. ఎలాన్ మస్క్ ట్విట్టర్ సొంతం చేసుకున్న తర్వాత బ్లూ టిక్, గోల్డ్ టిక్, గ్రే టిక్ తీసుకొన్నారు. ప్రభుత్వ సంబంధిత ఖాతాల కోసం గ్రే టిక్ వెరిఫికేషన్ కేటాయిస్తున్నారు. కంపెనీలకు గోల్డెన్ టిక్ మార్క్‌ను ఇస్తున్నారు. మొదటగా టిక్ మార్కులను యుఎస్, కెనడా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, యుకెలలో సబ్‌స్క్రిప్షన్ అందుబాటులోకి తీసుకొచ్చారు. తాజాగా అంతట ప్రవేశపెట్టారు.




## ఒక్కరోజులో కరోనా కేసులు 11,683, మృతులు 19

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,69,684

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 11,683కేసులు నమోదయ్యాయి. మృతి 19 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,69,684కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,72,256మంది కోలుకోగా 66,170మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,258కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,59,506కి చేరగా,80,04,835మంది వరకు కోలుకున్నారు.1,48,492మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,78,140కి చేరింది.అందులో 67,87,656మంది కోలుకున్నారు.

## కర్ణాటక మాజీ డిప్యూటి సిఎంకు ప్రధాని మోడీ ఫోన్



**బెంగళూరు, ఏప్రిల్ 21:** కర్ణాటక ఎన్నికల రాజకీయాలనుంచి నిష్క్రమించిన బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ ఉపముఖ్యమంత్రి కెఎ ఈశ్వరప్పతో ప్రధానిమోడీ ఫోన్‌లో మాట్లాడారు. పార్టీనిర్ణయానికి బద్దుడనయి ఉంటానని అందువల్లనే తాను క్రియాశీల రాజకీయాలనుంచి నిష్క్రమిస్తానని, పార్టీపరంగాపనిచేస్తానని ఈశ్వరప్ప వెల్లడించారు. ఐదుసార్లు శివమొగ్గనియోజకవర్గంనుంచి పోటీచేసి భారీ మెజార్టీతో గెలిచిన ఈశ్వరప్పకు టికెట్ కేటాయించకపోవడంపై ఆయన తీవ్ర నిరాశకు గురయి రాజీనామాచేసారు. దీనితో ఆయన స్థానంలో పార్టీకి చెన్నబసప్పకు టికెట్‌కేటాయించింది. ప్రధానిమోడీ ఫోన్‌లో ఈశ్వరప్ప ఆరోగ్యంపై వాకబుచేస్తూ మీరు తీసుకున్న నిర్ణయం భావితరానికి స్ఫూర్తినిస్తుందనిపార్టీ నిర్ణయాన్ని గౌరవించిన గొప్పనేతగా నిలిచారన్నారు. కర్ణాటక తన తదుపరి పర్యటనలో తప్పకుండా మిమ్మల్ని కలుసుకుంటానని మోడీ చెప్పారు. మీనిర్ణయం నన్ను ప్రభావితుడిని చేసిందని అందువల్లనే నేను మీకు ఫోన్‌చేసానని చెప్పడంతో ఈశ్వరప్ప చలించిపోయారు. తప్పకుండా పార్టీ విజయానికి పనిచేస్తానని, శివమొగ్గలో పార్టీ అభ్యర్థి విజయానికి శక్తివంచనలేకుండా కృషిచేస్తానంటూ ప్రధాని మోడీకి వివరించారు. పార్టీ ఏబాధ్యతలను అప్పగించినా శిరసు వంచి పనిచేస్తానని ప్రధానిమోడీకి శివమొగ్గ మాజీ ఎమ్మెల్యే మాజీ డిప్యూటిసిఎం స్పష్టంచేసారు. కర్ణాటకలో వచ్చేనెల పదవ తేదీ జరిగే అసెంబ్లీఎన్నికలకు సంబంధించి పలువురు ముఖ్య నేతలకు టికెట్లు నిరాకరించడంతో వారంతా తిరుగుబాటుకు దిగిన సంగతి తెలిసిందే.

## సోనియా బంధువు ఆస్తులు కూడా లాగేసుకున్న అతిక్ అహ్మాద్



**లక్నో, ఏప్రిల్ 21:** గ్యాంగ్‌స్టర్, రాజకీయ నేతగా ఎదిగిన అతిక్ అహ్మద్ పేరుమోసిన వ్యక్తుల ఆస్తులపై కన్నేస్తే చాలు ఆక్రమించుకున్నట్లు విచారణలో తేలింది.కండబలం అధికార ఉపయోగించుకని అక్రమంగా భూములు లాగేసుకున్నట్లు అధికారులు చెపుతున్నారు. యుపిఎ అధికారంలో ఉన్న కాలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ బంధువు ఆస్తులు కూడా ఆతిక్ లాగేసుకున్నాడు. సోనియా మామ ఫిరోజ్‌గాంధీ బంధువులు ప్రయాగరాజ్‌లో ఎక్కువ మంది ఉన్నారు. వీరాగాంధీ అనే మహిళ కూడా ఫిరోజ్‌ఖాన్ బంధువే. ఆమెకు ప్రయాగరాజ్‌లోని సివిల్‌లైన్స్ ప్రాంతంలో ఒక ఇల్లు ఉంది. 2007లో ఆతిక్ ఆక్రమించాడు. సమాజ్‌వాది యుపిలో అధికారంలో ఉండగా ఆతిక్ పార్టీ తరపున ఫుల్‌పూర్‌నుంచి ఎంపిగా ఉన్నాడు. అధికారం కండబలంతో వీరాగాంధీ ఆస్తిని ఆక్రమించి ఇంటికి తాళం వేసాడు. వీరాగాంధీ ఎవరిని కలిసినా ఫలితం లేకపోయింది. దీనితో ఆమె సోనియా సాయంకోరారు. దీనితో ఆతిక్ వెనక్కి తగ్గాడు. వీరాగాంధీకి ఆ ఇంటి తాళం చెవి తిరిగి ఇచ్చాడు. ఆస్తానాకుటుంబనుంచి కొంతభూమిని ఆతిక్ కొనుగోలుచేసాడు. ఆసమయంలోనే వీరాగాంధీ ఆస్తులగురించి తెలిసిందే. బలప్రయోగంతో ఇంటిని సొంతంచేసుకునితాళం వేసాడు. పోలీసులను ఆశ్రయించినా ఫలితం లేకపోవడంతో చివరి వంతుగా సోనియాను ఆశ్రయించారు. అప్పటియుపి అధ్యక్షురాలు రీటా బహుగణకు ఫోన్‌చేయడంతో ఆమె వెంటనే జిల్లాయంత్రాంగాన్ని సంప్రదించి చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు. దీనితో ఆమె సమస్య పరిష్కారం అయింది. వీరాగాంధీకూడా కేసునమోదుచేయలేదు.



## స్పేస్‌ఎక్స్ స్టార్‌షిప్ ప్రయోగం విఫలం

### ఈ ప్రయోగం నుంచి పాఠాలు నేర్చుకున్నామన్న ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, ఏప్రిల్ 21:** ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్పేస్ ఎక్స్ సంస్థ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద రాకెట్ స్టార్‌షిప్ ప్రయోగం విఫలమైంది. గురువారం అమెరికా దక్షిణ టెక్సాస్‌లోని బోకాచికా తీరం నుంచి నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లిన ఈ భారీ రాకెట్..కొద్ది సేపటికే పేలిపోయింది. కేవలం 4 నిమిషాలలోనే గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో కూలిపోయింది. 120 మీటర్ల పొడవున్న ఈ స్టార్‌షిప్‌లో 33 ఇంజిన్లు ఉంటాయి. ప్రపంచంలోకెల్లా అతిపెద్ద రాకెట్‌గా ఇది పేరుగాంచింది. గురువారం ఈ రాకెట్‌ను భూ ఉపరితలం నుంచి ప్రయోగించారు.

# సూడాన్‌లో భారత పౌరుల భద్రతపై - ప్రధాని ఉన్నతస్థాయి సమీక్ష

## తరలింపునకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచన



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** సూడాన్‌లో సైన్యానికీ..పారామిలిటరీ దళమైన ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్(ఆర్‌ఎస్‌ఎఫ్)కు మధ్య జరుగుతున్న సాయుధ పోరులో ఇప్పటికే దాదాపు 300మంది చనిపోయారు. మృతుల్లో ఓ భారతీయుడు కూడా ఉన్నారు. ఇరు పక్షాల మధ్య రాజీకి ప్రయత్నాలు జరుగుతున్నా ఓ కొలిక్కి రాలేదు. దాంతో, అక్కడున్న భారతీయుల భద్రతపై ప్రధాని మోడీ ఉన్నతస్థాయి సమీక్ష జరిపారు. వర్చువల్‌గా జరిగిన ఈ సమావేశంలో విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్, ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతోపాటు రక్షణశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సూడాన్‌లో మొత్తం 4వేలమంది భారతీయులుండగా..వారిలో 1500మంది అక్కడే స్థిరపడినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను యుద్ధ ప్రాతిపదికన తరలించే ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు ప్రధాని ప్రతిపాదించారు. అక్కడి పరిస్థితులను ఎప్పటికపుడు గమనించాలని ప్రధాని సూచించారు. ీ సూడాన్‌లో పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయి. భారతీయుల రక్షణ, వారి భద్రతపై దృష్టి సారించాం. అక్కడి నుంచి వారిని తరలించే సాధ్యాసాధ్యాలపై ఆలోచిస్తున్నాం అని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. మరోవైపు ఇదే అంశంపై న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్‌తోనూ జైశంకర్ భేటీ అయ్యారు.కాల్పుల విరమణకు దౌత్యాన్ని కొనసాగించాలన్నారు.

# తెలంగాణ ఆవిర్భావానికి మూలకారకుడు అంబేద్కర్

- ఎస్సీ అభివృద్ధి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్
- జగ్జీవన్‌రామ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ అభినందన సభ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** తెలంగాణ రాజధాని నగరం హైదరాబాద్ నడిబొడ్డులో అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ముఖ్యకారణం తెలంగాణ రాష్ట్రమేర్పడడానికి ప్రధాన కారకుడు అంబేద్కర్ అని, అదే రాజ్యాంగంలో ఆయన పొందుపరిచిన ఆర్టికల్ 3 అని, తద్వారానే రాష్ట్రం సాకారమైందని ఎస్సీ అభివృద్ధి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. జగ్జీవన్‌రామ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఛైర్మన్ కొమ్ముల నరేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్రభారతిలో కొమ్ముల నరేందర్ సభాధ్యక్షతన ఏర్పాటు చేసిన డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం నిర్మాణ కృతజ్ఞత సభకు ముఖ్యఅతిథిగా వచ్చిన మంత్రి కొప్పుల ఈశ్వర్.. అలాంటి తెలంగాణ రాష్ట్రం నుండే ఆయనకు అత్యంత గొప్ప గౌరవాన్ని, ఆయన సందేశాన్ని ఇవ్వాలని అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ప్రతీఒక్కరూ అబ్బురపడేలా, యావత్ దేశానికే సందేశాత్మకంగా 125 అడుగులపై ఈ నిర్ణయం తీసుకోవడం, విగ్రహం నిర్మించడం జరిగిందన్నారు. అంబేద్కర్‌కు ఇంతటి గొప్పగౌరవం ముఖ్యమంత్రి కెసిఆర్ ద్వారా ఇవ్వడం ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి కృతజ్ఞతగా మే 13న హైదరాబాద్ నగ రంలో పెద్దఎత్తున అభినందన సభ నిర్వ హించడం జరుగుతుందని కొప్పుల ఈశ్వర్ ప్రకటించారు. సీనియర్ పార్లమెంటు సభ్యుడు మందా జగన్నాథం మాట్లా డుతూ కెసిఆర్ వజ్రసంకల్పంతో, ధృడచిత్తంతో నగ రం నడిబొడ్డున చరిత్రలో నిలిచిపోయేటట్లు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, నూతన సచివాలయ భవనానికి ఆయన పేరు పెట్టడం హర్షదాయకమన్నారు.

రావెల కిషోర్‌బాబు మాట్లాడుతూ కెసిఆర్ రాజధాని నగర నడిబొడ్డులో 125 అడుగుల అంబేద్కర్ విగ్ర హాన్ని స్థాపించి అంబేద్కర్ కేవలం దళితుల నాయకుడే కాదు, రాజ్యాంగం నిర్మాణకర్తనే కాదు, ప్రపంచమానవుడు, విశ్వనరుడు ఎక్కడైతే అసమా నతలు, పేదరికం అణచివేత, అత్యాచారాలు జరుగుతున్నాయో ఆ దేశాలన్నింటికీ కూడా ఒక దశా దిశ నిర్దేశంతో కూడిన బలమైన సందేశాన్ని ఈ దేశానికి ప్రపంచానికి ఇచ్చారని, సమసమాజ స్థాపనకు నాంది పలికారని కొనియాడారు. డా. తోట చంద్రశేఖర్ ప్రసంగిస్తూ జరిగిందని స్పష్టంచేసి కెసిఆర్‌ను ఎంతగానో అభినందించారు. అంబేద్కర్ ఆలోచనా విధానాల్ని తు.చ తప్పకుండా అమలుచేస్తున్నారని, ఆర్థికంగా ఎదిగేందుకు దళితబంధు వంటి పథకాలను అమలు చేస్తున్నారని దళితుల్లో సమూలమైన మార్పుకు సాకారం చుట్టడం జరిగిందన్నారు.



మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను సత్కరిస్తున్న నరేంద్ర, జగన్నాథం, చంద్రశేఖర్, కిషోర్‌బాబు, సాయిచంద్ తదితరులు

ప్రపంచంలో అత్యంత ఖ్యాతిచెందిన వ్యక్తిగా, ఎక్కువ విగ్రహాలున్న వ్యక్తి బాబాసాహెబ్ భీమ్‌రావు అంబేద్కర్ ఒక్కరేనన్నారు. అంబేద్కర్ ఎంతో చాకచక్యంగా తన అనుభవాలను రంగరించి, ముఖ్యంగా బడుగు, బలహీన ప్రజల అట్టడుగువారిని, వారి అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగ రూపకల్పన చేశారని, ఆ ఫలాలే నేడు మనమంతా అనుభవిస్తున్నామని గుర్తుచేశారు. అలాంటి అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని కెసిఆర్ ఏర్పాటు చేయడం శ్లాఘనీయమని, దక్షిణ భారతదేశం నుండి ప్రధానమంత్రిగా అర్హతవున్న వ్యక్తి పివి నరసింహారావు తర్వాత కెసిఆర్ ఒక్కరేనని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసరెడ్డి, సాయిచంద్, రామమూర్తి, రాజ్యలక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి డిఇసెట్ దరఖాస్తుల స్వీకరణ

### మే 22 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరణ

### నోటిఫికేషన్‌ను జారీచేసిన డిసిసిసెట్ కన్వీనర్

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)లో ప్రవేశాల కోసం నిర్వహించే డిఇఇసెట్ -2023కి సంబంధించిన దరఖాస్తులను శనివారం నుంచి స్వీకరించనున్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో మే 22 వరకు స్వీకరించనున్నట్టు డిఇఇసెట్-2023 కన్వీనర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు డిఇఇసెట్ అధికారిక వెబ్‌సైట్‌లో పూర్తి సమాచారాన్ని చూసి అభ్యర్థులు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఐఈడీ), డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ) కోర్సుల్లో 2023-25 విద్యా సంవత్సరానికి గల ప్రవేశాల కోసం కోసం డీఈఈసెట్-2023ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అభ్య ర్థులకు పూర్తి సమాచారం శనివారం నుంచి అందుబాటులో ఉంటుందని.. అలాగే శనివారం నుంచే ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డైట్ కాలేజీల్లో ప్రవేశాలను చేపట్టనున్న విషయం తెలిసిందే. డిఇఇసెట్-2023కి సంబంధించి దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లోనే సమర్పించాలని కన్వీనర్ సూచించారు.

## నెట్, సెట్ అర్హులకు డిఎల్ పోస్టులకు అవకాశమివ్వాలి

### గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు కన్వీనర్‌కు ఎఐఎస్ఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూతనంగా నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)తోపాటు స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(సెట్) అర్హత సాధించిన వారికి గురుకుల డిగ్రీ పోస్టులకు అవకాశం కల్పించాలని అఖిల భారత విద్యార్థి



ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు కన్వీనర్ డాక్టర్ మల్లయ్య భట్టుకు ఏఐఎస్ఎఫ్ నాయకులు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, సహాయ కార్యదర్శి గ్యార నరేష్, నాయకులు ఉదయ్, రఘుతోపాటు అభ్యర్థులు వీరస్వామి, రాజేంద్ర తదితరులు శుక్రవారం రిక్రూట్‌మెంట్ బోర్డు కన్వీనర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కొత్తగా సెట్, నెట్ అర్హత సాధించిన వారికి గురుకుల డిగ్రీ లెక్చరర్ పోస్టులకు అవకాశం కల్పించాలని కోరారు. గురుకుల నోటిఫికేషన్ రాకముందే అభ్యర్థులు నెట్, సెట్ పరీక్షలను రాశారని గుర్తు చేశారు. అందుకు సంబంధించిన ఫలితాలు కూడా గురుకుల నోటిఫికేషన్ కంటే ముందే వచ్చాయని ఏఐఎస్ఎఫ్ నాయకులు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో గురుకుల డిగ్రీ లెక్చరర్ పోస్టులకు వారికి కూడా అవకాశం కల్పించాలని కోరినట్టు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తెలిపారు.

## 88 మంది జలమండలి ఉద్యోగులకు పదోన్నతి

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** జలమండలిలో వివిధ విభాగాల్లో జనరల్ పర్పస్ ఎంప్లాయిస్‌గ పనిచేస్తున్న 88 మంది ఉద్యోగులకు పదోన్నతి లభించింది. వారి విద్యార్హతలను బట్టి 58 మందికి ఎస్పీఈలుగా, 25 మందికి ఎస్పీఈలుగా, ముగ్గురికి పి అండ్ ఏ ఆఫీసర్లుగా, మరో ఇద్దరికి ఎఫ్ అండ్ ఏలుగా పదోన్నతి కల్పించారు. శుక్రవారం గోషామహల్‌లోని జలమండలిలో జరిగిన కార్యక్రమంలో సిజిఎం వినోద్ భార్గవ, యూనియన్ అధ్యక్షులు రాంబాబు యాదవ్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎండి దానకిషోర్‌కు, బోర్డు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిజిఎం అసద్ నాయక్, వాటర్ వర్క్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రసిడెంట్లు అక్తర్, లక్ష్మినారాయణ, జనరల్ సెక్రటరీ జయరాజ్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపచేయాలి

### మంత్రి ఎర్రబెల్లిని కలిసిన ఎపిఒల సంఘం ప్రతినిధులు

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** ఉపాధి హామి ఉద్యోగులను పే స్కేల్ అమలు చేయాలని కోరుతూ, ఉపాధి హామి పథకంలో పనిచేస్తున్న ఏపిఓల సంఘం ప్రతినిధులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుని మంత్రుల నివాసంలో కలిసారు. ఉపాధి హామి పథకం మొదలైన నాటి నుంచి పనిచేస్తున్న ఉద్యోగులు చాలాచాలని వేతనాలతో పనిచేస్తున్నారని మంత్రికి వివరించారు. దేశంలోనే మన రాష్ట్రం ఉపాధి హామిలో నెంబర్‌వన్‌గా నిలవడంలో ఉపాధి హామి ఉద్యోగుల పనితనం, ప్రతిభ కూడా కారణం అన్నారు. వాళ్ల పనికి తగిన విధంగా వేతనాలు అందాలంటే, వాళ్లకు పే స్కేల్ అమలు చేయాలని, ఇందుకు తగిన విధంగా ఆలోచించి సిఎం కెసిఆర్‌ను ఒప్పించాలని కోరారు. ఈ విషయంలో మంత్రి స్పందిస్తూ సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకుని వెళుతానని తెలిపారు.

## పాలీసెట్ దరఖాస్తుకు గడువు ఈ నెల 24

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో పాలిటెక్నిక్ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించే పాలీసెట్-2023కి దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచారు. ఈ నెల 24 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు సాంకేతిక విద్యామండలి కార్యదర్శి శ్రీనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పరీక్షలు రాసిన వారు, ఇప్పటికే ఎస్ఎస్‌సీ పాసైన వారు కూడా అర్హులని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 80వేల మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు.

## సింగరేణి ప్రైవేటీకరణపై చర్చకు రండి

### సిఎం కెసిఆర్‌కు సవాల్ విసిరిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** కేంద్రం సింగరేణిని ప్రైవేటీకరణ చేస్తుందని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, ఇది శుద్ధ అబద్ధం అని, ఈ విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ రామగుండంలో సింగరేణిని ప్రైవేటు చేయమని చాలా స్పష్టంగా చెప్పారని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కేంద్రం మీద, బిజెపి మీద కెసిఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలు విషం కక్కుతున్నాన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారం రూ.6300 కోట్లు ఇచ్చి పునరుద్ధరణ చేసింది కేంద్రమే అన్నది మరిచిపోవద్దన్నారు. సింగరేణిలో కేంద్రానికి 49శాతం వాటా ఉన్నా కూడా ఏ రోజు విధివిధానాలలో, పాలసీలలో ఎక్కడ కూడా ఇన్వాల్ కావడం లేదన్నారు. మా రోల్ లేనప్పుడు ప్రైవేటుపరం చేస్తాం అంటే ప్రభుత్వం సమాధానం లేదన్నారు. మళ్లీ కెసిఆర్‌కి సవాలు విసురుతున్నా.. సింగరేణి మీద చర్చకు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. ఆర్‌టిపిఏ యాక్ట్ కమిటీ సున్నా, సమాచారం ఇవ్వడం లేదని, అది అలంకార సంస్థ మారిందన్నారు. సింగరేణి ఒక నోట్ విడుదల చేసిందన్నారు. ఏదైనా సమాచారం కావాలంటే సంప్రదించండి అని పెట్టారు, కానీ ఏ ఒక్కరూ సమాచారం ఇవ్వరన్నారు. యుపిఏ ప్రభుత్వం ఉన్న నాడు ఇబ్బడిగా మైన్స్ కేటాయిస్తే సుప్రింకోర్టు 215 మైన్స్‌ను రద్దు చేసిందన్నారు. ఈ చట్టం ప్రకారం అలకేషన్, రిజర్వేషన్, ఆక్షన్ పద్ధతిలో మైన్స్ కేటాయించబడుతున్నాయన్నారు. ఈ చట్టం ద్వారానే తెలంగాణకు కూడా మూడు గనులు కేటాయించారన్నారు. మన రాష్ట్రంలో ఉన్న నాలుగు మైన్స్ కేకే 6, శ్రవణపల్లి కెఓసి 3, సత్తుపల్లి మైన్స్ కోసం 2019లోపు సింగరేణి దరఖాస్తు చేసుకోలేదన్నారు. చేసుకుని ఉంటే కేంద్రం ఇచ్చేదన్నారు. సిఎం ఒకటి స్పష్టం చేయండి మీరు, కోల్ మైన్స్ సిస్టమ్ ప్రైవేటు పరం అనా? సింగరేణి ప్రైవేటేజైషన్, దీనికి అభ్యంతరం చెప్పాలన్నారు. అయితే బహిరంగ చర్చకు రావాలని, లేకపోతే మాట్లాడటం మానేయాలన్నారు.

తెలంగాణ వచ్చినప్పుడు సింగరేణిలో 63వేల మంది పర్మినెంట్ కార్మికులు ఉంటే ఇప్పుడు 43వేల మందికి పడిపోయారని, అప్పుడు కాంట్రాక్టు కార్మికులు 20వేల మంది ఉంటే ఇప్పుడు 30వేలు అయ్యాయన్నారు. అదే సమయంలో తెలంగాణ వచ్చినప్పుడు 51 ఎంటిల బొగ్గు తీస్తే ఇప్పుడు 64 ఎంటిల బొగ్గు తీస్తున్నారని, క్వాంటిటి పెరిగినప్పుడు కార్మికులు సంఖ్య పెరగాలి కదా? ఎందుకు తగ్గిందో కెసిఆర్ సమాధానం చెప్పాలన్నారు. మైనింగ్ మీద శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే డిస్కం బాండ్స్ ఎందుకు కొన్నారు? నష్టాల్లో ఉన్న పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ బాండ్స్ ఎందుకు కొన్నారు? వాటిని పెట్టుబడులుగా ఎందుకు



చూపిస్తున్నారన్నారు. వాసత్వం ఎమంటే కొన్న విద్యుత్‌కి డబ్బులు కట్టలేక రాష్ట్ర ప్రభుత్వం బాండ్స్ రూపంలో బాకీ చెల్లించినట్లు చూపించుకున్నారు? ఇది సింగరేణి మీద ప్రేమ అంటే అన్నారు. 20వేల కోట్ల బకాయిలు ఎందుకు చెల్లించడం లేదన్నారు. బొగ్గు, కరెంటు పైసలు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. వైజాగ్ ఎందుకు మన ఆర్‌టిసిని కాపాడాలన్నారు. ఆర్‌టిసి పేద పిల్లలకు తీసుకుపోయేది, లాభం కోసం కాదు, ప్రజా సేవ కోసం పెట్టిందన్నారు. తొమ్మిది వేల బస్సులు నాలుగు వేలు ఎందుకు అయ్యాయి. డొక్కు బస్సులతో ప్రజల ప్రాణాలు పోతున్నా, కళ్లప్పగించి చూస్తున్నారు, విశాఖ పట్నం దాక ఎందుకు ఆర్‌టిసి గురించి ఆలోచన చేయాలన్నారు.

పేదలకు ఇచ్చిన భూములను లాక్కొంటున్నారని, సింగరేణి ప్రైవేటు శుద్ధ అబద్ధం, కార్మికులకు శ్రేయస్సు మా లక్ష్యం అన్నారు. చౌకబారు ప్రచారాలు చేయొద్దన్నారు .కార్మికుల కళ్లలో మట్టి కొడుతుంది ఎవరో అర్ధంచేసుకోవాలని, ఓవర్‌యాక్షన్‌లో పాల్గొనకుండా ఎవరికి లాభం చేశారో చెప్పాలని, వీటన్నింటిపై నేనే ప్రభుత్వానికి ఉత్తరం రాస్తనని, కెసిఆర్‌కి నిజాయితీ లేదన్నారు. మునుగుడు ఎన్నికల్లో కాంగ్రెస్‌కి బిఆర్ఎస్ పార్టీ డబ్బులు పంపించిందన్నారు. రూ.25కోట్లు ఇచ్చారని ప్రజలు అనుకుంటున్నారని, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాణానికి బొమ్మ బొరుసు లాంటివని, ఎవరికి ఓటు వేసిన ఒకటే అన్నారు. డబ్బులు ఇస్తేనే ఓట్లు వేస్తా అనే స్థాయికి ప్రజాస్వామ్యాన్ని తీసుకుని వచ్చారన్నారు. ఈ సమావేశంలో పరకాల మాజీ ఎమ్మెల్యే బిక్షపతి, బిజెపి రాష్ట్ర నాయకులు వేణుగోపాల్, అశ్వద్దామరెడ్డి, పోరెడ్డి కిషోర్‌రెడ్డి, సుధాకరశర్మలు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌టిపి టి సేవ్ దీక్షకు హైకోర్టు అనుమతి

### న్యాయం బతికే ఉందనడానికి తీర్పు నిదర్శనం: షర్మిల

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** వైఎస్సార్‌టిపి ఆధ్వర్యంలో ఇందిపార్కు వద్ద అఖిలపక్షం తలపెట్టిన టి సేవ్ నిరాహార దీక్షకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఇందిరాపార్కు వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టే నిరాహార దీక్షకు షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది. నిరాహార దీక్షకు 500 మంది కంటే ఎక్కువ పాల్గొన వద్దని, దీక్షకు 48గంటల ముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించింది.

నిరుద్యోగ యువతకు మద్దతుగా నిర్వహించిన అఖిలపక్ష నిరాహార దీక్షకు అనుమతి మంజూరు చేసేలా పోలీసులకు ఆదేశాలు జారీ చేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిటిషన్ దాఖలు చేశారు. ఈనెల 17న నిర్వహించ తలపెట్టిన దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, పోలీసులు జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ షర్మిల పిటిషన్ దాఖలు చేయడంతో శుక్రవారం న్యాయస్థానం షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది.

**హైకోర్టు అనుమతి ఇవ్వడం శుభపరిణామం: వైఎస్ షర్మిల**

ఇందిరాపర్కు వద్ద తలపెట్టిన దీక్షకు హైకోర్టు అనుమతి ఇవ్వడం శుభపరిణాం అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. నియంత కెసిఆర్ పానలతో ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూసినా, ప్రశ్నించే వారిని బందీలు చేసినా, న్యాయం బతికే ఉంది అనడనికి హైకోర్టు తీర్పు ఒక నిదర్శనం అన్నారు. బిస్వాల్ కమిటీ సిఫార్సుల ప్రకారం ఖాళీగా ఉన్న 1.91 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసే వరకు నిరుద్యోగుల పక్షాన పోరాటం ఆపేది లేదన్నారు.

**మూతపడిన వందలాది ఫ్యాక్టరీలను తెరిపించాలి**

అనువుగాని చోట అధికులమనరాదు అనే సామెత కెసిఆర్‌కు సరిగ్గా సరిపోతుందని వైఎస్ షర్మిల అన్నారు. తినడానికి తిండి లేదు కానీ, సోకులకు లోటా అన్నట్లు విశాఖ ఉక్కు కొంటానని పది మంది రాష్ట్రపరువు తీశాడన్నారు. గొప్పలకు పోయి బొక్కబోర్ల పడ్డాడని అన్నారు. కపట ప్రేములు కురిపించి హెచ్చులకు పోయి నవ్వులపాలు అయ్యాడని, బిల్డప్ ఎక్కువ పని తక్కువ అనిపించుకున్నాడని అన్నారు. అయినా అడ్డం పొడుగు మాటలతో జనాలను ఫూల్స్ చేయడం దొరకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు.

దొర నీవు తెలంగాణ బిడ్డవే అయితే, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే నీకు ముఖ్యం అనుకుంటే గతంలో హామి ఇచ్చినట్లుగా బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ నిర్మించాలన్నారు. 100 రోజుల్లో నిజాం షుగర్స్ తెరిపిస్తా అంటూ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, మూతపడిన వందలాది ఫ్యాక్టరీలను తెరిపించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టు, రోడ్డున పడ్డ లక్షలాది కార్మికులను అందుకో, నీ నీచా రాజకీయాల కోసం ప్రతిసారి రాష్ట్ర పరువును పణంగా పెడితే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఒప్పంద అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

- మంత్రులకు ఇంటర్ విద్య పరిరక్షణ సమితి విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ ఉత్తర్వులను త్వరగా జారీ చేయాలని ఇంటర్ విద్య పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అదేవిధంగా రాష్ట్రంలోని రెగ్యులర్ జూనియర్ లెక్చరర్లకు.. ప్రిన్సిపాళ్లకు బదలీలను చేపట్టాలని కోరారు. ఈ మేరకు ఇంటర్ విద్య పరిరక్షణ సమితి నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి



శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి వినతిపత్రం అందజేస్తున్న ఇంటర్ విద్య పరిరక్షణ సమితి నాయకులు

వినతిపత్రం సమర్పించినట్టు తెలి పారు. ఇంటర్‌విద్య పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ మాచర్ల రామకృష్ణ గౌడ్, సమన్వయకర్త మైలారం జంగయ్య, రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రులు, ఎమ్మెల్సీని కలిసి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. యేళ్ల తరపడి పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో బోధించే కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమ బద్ధీకరణ అంశాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా క్రమబద్ధీకరణ ఉత్తర్వులు వచ్చేటట్టు చూడాలని మంత్రులకు విజ్ఞప్తి చేసినట్టు నాయకులు తెలిపారు. గత 5 సంవత్స రాలుగా రెగ్యులర్ అధ్యాపకులతోపాటు ప్రిన్సిపాళ్లకు బదలీలు లేకపోవడంతో చాలా ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా బదలీల ప్రక్రియ జరిగేట్టు చూడాలని కోరారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలు, ఇంటర్ వ్యవస్థలో జరగుతున్న పరిణామాలను ఇంటర్ విద్య పరిరక్షణ సమితి నాయకులు మంత్రులకు వివరిం చినట్టు విశ్వసనీయంగా తెలిసింది. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

## ఎరుకల నాంచారమ్మ జాతర వాల్ పోస్టర్

### ఆవిష్కరించిన గిరిజన శాఖ మంత్రి సత్యవతిరాథోడ్

**ములుగు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మంత్రి క్యాంప్ కార్యాలయంలో స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా శుక్రవారం ఎరుకల నాంచారమ్మ జాతర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. మే 5న ములుగు జిల్లా రామంజపురంలో జరగబోయే 800 సంవత్సరాల క్రితం కాకతీయ రాజులు నిర్మించిన ఎరుకల నాంచారమ్మ గిరిజన జాతర కోసం మంత్రిని కమిటీ సభ్యులు ఆహ్వానించారు. నాంచారమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం రోడ్డు ఏర్పాటు చేయాలని, మంచినీటి సౌకర్యం, భోజనవసతి కల్పించాలని కోరారు. స్పందించిన మంత్రి వెంటనే ములుగు జిల్లా కలెక్టర్‌కు ఫోన్‌లో జాతర సందర్భంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రామచందర్ నాయక్, జిసిసి చైర్మన్ వాల్య నాయక్, ప్రొఫెసర్ రమణనాయక్, తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతిరి రాజశేఖర్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు సమ్మ య్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్, జిల్లా నాయకులు లోకిని రవీందర్, హనుమకొండ జిల్లా యూత్ అధ్యక్షులు బిజిలి ప్రశాంత్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లోకిని పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



కస్టమ్ అధికారులు స్వాధీనం చేసుకున్న బంగారం

## ఇద్దరు ప్రయాణికుల వద్ద అరకిలో బంగారం స్వాధీనం

**శంషాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం తెల్లవారుజామున ఇద్దరు ప్రయాణికుల వద్ద దాదాపు అరకిలో బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్‌లోని జెడ్డా నుండి వేరు వేరుగా వచ్చిన ఇద్దరు స్నేహితుల వద్ద ఈ బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున దుబాయ్‌లోని జెడ్డా నుండి వచ్చిన విమానంలో ఇద్దరు ప్రయాణికులు అనుమానాస్పదంగా కనిపించడంతో కస్టమ్స్ అధికారులు వారిని క్షణ్ణంగా పరిశీలించారు. ఓ వ్యక్తి తాను ధరించిన షూలో బంగారాన్ని దాచి తీసుకొని వచ్చాడు. దీనిని పసిగట్టిన కస్టం అధికారులు నిందితుడి వద్ద రూ. 15లక్షల విలువైన 250 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మరో విమానంలో వచ్చిన ఓ నిందితుడు చేతికి వేసుకునే రిస్ట్ బ్రాండ్స్‌కు బంగారాన్ని అమర్చుకొని తెచ్చినట్లు కస్టమ్ అధికారులకు చెప్పాడు. అతని వద్ద 230 గ్రాముల బంగారాన్ని కస్టం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ 13లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు.

## 'బిసి బంధు'తో ప్రతి కుటుంబానికి రూ. 10 లక్షలు ఇవ్వాలి



మంత్రి కార్యాలయం ముందు విద్యార్థులతో కలిసి ధర్నా చేస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

- బిసి సంక్షేమ శాఖ మంత్రి కార్యాలయం ముట్టడిలో ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్,ఏప్రిల్ 21,ప్రభాతవార్త:** బిసి బంధు ప్రవేశపెట్టి ప్రతి బిసికుటుంబానికి 10లక్షల రూపాయలు మంజూరు చేయాలని అలాగే పెరిగిన ధరల ప్రకారం స్కాలర్‌షిప్‌లు మెస్‌ఛార్జీలు పెంచాలని బిసి సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఖైరతాబాద్‌లోని బిసి సంక్షేమశాఖమంత్రి కార్యాలయం ముందు బిసి విద్యార్థి సంఘం కన్వీనర్ వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. దీనికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై బిసి బంధు వెంటనే ప్రకటించాలి..పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్‌ఛార్జీలు పెంచాలంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి ఉద్యమాలను పెద్దఎత్తున నిర్వహించగా గతేడాది సిఎం కెసిఆర్ బిసి బంధు పథకం పెడతామని ప్రకటించారని కానీ ఇప్పటి వరకు దాన్ని అమలు చేయలేదన్నారు. ఇచ్చిన వాగ్దానం ప్రకారం బిసిబంధు పథకం వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే బిసి కార్పొరేషన్ ,ఎంబిసి కార్పొరేషన్ 12బిసికుల ఫెడరేషన్లు నామమాత్రంగా ఉత్సవ విగ్రహాల వలే తయారయ్యాయని ఇందులోని సిబ్బందికి పనిలేకుండా పోయిందన్నారు. కావున బిసి ఫెడరేషన్లకు బడ్జెట్‌ను విడుదల చేసిన సబ్సిడీ రుణాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా 6ఏళ్లక్రితం అనాటి ధరల ప్రకారం నిర్ణయించిన మెస్ ఛార్జీలు స్కాలర్‌షిప్‌లు నేటికి కొనసాగిస్తున్నారని ఇటీవల ప్రభుత్వం 25శాతం మెస్‌ఛార్జీలు పెంచుతున్నట్లు 40రోజుల క్రితమే ప్రకటించినప్పటికీ ఇంత వరకు జీవో ఇవ్వలేదన్నారు. కావున బిసిసంక్షేమశాఖ మంత్రి,సిఎం కెసిఆర్ స్పందించిన వెంటనే మెస్‌ఛార్జీలను విడుదల చేయలన్నారు. ఈముట్టడిలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీలం వెంకటేష్, కిశోర్, హరీష్, సుధాకర్, భూమన్నయాదవ్, మణికంత, మోడి రాందేవ్, భాస్కర్ ప్రజాపతి, నాని ముదిరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు సిఎం కెసిఆర్ రంజాన్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 21:** ముస్లిం సహోదరులకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ, సహోదరత్వం,దైవభక్తి,ఆధ్యాత్మిక చింతన స్ఫూర్తితో, 'ఈద్ ఉల్ ఫితర్' పర్వదిన వేడుకలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులందరితో కలిసి సంతోషంగా జరుపుకోవాలని సిఎం కోరుకున్నారు. అల్లా దీవెనలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసి మెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా భగవంతుని ఆశీర్వాదాలు అందాలని సిఎం కెసిఆర్ ప్రార్థించారు.

గంగా జమున సంస్కృతికి తెలంగాణ నేల ఆలవాలమని, లౌకికవాదాన్ని, మత సామరస్యాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటిలాగే కట్టుబడి ఉందని సిఎం కెసిఆర్ పునరుద్ఘాటించారు. విద్య, ఉపాధితో పాటు పలు రంగాల్లో ఆసరానందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు భరోసాగా నిలిచిందన్నారు. వారి జీవితాల్లో గుణాత్మక మార్పు కోసం అమలు చేస్తున్న పలు పథకాలు ఫలితాలనిస్తున్నాయని తెలిపారు. స్వయం పాలనలో గడిచిన తొమ్మిదేండ్ల కాలంలో మైనారిటీ సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.13వేల కోట్లు కేటాయించి ఖర్చు చేస్తున్నదని సిఎం కెసిఆర్ వివరించారు. మైనారిటీల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పలు పథకాలు, ప్రగతి కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, వారి అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ నిరంతర కృషి కొనసాగుతూనే ఉంటుందని సిఎం కెసిఆర్ తెలిపారు. తెలంగాణలో అమలవుతున్న ముస్లిం మైనారిటీ అభివృద్ధి మోడల్‌ను దేశ వ్యాప్తంగా విస్తరింపచేసేందుకు తమ కృషి కొనసాగుతూనే ఉంటుందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాసాని

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 21:** రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముస్లి సోదర సోదరీమణులకు శుభాకాంక్షలను(ఈద్ ముబారక్) తెలియజేశారు. భక్తి శ్రద్ధలకు,నియమ నిష్టలకు రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ పండుగ మాసంలో చేపట్టిన నెల రోజుల ఉపవాస దీక్షల ద్వారా క్రమశిక్షణ,సహనం,దాతృత్వం,పవిత్ర జీవనం,సర్వమానవ సౌభ్రాతృత్వం లాంటి ఉత్తమ గుణాలు అలవర్చుకుంటారన్నారు.

ఆధ్యాత్మిక,జీవన సాఫల్యానికి అవసరమైన సమస్త అంశాలు రంజాన్ మాసంతో ముడిపడి ఉన్నాయని అన్నారు. శనివారం జరిగే రంజాన్ పండుగను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం సోదరులకు కాసాని సూచించారు.



## మెలూహా స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** మెలూహా ఇంటర్నేషనల్ స్కూల్ నందు 12వ క్లాస్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఇందులో పాల్గొన్న రి సస్టైనబుల్ లిమిటెడ్ ఎండి ఎం గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు, అహ్లాదకరమైన వాతావరణం విద్యార్థులను సంపూర్ణమైన పౌరులుగా మెలూహా ఇంటర్నేషనల్ స్కూల్ తయారు చేయగలదన్నారు. సొసైటీ నుండి ఏమి తీసుకోగలనని కాకుండా సొసైటీకి తిరిగి ఏమి ఇవ్వగలననే అంశానికి విద్యార్థులు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఇందులో ఉన్న తృప్తి ఇక దేనిలోనూ ఉండదన్నారు. స్కూల్ డైరక్టర్ పి అభిలేఖ్ మాట్లాడుతూ ఈ ఏడాది 12వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల్లో దాదాపు 40 మంది అంతర్జాతీయ విశ్వ విద్యాలయాల్లో ప్రవేశం పొందారన్నారు. జెఇఇ మెయిన్స్‌లో కూడా కొందరు 99 శాతం సాధించి జెఇఇ అడ్వాన్స్‌కు అర్హత సాధించారని చెప్పారు. విద్యార్థిని సమాజంలో గౌరవప్రదమైన పౌరునిగా చేయడమే తన లక్ష్యమన్నారు.

# ప్రశ్నపత్రాలు ఎందుకు లీక్ అవుతున్నాయి?: హైకోర్టు

**కేసును కొట్టివేయాలని సంజయ్ వేసిన పిటిషన్‌పై విచారణ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 21:** పదో తరగతి ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో తనపై ఉన్న కేసును కొట్టివేయాలని కోరుతూ బండి సంజయ్ వేసిన పిటిషన్‌పై ప్రధా న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ శుక్రవారం విచారణ జరిపారు. రాజకీయ దురుద్దేశంతోనే పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ కేసు పెట్టారని బండి సంజయ్ పిటిషన్‌లో పేర్కొన్నారు. సంజయ్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయ వాది ఎల్. రవించదర్... పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ తగిన జాగ్రత్తలు తీసుకోలేదన్నారు. కరీంనగర్‌లో అర్ధరాత్రి అరెస్ట్ చేసి సుమారు 150 కిలోమీటర్ల దూరంలోని బొమ్మల రామారానికి ఎందుకు తీసుకెళ్లారో పోలీసులకే తెలియాలని న్యాయవాది వాదించారు. అరెస్ట్ విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పోలీసులు అమలు చేయలేదన్నారు. ఈ కేసు విషయంలో బండి సంజయ్ ప్రమేయంపై తగిన ఆధారాలు ఉన్నాయని అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్ న్యాయస్థానికి తెలిపారు. సంజయ్ అరెస్ట్ తర్వాత ప్రశ్న పత్రాల లీకేజీ ఆగిపోయిందన్నారు. ప్రశ్న పత్రాల లీకేజీ విషయంలో మార్చి ప్రారంభం నుంచే కుట్ర జరిగిందన్నారు. దర్యాప్తులో కీలకమైన మొబైల్ ఫోన్‌ను బండి సంజయ్ పోలీసులకు ఇవ్వడం లేదని ఏజీ తెలిపారు.

ఫోన్ గల్లంతుపై ఫిర్యాదు చేశారని, ఎక్కడుందో పోలీసులే చెప్పాలని బండి సంజయ్ న్యాయవాది పేర్కొన్నారు. ఫోన్ ఎక్కడుందో కూడా కొన్ని రోజుల్లోనే దర్యాప్తులో తేలుతుందని న్యాయస్థానంలో పేర్కొన్నారు. వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ఇరువైపుల హుందాగా వ్యవహరించాలని వ్యాఖ్యానించారు. పోలీసులు చట్టబద్ధంగానే ఉన్నారని ఏజీ పేర్కొనగా... అర్ధరాత్రి అరెస్ట్ చేశారు కదా అని హైకోర్టు పేర్కొంది. గతంలో ఒకటి,రెండు రాష్ట్రాలకే పరిమితమైన ప్రశ్నపత్రాల లీకేజీ.. ఇప్పుడు గుజరాత్,అసోం సహా దేశమంతటికి విస్తరించిందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. కఠిన చర్యలు తీసుకోకుండా ఆదేశాలివ్వాలని బండి సంజయ్ తరపు న్యాయవాది కోరారు. ఇప్పటికే అరెస్టయి బెయిల్‌పై విడుదలైనందున... అలాంటి ఆదేశాల అసరమేంటని హైకోర్టు ప్రశ్నించింది. బెయిల్ రద్దు చేయాలని పిటిషన్ వేశారని సంజయ్ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ క్వాష్ చేసేందుకు ప్రాథమిక అంశాలు ఉన్నాయని భావిస్తున్నందుకే నోటీసులు జారీ చేస్తున్నామని.. మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వానికి కమలాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూన్ 16కి వాయిదా వేసింది.

# టామ్‌కామ్ ఏజెన్సీ కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో సహకరించాలి

- కేంద్ర అధికారులను కోరిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** టామ్‌కామ్ ఏజెన్సీ చేపడుతున్న కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని కేంద్ర ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కోరారు. శుక్రవారం బిఆర్‌కెఆర్ భవన్‌లో కేంద్ర ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రిజిస్టర్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ అర్హులైన అభ్యర్థులకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విశేషంగా కృషి చేస్తుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. తెలంగాణ రాష్ట్రం నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం వ్యాపించడం మంచి పేరుగడించిందన్నారు. టాస్క్, టామ్‌కామ్ సంస్థలు భారీ స్థాయిలో భాగస్వామ్యం కావాలని ఆమె అధికారులను సూచించారు. ప్రీ డిపార్చర్ ఒరియంటేషన్ ట్రైనింగ్ కార్యక్రమాలను నిర్వహించడానకి టామ్‌కామ్ నిధులు సమకూర్చినందుకు ఎంఈఏకి ఆమె కృతజ్ఞతులు తెలిపారు. టామ్‌కామ్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో ఇండియా ఇంటర్నేషన్ స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రిత్వశాఖకు సిఫారసు చేసేందుకు ఎంఈఎ సహకారాన్ని సిఎస్ కోరారు. టామ్‌కామ్‌కు సంబందించిన అన్ని ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌లలో పూర్తిసహాయాన్ని అందజేస్తామని కేంద్ర ప్రభుత్వ ప్రవాస భారత వ్యవహారాల శాఖ కార్యదర్శి ఔసఫ్ సయూద్ రాష్ట్ర ప్రభుత్వానికి హామి ఇచ్చారు. ప్రవాస భారత వ్యవహారాల శాఖ వివిధ దేశాలలో ఉద్యోగ అవకాశాలను మ్యాప్ చేసిందన్నారు. ఉద్యోగ సంబంధిత కార్యక్రమాలను చేపట్టడానికి తెలంగాణకు మద్దతు ఇస్తుందన్నారు.

టామ్‌కామ్ సిఈఓ విష్ణువర్ధన్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం అర్హులైన అభ్యర్తులను సమీకరించడం, నమోదు చేయడం, వివిధ రంగాలలో నైపుణ్యం కలిగిన కార్మికుల డేటాబేస్‌ను రూపొందించడం, ఆయా శిక్షణ సంస్థలతో భాగస్వామిగా ఉండటం, నైపుణ్య అభివీద్ధి, ఔట్‌రీచ్, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించడం టామ్‌కాం ఏజెన్సీ కార్యకలాపాలను వివరించారు. ఈ సమావేశంలో డిజిపి అంజనీకుమార్, రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణికుముదిని, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్, జాయింట్ సెక్రటరీ బ్రహ్మకుమార్, కేంద్ర ప్రభుత్వం అధికారి సుశీల్‌కుమార్ మీనాతో పాటు అధికారులు పాల్గొన్నారు.

## కేంద్రం గ్రీన్ సిగ్నల్

>>సంబంధించి వినతి పత్రం అందించారు. దీంతో పాటు సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లిలో రైలు ఆగేలా చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు ఆ ప్రాంతంలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

కరీంనగర్-హసన్‌పర్తి రైల్వే లైన్ పరిశీలిస్తే 2013లో ఈ రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి సర్వే చేసినప్పటికీ బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్దిష్ట సమయంలో సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో రైల్వేలైన్ అంశంలో ఎలాంటి పురోగతి లేకుండా పోయిందన్నారు. రాష్ట్రపునర్విభజన చట్టంలోని 13వ షెడ్యూల్‌లోని ఐటం నెంబరు 11 ప్రకారం తెలంగాణ అభివృద్ధికి సంబందించిన అంశాన్ని గుర్తుచేశారు. దాదాపు 62 కిలోమీటర్ల మేరకు పనులు సాగే కరీంనగర్-హసన్‌పర్తి ఈ రైల్వే లైన్ నిర్మాణం పూర్తయితే ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి వరంగల్ జిల్లాల ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు.

ప్రధానంగా ఉత్తర తెలంగాణలోని గ్రానైట్ ఇండస్ట్రీతో పాటు వరి, పప్పు దాన్యాలు, పుసుపు పంట ఉత్పత్తుల రవాణా సులువు కానుందన్నారు. బండి సంజయ్ విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అధికారులను పిలిపించుకుని మాట్లాడారు.

## ఆ 40 కోట్లు.. ఎవరికెంత?

>> విచారించేందుకు సిబిఐ హైకోర్టు నుంచి అనుమతి పొందడం విదితమే. మూడవ రోజు విచారణ కూడా వై.ఎస్ వివేకా హత్యలో సాక్షాలు, ఆధారాలు ఎందుకు చెరిపేశారు...? వివేకా హత్యకు గురైతే గుండెపోటుగా ఎందుకు ప్రచారం చేశారు ...? దీనివల్ల మీకు కలిగిన ప్రయోజనం ఏమిటీ...? ఈ కేసులో 40 కోట్ల రూపాయల సుఫారి ఇస్తానన్నది నిజమా కాదా...? ఇందులో కొంతమేర నిందితులకు ముట్టిన విషయం అవునా...? కాదా...? అప్రూవర్‌గా మారిన దస్తగిరి చెబుతున్నదానిపై మీ వివరణ ఏమిటీ,,,? దస్తగిరి చెబుతున్నదంతా అబద్ధమని ఎలా అంటారు...? అని సిబిఐ అధికారులు ముగ్గురిని ప్రశ్నించారని సమాచారం. వివేకానంద రెడ్డిని హత్య చేసేందుకు 40 కోట్ల రూపాయల డీల్ కుదిరిందని దస్తగిరి చెబుతున్న దాంట్లో నిజాలు ఎంతవరకు వున్నాయి...? ఈ నిధులు ఎవరు సమకూర్చారు...? ఇందులో ఎవరి వాటా ఎంత వరకు వుంది...? అనే అంశాలపై సిబిఐ ముగ్గురిని ప్రశ్నించిందని తెలిసింది. వివేకా హత్య కేసులో కీలక నిందితుడైన సునీల్ యాదవ్‌కు కోటి రూపాయలు బదిలీ చేసింది ఎవరు...? ఈ డబ్బులు అప్పటికప్పుడు ఎవరు సమకూర్చారు...? అని సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డితో పాటు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను ప్రశ్నించారని సమాచారం. వివేకా హత్య జరిగిన రోజున భాస్కర్ రెడ్డి రెండు సెల్‌ఫోన్లు ఎందుకు స్విచాఫ్ చేశారు...? దీని వెనుక గల కారణాలు ఏమిటీ...? అని సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డితో పాటు ఉదయ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో పాటు వివేకా హత్య జరిగిన ముందు రోజున శివశంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్ రెడ్డిలు, సునీల్ యాదవ్‌లు మీ ఇంట్లో ఎందుకు వున్నారు...? అనే విషయాలపై అవినాష్ రెడ్డితో, భాస్కర్ రెడ్డిలను సిబిఐ అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. వివేకా హత్య కేసులో ఉదయ్ కుమార్ రెడ్డితో మీకున్న సంబంధాలు ఏమిటీ...? ఈ క్రమంలో అవినాష్ రెడ్డిని విచారించిన సమయంలో ఆయన వెల్లడించిన సమాచారం ఆధారంగా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు ప్రశ్నించారు. సిబిఐ అధికారుల విచారణలో వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా అప్రూవర్‌గా మారిన దస్తగిరి వాంగ్మూలంపైనే అధికారులు ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. వివేకా హత్యకు గురికాగా ఆయన గుండెపోటుతో మరణించినట్లు ఎందుకు అబద్ధం చెప్పాల్సి వచ్చిందని అవినాష్ రెడ్డితో పాటు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు పదే పదే ప్రశ్నించారని తెలిసింది. కాగా విచారణ తరువాత అవినాష్ రెడ్డి సాయంత్రం నాలుగు గంటల తరువాత జూబ్లీహిల్స్‌లోని తన ఇంటికి వెళ్లిపోయారు.

# తెలంగాణ ప్రజలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దండి

- కృష్ణా జలాల వాటాను పెంచి పాలమూరు-రంగారెడ్డి పనులకు అనుమతి ఇవ్వండి
- కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు పార్టీ రాష్ట్ర చీఫ్ బండి సంజయ్ వినతి

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** కృష్ణ జలాల వాటా విషయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన తప్పిందం దక్షిణ తెలంగాణ ప్రజలకు శాపమైందన్నారు. ఆనాడు 299 టిఎంసిలకు అంగీకరించడం వల్ల నేడు పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నీళ్లవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. కెసిఆర్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలు నష్టపోకుండా చూడాలని, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిన డిపిఆర్‌ను పరిశీలించి పనులను అనుమతి ఇవ్వాలన్నారు. దీని ద్వారా కెసిఆర్ తెలంగాణ ప్రజలకు జరిగిన అన్యాయాన్ని సరిద్దాలని ఎంపి బండి సంజయ్‌కుమార్ కేంద్రాన్ని కోరారు. కేంద్ర జలవనరుల శాఖ సలహాదారుడు వెదిరే శ్రీరాంతో కలిసి బండి సంజయ్ న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిసి వినతి పత్రం అందించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల ప్రజలకు సాగు, తాగునీరందే అకవాశం ఉందన్నారు. కృష్ణా జలాల వాటా కేటాయింపుల సందర్భంగా సిఎం కెసిఆర్ ఏపి ప్రభుత్వానికి తలొగ్గి 299 టిఎంసిలను తెలంగాణాకు కేటాయించేందుకు అంగీకరించి తెలంగాణ ప్రజలకు తీవ్రమైన నష్టం చేశారాన్నారు. బండి సంజయ్ విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి సంబంధిత అధికారులను పిలిచి మాట్లాడారు. వెంటనే డిపిఆర్‌ను కేంద్ర జలవక్తి వనరుల సంఘానికి పంపి పరిశీలించడంతో పాటు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులకు అనుమతి విషయంపై నిర్ణయం తీసుకుంటామని హామి ఇచ్చారు.



# హిస్టరీ రిపీట్

## ఆరెంజ్ ఆర్మీపై చెన్నై సూపర్‌కింగ్స్ విక్టరీ

### ఏడు వికెట్ల తేడాతో ఆరెంజ్ ఆర్మీ ఓటమి

**చెన్నై, ఏప్రిల్ 21 :** ఐపిఎల్ 2023 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటతీరులో విఫలం అవుతోంది. అనుభవాలు నెమరువేసుకుంటున్నా గుణపాఠం నేర్చుకోవడంలేదు. బౌలింగ్, బ్యాటింగ్ రెండింటా విఫలం చెందుతూ వస్తోంది. చెన్నైలోని చేపాక్ స్టేడియం వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో చెన్నై సూపర్‌కింగ్స్ టీమ్ చేతిలో ఏడు వికెట్ల తేడాతో ఓటమి చవిచూసింది. మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ ఏడు వికెట్ల నష్టానికి 134 పరుగులుచేయగా లక్ష్యాఇన్న 18.4 ఓవర్లలోనే చెన్నై జట్టు ఛేదించింది. ఐపిఎల్‌లో ఇప్పటివరకూ చేపాక్‌లో చెన్నైపై హైదరాబాద్ టీమ్ గెలిచిందిలేదు. దాంతో హిస్టరీ మరోసారి రిపీట్ అయింది. ఐపిఎల్ 2023 సీజన్‌లో ఆరో మ్యాచ్ ఆడిన చెన్నై సూపర్‌కింగ్స్‌కి ఇది నాలుగో విక్టరీ కాగా సన్‌రైజర్స్‌కు నాలుగో ఓటమి అవుతున్నది. 135 పరుగుల లక్ష్యఛేదనలో చెన్నై సూపర్‌కింగ్స్ ఓపెనర్ దేవాన్ కాన్వే 77 పరుగులుచేసని నాటౌట్‌గా నిలిచాడు. 57 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్స్‌తో అర్థశతకం బాదాడు. మరో ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ 35పరుగులతో రాణించాడు. 30 బంతుల్లో రెండుఫోర్లతో 35సాధించాడు. తొలి వికెట్‌కి 11 ఓవర్లలో 86 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన కాన్వే, చెన్నై విజయానికి బాటలువేసాడు. మిడిల్ ఓవర్లలో రుతురాజ్ గైక్వాడ్ అజింక్య రహానె తొమ్మిది, అంబటిరాయుడు తొమ్మిదిపరుగులతో ఔట్ అయినా చివరిలో మొయిన్ ఆలీ ఆరు పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. చివరి ఓవర్ బౌండరీతో గెలుపు లాంఛనాన్ని మూడు వికెట్ల నష్టానికి 138 పరుగులతో ముగించాడు. మ్యాచ్‌లో అంతకుముందు మొదట బ్యాటింగ్‌చేసిన హైదరాబాద్ జట్టులో అభిషేక్‌శర్మ 34 పరుగులుచేసాడు. ఆతడు మాత్రమే పర్వాలేదనిపించాడు. మరో ఓపెనర్ హ్యారీబ్రూక్ 18, మూడోనెంబరులో వచ్చిన రాహుల్‌త్రిపాఠి 21, ఆ తర్వాత కెప్టెన్ మార్‌క్రమ్ 12, క్లాసెన్ 17 పరుగులు, మయాంక్ అగర్వాల్ రెండుపరుగులు, వాషింగ్టన్‌సుందర్ తొమ్మిదిపరుగులుతో చేతులెత్తేసారు. చివరిలో బౌలర్ మార్కో జాన్‌సెన్ 17 పరుగులుచేసి నాటౌట్‌గా క్రీజులో నిలవడంతో ఈమాత్రం స్కోరైనా వచ్చింది. చెన్నై సూపర్‌కింగ్స్ బౌలర్లలో రవీంద్రజడేజా మూడు ఆకాశ్‌సింగ్, థీక్షణ, పతిరన ఒక్కో వికెట్ చొప్పున తీసారు.

## తెలంగాణలో 4 ఫుడ్ స్ట్రీట్‌లకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** తెలంగాణలో నాలుగు ఫుడ్ స్ట్రీట్‌లను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఒక్కో ఫుడ్ స్ట్రీట్‌కు కేంద్రం కోటి రూపాయల మేర ఆర్థిక సహాయం అందించనుంది. సురక్షితమైన, పరిశుభ్రమైన ఆహార పద్ధతులను ప్రోత్సహించడానికి గాను దేశ వ్యాప్తంగా మొత్తం 100 ఫుడ్ స్ట్రీట్‌లను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. సంఖ్యాపరంగా రాష్ట్రానికి 4, అత్యల్పంగా ఒకటి చొప్పున ఫుడ్ స్ట్రీట్‌లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం లేఖ రాసింది.

## మార్క్‌ఫెడ్ ద్వారా సన్‌ఫ్లవర్ కొనుగోలు

### 25 శాతం సేకరణకు కేంద్రం అనుమతి

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్) ద్వారా పొద్దుతిరుగుడు పంటను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఇందులో 25 శాతం మేర సేకరించేందుకు కేంద్రం రాష్ట్రానికి అనుమతినిచ్చింది. దీనికి సంబంధించి మార్క్‌ఫెడ్ అధికారులు చర్యలు చేపట్టారు. ఇందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలోని కామారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట్ తదితర జిల్లాల్లో 18,500 ఎకరాల్లో పొద్దుతిరుగుడు పంటను రైతులు సాగు చేశారు. తద్వారా ఎకరానికి సుమారు 8.40 క్వింటాళ్ల చొప్పున మొత్తంగా 1.55 లక్షల టన్నుల పొద్దుతిరుగుడు దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో కేంద్రం 25 శాతం మేర దాదాపు 35 వేల టన్నులను సేకరించనుంది. కాగా పొద్దుతిరుగుడు పంటను కొనుగోలు చేసేందుకు మార్క్‌ఫెడ్‌కు రుణం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వనుంది.




## మానేపల్లి జ్యుయెలర్స్‌లో అక్షయ తృతీయ ఆభరణాలపై ఆఫర్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** అక్షయ తృతీయ సందర్భంగా పంజాగుట్ట మానేపల్లి జ్యుయెలర్స్‌లో ఆభరణాలపై ఆఫర్లు ప్రకటించింది. ఎంచుకున్న ఆభరణాల విఎపై ఫ్లాట్ 50 శాతం, డైమండ్స్‌పై ఫ్లాట్ 25 శాతం, బంగారు ఆభరణాల విఎపై ఫ్లాట్ 25 శాతం తగ్గింపు ఇస్తోంది. టాప్ మోడల్స్, నటీమణులు అద్భుతమైన, మెరుస్తున్న ఆభరణాలను ప్రదర్శించారు. అక్షయ తృతీయ అనేది స్వచ్ఛత, సంస్కృతి, ఉత్సవాల గొప్పతనాన్ని, విజయాన్ని కీర్తిస్తుందని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. అక్షయ తృతీయ తెలంగాణలోని అత్యంత ప్రియమైన నగల వ్యాపారులు మానేపల్లి జ్యువెలరీ. అసాధారణమైన ఆభరణాల సేకరణలో బంగారు ఆభరణాలు, ఫ్యూజన్ జ్యుయెలరీ ఉన్నాయి. అలాగే రూబీ, పచ్చతో కలపబడిన సహజమైన అన్‌కట్ డైమండ్‌లను కూడా పరిచయం చేసింది. ఈ సందర్భంగా మానేపల్లి జ్యుయెలర్స్ డైరక్టర్లు మానేపల్లి మురళీకృష్ణ, మానేపల్లి గోపీకృష్ణ మాట్లాడుతూ అక్షయ తృతీయ శుభ సందర్భంగా తమ సంస్థ అసాధారణమైన ఆఫర్లను ప్రకటించిందన్నారు. సృజనాత్మకత, గొప్పతనంలో మానేపల్లి జ్యుయెలర్స్ ఒక బెంచ్ మార్క్ అన్నారు. పండుగ, వారసత్వం, సంస్కృతి, బంగారు వజ్రాల అద్భుతమైన బహుమతిని అందజేస్తుందని చెప్పారు. అన్ని బంగారు ఆభరణాలు 100 శాతం బిఐఎస్ హాల్‌మార్క్, వజ్రాలు ఐజిఐ ధృవీకరణతో 100 శాతం అంతర్జాతీయంగా ధృవీకరించబడిందని తెలిపారు. మానేపల్లి జ్యుయెలర్స్ ఖాతాదారులకు ఆభరణాల నాణ్యతపై భరోసా ఉందని పేర్కొన్నారు. వినియోగదారులందరి బడ్జెట్‌కు సరిపోయే సరసమైన, విలువైన లగ్జరీ ఆభరణాలను ఉత్తమ విలువ ధరలకు అందించబడుతుందని హామీ ఇవ్వబడుతుందన్నారు.

# సిఫార్సు లేఖలతో ఏపి ఎమ్మెల్సీ 'వ్యాపారం'!

## ఆరు విఐపి బ్రేక్ టిక్కెట్లకు రూ.1.05 లక్షలు వసూలు

### ఏలూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పిఎ, డ్రైవర్‌పై ఛీటింగ్ కేసు

**తిరుమల, ఏప్రిల్ 21, ప్రభాతవార్తప్రతినిధి:** బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా ఉంటూ అనుచరులు, బంధువులు, ఇతరవర్గాల వారికి సేవాభావంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి సిఫార్సులేఖలు జారీచేయాల్సిన ఆయన ఏకంగా దేవుని పేరుతో వ్యాపారాలు చేస్తూ టిటిడి విజిలెన్స్‌కు అడ్డంగా దొరికిపోయారు. స్వయంగా తానే దర్శనానికి వస్తున్నట్లు తన పిఎ ద్వారా విఐపి బ్రేక్ దర్శనానికి 10మందికి సిఫార్సులేఖ ఇచ్చి మంజూరైన టిక్కెట్లను ఆధార్‌కార్డు మార్ఫింగ్‌చేసి శుక్రవారం ఉదయం ప్రోటోకాల్ బ్రేక్‌లో వేరే భక్తులకు దర్శనం చేయించడంతో దొరికిపోయాడు. ఆయన ఏకంగా ఈనెలలోనే 19 సిఫార్సులేఖలు ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులకు ఎక్కువగా జారీ అయిన లేఖలతో అనుచరులే దళారులుగా మారారనేది వెల్లడైంది. దీనికి సంబంధించి టిటిడి విజిలెన్స్ వింగ్, తిరుమల 2టౌన్ పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.



TIRUMALA TIRUPATI DEVASTHANAMS, TIRUPATI

Gruhastha Name :
Seva : BEGINING BREAK DARSHANAM
Report at : Vaikuntam 'Q' Complex-1,Tirumala at 06:45 AM On
No. of Persons :
Amount :
Description / Bahumanam : Please Collect(2)LADDUS BEFORE 7 AM OF THE FOLLOWING DAY
Gruhasthas Photo:
Refered By:
OTHERS:REFERAL:ROC
ADMISSION with ORIGINA

కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలు చేయిస్తామని దళారులు భక్తులను ఏమార్చడం ఒకవైపు అయితే తమకు కావలసినవారికి, అనుచరులకు దేవుని దర్శనం చేయించాల్సిన ఎమ్మెల్సీ ఏకంగా దర్శనాలు దందా నడుపుతున్నాడు. ఒకనెల రోజుల్లోనే 19 సిఫార్సులేఖలు ఆ ఎమ్మెల్సీ ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులకు ఇవ్వడం, తాజాగా శుక్రవారం ఉదయం పదిమంది భక్తులకు విఐపి బ్రేక్ దర్శనాల పేరుతో స్వయంగా వెంట తీసుకువచ్చిన ఎమ్మెల్సీ షేక్‌షబ్జీ ఆధార్‌కార్డుల మార్ఫింగ్‌తో విఐపి బ్రేక్‌దర్శనం చేయించి 1.05లక్షల రూపాయలు తీసుకున్నట్లు టిటిడి విజిలెన్స్ వింగ్ అధికారులు గుర్తించారు. భక్తుల నుంచి ఫిర్యాదుతో విజిలెన్స్ వింగ్ అధికారులు ఎమ్మెల్సీని అదుపులోకి తీసుకుని తదుపరి సమగ్రదర్యాప్తుకు తిరుమల 2టౌన్ పోలీసులకు అప్పగించారు. సిఫార్సులేఖలపై దర్శనాలు చేయించడం వెనుక అనుమానం రావడంతో తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయం సిబ్బంది ఫిర్యాదుపై విజిలెన్స్ వింగ్ అధికారులు ఈ అక్రమాల గుట్టును రట్టుచేశారు. 2021లో ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా షేక్‌షబ్జీ గెలిచారు. ఆయన ఏకంగా తిరుమల వెంకన్న దర్శనాలకు సంబంధించి కల్పించిన కోటాను వినియోగించుకునేందుకు తిరుపతిలో వేణుగోపాల్ అనే పిఎను, కారుడ్రైవర్ దేగరాజును నియమించుకున్నారు. ఆయనకు సంబంధించిన దర్శన సిఫార్సులేఖలను వీరిద్దరే నిర్వహిస్తున్నారు. ఇలా ఏకంగా ఎమ్మెల్సీ షేక్‌షబ్జీ పేరున దర్శనాలకు సిఫార్సులేఖలు వీరిద్దరే వ్యాపారం సాగించడం మొదలుపెట్టాడు. ఇప్పటికే నెలరోజుల వ్యవధిలో 19 సిఫార్సులేఖులు భక్తులకు ఇచ్చినట్లు టిటిడి వద్ద సమాచారం ఉంది. ఇదే నేపథ్యంలో గురువారం ఉదయం కూడా తిరుమలకు చేరుకుని తనపేరుపై శుక్రవారం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాలకు దరఖాస్తుచేశాడు. ఆయన వ్యక్తిగతంగా హాజరవుతుండటంతో టిటిడి అధికారులు కూడా విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లు జారీచేశారు. ఈ టిక్కెట్లతో ఎమ్మెల్సీ కర్నాటక బెంగుళూరుకు చెందిన భక్తులు రవీంద్ర మరో 9మందిపేరున ఆధార్‌కార్డులతో విఐపి బ్రేక్ దర్శనాలు పొందాడు. ఈయన పేరున ఉన్న సిఫార్సులేఖను తిరుపతిలో ఉంటున్న పిఎ వేణు, కారుడ్రైవర్ దేగరాజు సమర్పించారు. ఈ లేఖపై మంజూరైన విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్ భక్తుల్లో ముగ్గురు రాలేదు. వారిపేరున ఇతరులను తనవెంట తీసుకెళ్ళాడు. వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లో భక్తుల ఆధార్‌కార్డులు మార్ఫింగ్ చేసి ఈ అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. వెంటనే అక్కడే వున్న విజిలెన్స్ వింగ్ అధికారులు భక్తులను విచారణ చేశారు. విచారణలో 6విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లకు 1.05లక్షలు రూపాయలు వసూలుచేసినట్లు వెల్లడించారు. ఆ మొత్తాన్ని ఎమ్మెల్సీ కారుడ్రైవర్ దేగరాజుఅకౌంట్లో నగదు జమచేసినట్లు ఆధారాలతో తెలిపారు. ఈ సంఘటనతో ఎమ్మెల్సీ దర్శనాల దందా సంచలనంగా మారింది. తిరుమల 2టౌన్ పోలీసులు ఎమ్మెల్సీ షేక్‌షబ్జీని అదుపులోకితీసుకుని విచారణ చేపట్టారు. దర్శనాల దందా వ్యాపారంలో మొదటి నిందిఉతుడిగా ఆయన పిఎ వేణుగోపాల్, రెండవ నిందితుడుగా డ్రైవర్ దేగరాజు, మూడవనిందితుడుగా ఎమ్మెల్సీ షేక్‌షబ్జీపై 420,468,472 రెడ్ విత్ 34 సెక్షన్ల క్రింద తదుపరి కేసు నమోదు చేసి వీరందరికీ 41ఎ క్రింద నోటీసులిచ్చి పంపారు. కాగా ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతున్న సిఫార్సులేఖలు జారీచేస్తూ వ్యాపారం చేస్తున్న మరో 16మందివ్యవహారంపై టిటిడి విజిలెన్స్ వింగ్ దృష్టి సారించింది.

**శాసనమండలి సభ్యత్వం రద్దుచేయాలి**

తనకున్న విచక్షణాకోటాను దుర్వినియోగం చేసి, భక్తులకు అధిక ధరలకు వ్యాపారం చేసిన ఎమ్మెల్సీ షేక్‌షబ్జీ శాసనమండలి సభ్యత్వాన్ని రద్దుచేయాలని టిటిడి బోర్డు మాజీ సభ్యుడు, బిజెపి అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఘటనపై మండలి ఛైర్మన్ స్పందించి ఆయన సభ్యత్వాన్ని రద్దుచేయాలన్నారు.




## కూతురుతో బన్నీ క్యూట్ వీడియో

అల్లు అర్జున్ సినిమాలతో బిజీగా ఉన్నా కూడ ఫ్యామిలీకి సాధ్యం అయినంత ఎక్కువ సమయం కేటాయిస్తూ ఉంటారు. ఈ విషయం అందరికీ తెలిసిందే.. ముఖ్యంగా కూతురు అల్లు అర్హతో బన్నీ ఎక్కువ సమయం గడిపినట్టుగా సోషల్‌మీడియాలో ఆయనషేర్ చేస్తున్న ఫొటోలు, వీడియోలను చూస్తే తెలుస్తుంది.. తాజాగా కారులో ప్రయాణిస్తున్న సందర్భంగా అల్లు అర్జున్, అర్హ సరదాగా ఆడుకుంటూ ఉన్న వీడియో ఒకటి వైరల్ అయ్యింది.. స్వయంగా అల్లు అర్జున్ షేర్ చేశారు. ఆకాశం ఏనాటిదో అనురాగం.. అనాటిది అనే పాట కారులో ప్లే అవుతూ ఉండగా, బన్నీ, అర్హ యొక్క సరదా వీడి యోను షూట్ చేయటం జరిగింది.. ఈ వీడియో అందరినీ ఆట్టుకుంటోంది.



## పాతికేళ్ల తర్వాత మళ్లీ అదే కాంబినేషన్

సల్మాన్‌ఖాన్, కరణ్ జోహార్ కాంబినేషన్ గురించి చెప్పాల్సిన పనిలేదు. 25 ఏళ్ల క్రితం ఇద్దరి కాంబినేషన్‌లో రిలీజ్ అయిన కుచ్ కుచ్‌హోతాహై... బాక్సాఫీసువద్ద ఎలాంటి సంచలనాలు నమోదు చేసింది.. వీరిద్దరి కెరీర్‌కు మైలురాయిగా నిలిచింది.. నటుడుగా సల్మాన్‌కు, దర్శకుడిగా కరణ్‌జోహార్‌కు మంచి పేరు తీసుకొచ్చింది.. ఈ సక్సెస్‌ఫుల్ కాంబినేషన్ మళ్లీ చేతులు కలిపింది.. వీరి కాంబినేషన్ చూడాలనుకునే ప్రేక్షకుల కోరిక తీరబోతోంది.. సరిగ్గా 25 తర్వాత మళ్లీ వీరిద్దరూ కలిసి పనిచేయబోతున్నారు.. ఈ మేరకు కరణ్ సల్మాన్‌తో సంప్రదింపులు కూడ ముగిశాయని తెలుస్తోంది.. ఇప్పటికే కథ విన్పించటం, సల్మాన్ ఒకే చెప్పటం అన్ని జరిగాయని బాలీవుడ్‌వర్గాల సమాచారం.. ఈ ప్రాజెక్టు కోస ం కరణ్‌జోహార్ భారీ బడ్జెట్ కేటాయిస్తున్నారని తెలిసింది..



## 'రామబాణం' ఫ్యామిలీ ఎంటర్‌టైనర్: గోపీచంద్

టాలీవుడ్‌లో ఉన్న క్రేజీ కాంబినేషన్‌లో గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కాంబినేషన్ ఒకటి.. వారి కలయికలో గతంలో లక్ష్యం, లౌక్యం వంటి సూపర్‌హిట్లు వచ్చాయి. ఇపుడు వారి కలయికలో హ్యాట్రిక్ ఫిల్మ్‌గా రామబాణం రాబోతోంది.. వరుస విజయాలతో దూసుకుపోతున్న ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో ఈచిత్రం రూపొందుతోంది.. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. మే 5న ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదలచేశారు..



రాజమండ్రిలో జరిగినకార్యక్రమంలో రాజమండ్రి ఎంపి మర్గాని భరత్ చేతులమీదుగా ట్రైలర్‌ను విడుదలచేశారు.. గోపీచంద్ మాట్లాడుతూ, నేను నటించిన చాలా సినిమాలు రాజమండ్రిలో షూటింగ్ జరుపుకున్నాయని అన్నారు. రెండేళ్ల క్రితం సిటీమార్ షూటింగ్ కూడ ఇక్కడే జరిగిందన్నారు. ఆ సమయలో భరత్‌గారుతనకు హెల్ప్‌చేశారని గుర్తుచేవారు.. వాసుతో ఇది నా మూడో సినిమా అన్నారు.. లక్ష్యం, లౌక్యంఎలా ఉన్నాయో ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్నారు.. సినిమా చూసినపుడు మన ఇంట్లో కథలా ఉంటుందన్నారు.. అంతగా లీనమై సినిమా చూస్తారన్నారు.. హయతి, జగపతిబాబు, ఖుష్బూ గారు వీళ్లందరి సపోర్ట్‌తోఒక మంచి సినిమా మీ ముందుకు రాబోతోందని అన్నారు.. చిత్ర దర్శకుడు శ్రీవాస్, హీరోయిన్ డింపుల్ హయతి, ప్రముఖ నటుడు ఆలీ, సహనిర్మాత వివేక్ కూచిభొట్ల తదితరులు మాట్లాడారు.

## పుష్ప 2 అవతారమెత్తిన వార్నర్




ఆస్ట్రేలియన్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ మరోసారి అల్లు అర్జున్‌పై తనకున్న అభిమానం కనబర్చారు. గతం లో పలుసార్లు అల వైకుంఠ పురములో, పుష్ప సినిమాలకు సంబందించి పోస్టర్లు, పాటలను గ్రాఫిక్స్ ఉపయోగించి తన ఫేస్‌ను మార్ఫింగ్ చేయటం ద్వారా సోషల్ మీడియాలో నిలిచిన వార్నర్ మళ్లీ వార్తల్లో కెక్కారు. ఒకవైపు ఐపిఎల్‌తోబిజీగాఉన్నా నకూడ ఆట విడుపు అన్నట్టుగా పుష్ప2 సినిమా పోస్టర్‌ను తనఫేస్ మార్ఫింగ్ చేసి ఆఫొటోను షేర్ చేశారాయన.. అల్లు అర్జున్‌పై తనకున్న అభిమానాన్ని మరోసారి చూపించాడు అంటూ నెటిజ్లు కామెంట్లు చేస్తున్నారు. అర్ధనారీశ్వరుడి పాత్రలో అల్లు అర్జున్ తాజాగా సర్‌ప్రైజ్ చేసిన విషయం తెలిసిందే. ఇపుడా ఫొటోను మార్ఫింగ్ చేసి ఇన్‌స్టాలో షేర్ చేసిన డేవిడ్ వార్నర్ అందరి దృష్టిని ఆకర్షించారు.

## మళ్లీ పెళ్లి.. టీజర్ రిలీజ్

నరేష్ వీకే ఇండస్ట్రీలో 50 గోల్డెన ఇయర్స్‌ను పూర్తిచేసుకున్నారు. నరేష్, పవిత్రాలోకేష్ కలిసి నటిస్తున్న గోల్డెన్‌జూబ్లీప్రాజెక్టు తెలుగు, కన్నడ ద్విభాషా చిత్రంగా మళ్లీ పెళ్లి , కన్నడ టైటిల్ మత్తే మదువే.. విలక్షణమైన కథతోపూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కింది. ఈచిత్రాన్ని



మెగా మేకర్ ఎంఎస్ రాజు దర్శకత్వం వహించారు... విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ స్వయంగా నిర్మిస్తున్నారు.. మేకర్ ఇవాళ టీజర్‌ను విడుదల చేశారు.. ఆసక్తికరమైన కథనంతో టీజర్ ఆకట్టుకుంటోంది..సురేష్ బొబ్బిలి, అరువల్‌దేవ్ కలిసి ఈచిత్రానికి సంగీతం అందించారు.. జయసుధ, శరత్‌బాబు, కీలకపాత్రల్లో నటిస్తున్నారు..



## మెగాకపుల్ సరికొత్త రికార్డు

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ కోట్లాది అభిమానులున్న అగ్రకథానా యకుడు. రీసెంట్‌గా తన సతీమణి ఉపాసనతో కలిసి ఆస్కార్ అవార్డ్స్ సందర్భంగా వానిటీ ఫెయిర్ వారితో కలిసి చేసిన వీడియో .వారి అధికారిక యూ ట్యూబ్ చానల్‌లో సరికొత్త రికార్డులను క్రియేట్ చేసింది.. ఆస్కార్‌కు రెడీ అవుతున్న ఆర్‌ఆర్‌ఆర్ స్టార్ రామ్ చరణ్ పేరుతో వీడియోను యూట్యూబ్ ఛానల్‌లోపోస్ట్‌చేయగా, దానికి 6.5 మిలియన్స్ కంటే ఎక్కువ వ్యూస్ వచ్చాయి. ఆ చానల్‌లో అత్యధిక వ్యూస్ సాధించిన వీడియో ఇదే కావటం విశేషం.. ఆర్‌ఆర్‌ఆర్‌లోని నాటు నాటుపాటకు ఆస్కార్ వచ్చిన సంగతి తెలిసిందే.. ఈ అవార్డు రావటం రామ్‌చరణ్, ఉపాసన జీవితాల్లో ఎంతో మధురమైన క్షణాలుగా నిలిచాయి.. అలాంటి గొప్ప అవార్డుల కార్యక్రమానికి వెళ్లే సందర్భంలో రామ్‌చరణ్, ఉపాసనలపై ఈ వీడియోను చిత్రీకరించారు.




## అల్లరి నరేష్ 'ఉగ్రం' ట్రైలర్ రిలీజ్



'నాంది' మూవీతో విజయవంతమైన చిత్రాన్ని అందించిన అల్లరినరేష్, విజయ్ కనకమేడల మరోయూనిక్ ఇంటెన్స్ మూవీ'ఉగ్రం'తో రాబోతున్నారు.. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ ఉగ్రంపై అంచనాలను పెంచేసింది.. శుక్రవారం ట్రైలర్‌ను విడుదల చేశారు.. ట్రైలర్ ఈచిత్రం కథాంశాన్ని రివీల్ చేసింది.. నగరంలో మిస్సింగ్ కేసుల వెనుక ఉన్న కొంతమంది పవర్‌ఫుల్ వ్యక్తులపై నిజాయితీగల పోలీసు భారీ రిస్క్‌తీసుకుని చేసిన పోరాటం ఉగ్రం... అతని కుటుంబాన్ని కూడ టార్గెట్ చేస్తారు.. అయితే ఆతన కేసును ఛేదించి , నేరస్తులను పట్టుకోవటానికి మొగ్గుచూపుతాడు.. ట్రైలర్‌లో అల్లరి నరేష్ కొత్తగా, మునుపెన్నడూ చూడని ఫెరోషియస్ పాత్రలో కన్పించారు. ముఖ్యంగా ట్రైలర్ రెండవ భాగం అతన్ని బ్రూటల్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు.. వేసవి కానుకగా మే 5న ఉగ్రం చిత్రం థియేటర్లలోవిడుదల కానుంది.


## 'సైంధవ్'లో డాక్టర్ రేణుకగా రుహాని శర్మ



విక్టరీ వెంకటేష్ 75వ లాండ్ మార్క్ మూవీ సైంధవ్..కు టాలెంటెడ్ ఫిల్మ్‌మేకర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు.. ఇందులో కొంతమంది ప్రముఖ నటీనటులు కీలక పాత్రలోల నటించనున్నారు. ఈ కీలకపాత్రల కోసం దర్శకుడు పెర్ఫామెన్స్‌ను ఎంపిక చేసుకున్నారు.. బాలీవుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిఖ్, ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. మనోజ్ఞ పాత్రలో శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్‌గా నటిస్తోంది... తాజాగా శుక్రవారం ఈసినిమాలో మరో ముఖ్య పాత్రను పరిచయం చేశారు.. ఇందులో డాక్టర్ రేణుక పాత్రను రుహాని శర్మ పోషిస్తోంది.. దర్శకుడి మొదటి చిత్రం హిట్ లో కన్పించిన రుహాని సైంధవ్‌లో కీలకపాత్రల పోషిస్తుంది.. క్యారెక్టర్ లుక్ పోస్టర్‌లో రుహానీ శర్మ, ఎథ్నిక్ వేర్‌లోసీరియస్‌గా కన్పిస్తోంది.. నటీనటుల ఎంపికకు సంబంధించి ఒక్కో అనౌన్స్‌మెంట్ ఉత్కంఠ రేపుతోంది.. ప్రస్తుతం ప్రధాన తారగణంతో షూటింగ్ వైజాగ్‌లో జరుగుతోంది.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. పాన్‌ఇండియా చిత్రంగా దక్షిణాది అన్నిభాషలతోపాటు, హిందీలో ఈఏడాది డిసెంబర్22న క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## త్వరలో రాబోతున్న 'యాద్గిరి అండ్ సన్స్'

శ్రీ వెంకటేశ్వర క్రియేటివ వర్క్స్ పతాకంపై అనిరుధ్, యశస్విని జంటగా భిక్షపతి రాజుపందరి దర్శకత్వంలో చంద్రకళ పందిరి నిర్మించిన రియల్ ఇన్సిడెంట్ బేస్డ్ స్టోరీ యాద్గిరి అండ్ సన్స్..అన్ని హంగులు పూర్తిచేసుకున్న ఈచిత్రం మే5న ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు భిక్షపతి మాట్లాడారు. ఇది ఒక రియల్ ఇన్సిడెంట్ స్ఫూర్తితో రూపుదిద్దు





కుంటున్న చిత్రమన్నారు. ఈచిత్రంలో నటీనటుల పాత్రలు చాలా క్యాజువల్‌గా ఉంటాయన్నారు.. ఈచిత్రంలో సీనియర్ ఆర్టిస్టులు జీవా, రాజీవ్ కనకాల, యాక్టింగ్ అద్భుతంగా ఉంటుందన్నారు. ఈచిత్రం మే5న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు. ప్రేక్షకులు మా చిత్రాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నామని అన్నారు.

## తెలుగు వైపు ప్రపంచ సినిమా చూపు

### -నేపాలీ సూపర్‌స్టార్ భువన్ కేసి అండ్ యంగ్ హీరో ఆయుష్మాన్

బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ వంటిచిత్రాలతో యావత్ ప్రపంచం తెలుగు సినిమా వైపు చూసేలా చేశారని, ఇపుడు దేశం, భాషలకు అతీతంగా దక్షిణ భారత చిత్రాల పట్ల ముఖ్యంగా తెలుగు సినిమా అంటే అబ్బురపరిచేలా చేశారని, ఈ ఎదుగుదల క్రమం చూసి ప్రాంతీయ, చిన్న దేశాల చలనచిత్ర నిర్మాణ సంస్థలు సాంకేతిక నిపుణులు నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని నేపాల్ సూపర్ స్టార్ భువన్ కేసి , యంగ్‌క్రేజీ స్టార్ ఆయుష్మాన్ , మరియు నేపాల్ చలనచిత్ర ప్రముఖులు



అన్నారు.. నేపాల్ రాజదాని ఖాట్మండులోని నేపాల్ ఫిల్మ్ బోర్డు ఆడిటోరియంలో ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా , నేపాల్ ఫిల్మ్ ప్రమోషన్ సరూ హ్రట్ సంయుక్తంగా నిర్వహించిన ఇండోనేపాల్ ఫిల్మ్ ఎక్స్చేంజ్ 2023 సదస్సుకు ఇండియా నుంచిఎఫ్‌టి పైసి అధ్యక్షుడు చైతన్యజంగా, కార్యదర్శి వీఎస్ వర సాకలపాటి హాజరయ్యారు.. నేపాల్ చలనచిత్ర ప్రముఖులు పాల్గొన్నారు. ఎఫ్‌టిపిసి ఇండియా సంస్థ సేవలు అమోఘమని, నేపాల్ ఫిల్మ్ ప్రమోషన్ సరూ హ్రట్ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు నూతన్ నిపాడే, హిమాల్ కొనియాడారు.

## సితారకు ఆలియా సమ్మర్ స్పెషల్ దుస్తులు



బాలీవుడ్ బ్యూటీ ఆలియాభట్ కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆర్‌ఆర్‌ఆర్ వంటి పాన్‌ఇండియా సినిమాలో నటించింది కూడ..ఇంత క్రేజీ బ్యూటీ టాలీవుడ్ హీరోలతో ఎంతో మంచిస్నేహాన్ని కొనసాగిస్తుంది.. యంగ్‌టైగర్‌ఎన్టీర్ పిల్లలు ఇద్దరికి తన దుస్తుల దుకాణం నుంచి దుస్తులను గిఫ్ట్‌గా పంపిన సంగతి తెలిసిందే. తాజాగా సూపర్‌స్టార్ మహేష్ బాబు నమ్రత కూతురు కుమార్తె సితార కోసం కొన్ని దుస్తులను ఆలియా పంపించింది.. సితారకు కొన్ని సమ్మర్ స్పెషల్ దుస్తులు పంపించింది.. ఈవిష యాన్ని సితార ఇన్‌స్టాద్వారా షేర్ చేసింది.. 'నన్ను మీ కుటుంబంలో భాగం చేసినందుకు ధన్యవాదాలు..నాకు చాలా ఆనందంగా ఉంది.. డ్రెస్‌లు ఎంతో నచ్చాయి' అంటూ సితార పేర్కొంది..



## రోమ్ వీధుల్లో రొమాన్స్

ప్రియాంక చోప్రాకు ఉన్న క్రేజ్ తెలియంది కాదు.. తమిళ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ భామ అతి తక్కువ కాలంలోనేతన అందం నటనతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగిపోయిది.. ఆ తర్వాత నిక్ జోనాస్‌ను పెళ్లి చేసుకుని అమెరికాలో సెటిలైంది.. ప్రస్తుతం ఈభామ వరుసగా వెబ్‌సిరీస్‌లు చేస్తోంది.. తాజాగా సిటాడెల్ వెబ్‌సిరీస్‌లో నటించింది.. ఏప్రిల్ 28నుంచి అమెజాన్ ప్రైమ్‌లో ఈ సిటాడెల్ స్ట్రీమింగ్ కాబోతోంది.. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో ఆమె జోరుగా పాల్గొంటోంది.. తాజాగా లండన్‌లో నిర్వహించిన సిటాడెల్ ప్రీమియర్ షో కోసం అక్కడకు వెళ్లింది. ఇదిలా ఉండగా, ప్రస్తుతం ప్రియాంక తన భర్త హాలీవుడ్ సింగర్ నిక్ జోనాస్‌తో కలిసి రోమ్ వెకేషన్‌కు వెళ్లింది. ఇందుకు సంబంధించిన వీడియోను నిక్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తన అభిమానులతో పంచుకున్నారు..రోమ్ వీధుల్లో రొమాన్స్ చేస్తూ కన్పించారు.. లిప్‌లాక్ చేసుకుంటూ ఐస్ క్రీమ్‌లు తింటూ సందడి సందడి చేస్తున్నారు. ఈ వీడియో ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది.

## మాలీవుడ్ కొరియోగ్రాఫర్ హఠాన్మరణం

మాలీవుడ్ చిత్రపరిశ్రమకు చెందిన ప్రముఖ కొరియోగ్రాఫర్ రాజేష్ గురువారం హఠన్మరణం చెందారు. ఆయన ఆకస్మిక మృతితో పరిశ్రమలో విషాద చాయలు అలముకున్నాయి.. రాజేష్ మృతిపట్ల చిత్ర పరిశ్రమ సంతాపం తెలిపింది.. ఆయన సేవలను గుర్తుచేసుకుం టోంది.. కాగా ఫేమస్ డాన్స్ గ్రూప్ ఎలక్ట్రో బ్యాటిల్స్‌ను రాజేష్ స్వయంగా స్థాపించారు.. ఫెఫ్కా డ్యాన్స్ యూనియన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఉన్నారు. రాజేష్‌తో అనుబంధం ఉన్నవారంతా సోషల్‌మీడియా వేదికగా విచారం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రపంచవ్యాప్తంగా పాపులారిటీ సంపాదిస్తూ..



**పిల్లలు చూస్తుండగానే పెరిగిపోతారన్న ఉద్దేశంతో కాస్త పెద్ద సైజు షూస్ కొంటాం.. అవి వదులుగా ఉండడంతో వేసినప్పుడల్లా వారు అసౌకర్యానికి గురవుతుంటారు. అలాగే ఎదిగే వయసులో పిల్లలకు వప్పాయనో లేదంటే మనకు నచ్చాయనో.. జతల కొద్దీ చెప్పులు/షూస్ కొనేస్తుంటాం. కానీ వాళ్లు ఎదుగుతున్న కొద్దీ ఒక్కోసారి అవి పట్టవు.. మళ్లీ కొత్తవి కొనాల్సి వస్తుంది.** ఇలాంటి సందర్భాలలో పిల్లలు తమ పాదరక్షల విషయంలో పలు ఇబ్బందులు ఎదుర్కంటుంటారు. ఇలాంటప్పుడే అనిపిస్తుంటుంది. ఎదిగే పిల్లలతో పాటు పెరిగే షూస్ కూడా ఉంటే బాగుంటుందని! పుణేకు చెందిన కృతికా లాల్ కూడా ఇలాగే ఆలోచించింది. అయితే అక్కడితో ఆగకుండా దాన్ని ఆచరణలో పెట్టే క్రమంలో.. తన చిన్ననాటి ఫ్రెండ్‌తో కలిసి ఓ షూ బ్రాండ్‌ను సృష్టించింది. ఇప్పుడదే ప్రపంచవ్యాప్తంగా పాపులారిటీ సంపాదించింది. కోట్ల వ్యాపారంగా విస్తరించింది. 'మనసుంటే మార్గముంటుందం'టూ పిల్లల షూ సైజ్ సమస్యకు వినూత్నంగా పరిష్కారం చూపుతోన్న కృతిక స్టార్టప్ జర్నీ గురించి తెలుసుకుందాం..

కృతిక పుణేలోని 'సింబయాసిస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మీడియా అండ్ కమ్యూనికేషన్ నుంచి ఎంబిఏ పూర్తిచేసింది. ఆపై మార్కెటింగ్, ఎగ్జిక్యూటివ్‌గా, బిజినెస్ మేనేజర్‌గా పలు ఎమ్మెన్సీ సంస్థలు, స్టార్టప్‌లలో పనిచేసింది. ఈ క్రమంలోనే వ్యాపార, కమ్యూనికేషన్ మెలకువలు మరింతగా మెరుగుపరచుకున్న ఆమె. ఎప్పటికైనా వ్యాపార రంగంలోనే స్థిరపడాలని నిర్ణయించుకుంది.

**ఆ సమస్యకు పరిష్కారంగా..** వ్యాపారమైతే చేయాలనుకుంది కానీ.. ఎలాంటి వ్యాపారం ప్రారంభించాలన్న విషయంలో అప్పటికి కృతికకు పూర్తి స్పష్టత లేదు. అయితే ఇదే సమయంలో తన చుట్టూ ఉన్న కొంత మంది తల్లిదండ్రులు-పిల్లల్లో ఓ సాధారణ సమస్యను గుర్తించింది కృతిక. పిల్లలకు కొనే చెప్పులు/షూస్ కొన్నాళ్లకు పట్టకపోవడం, అదే పెద్ద సైజు షూస్ తీసుకుంటే వదులుగా, అసౌకర్యంగా ఉండడం గుర్తించిదామె. ఈ సమస్యకు ఎలాగైనా పరిష్కారం చూపాలన్న దిశగా ఆలోచయిస్తూ.. పిల్లల పాదాల సైజు విషయంలో ఓ చిన్నపాటి అధ్యయనం చేసింది. ఈ క్రమంలోనే కొన్ని విషయాల్ని గ్రహించిందామె. అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర్నుంచి వారికి మూడేళ్లు వచ్చే వరకు ప్రతి మూడు నాలుగు నెలలకోసారి వారి పాదం సైజు క్రమంగా పెరుగతుందని తెలుసుకుంది. అలాగే ప్రతి ముగ్గురు పిల్లల్లో ఒకరు అసౌకర్యంగా ఉండే షూస్ ధరిస్తు గుర్తించిందామె. అంతేకాదు. పాదాలకూ, మానసిక ఎదుగుదలకూ సంబంధ ముందని గ్రహించిన ఆమె. ఈ సమస్యలకు తగిన పరిష్కారం చూపాలని నిర్ణయించుకుంది. ఇందులో భాగంగానే తన చిన్ననాటి స్నేహితుడు సత్యజిత్ మిట్టల్‌తో కలిసి ఈ సమస్యలన్నింటికీ పరిష్కారంగా 'అరెట్టో' పేరుతో సరికొత్త ఫుట్‌వేర్ బ్రాండ్‌ను ప్రారంభించింది కృతిక. మూడు సైజులకు పెరిగేలా .. సాధారణ షూస్ పాదం పరిమాణానికి మాత్రమే సరిపోతాయి. అదే పాదం సైజు పెరిగితే సరిగ్గా పట్టవు. కానీ అరెట్టో షూస్‌ని. అప్పటి సైజును బట్టి తీసుకుంటే. అపై పెరిగే మూడు సైజుల దాకా సౌకర్య వంతంగా ధరించచ్చు. అంటే ఈ షూస్ సాగుతాయన్నమాట. ఇందుకోసం వీటి తయారీలో మూడు రకాల పద్ధతులు ఉపయోగిత్తున్నామంటున్నారు కృతిక. మా వద్ద రూపొందించే షూస్ తయారీలో మూడు రకాల టెక్నిక్స్ ఉపయోగిస్తున్నాం. మొదటిది-సూపర్ గ్రూప్స్. ఇవి సోల్ చుట్టూ అక్కడక్కడా 'వై' ఆకృతిలో ఉంటాయి. పిల్లల పాదం పెరిగే కొద్దీ. దాన్ని బట్టి ఇవి విస్తరిస్తాయి. తద్వారా షూ ఉట్టూ ఒకే రకమైన సాగుదల ఉండి చూడ్డానికి సహజంగా పెద్ద షూస్‌లాగే కనిపిస్తాయి. ఒక రెండోది-సూపర్ స్క్విషీ ఫోమ్.. ఇది జెల్లీ తరహా మృదువైన, మెత్తనైన పదార్థం. సోల్ తయారీలో వాడే దీనివల్ల పిల్లల పాదాలపై ఒత్తిడి పడకుండా ఎంతో సౌకర్యాన్నిస్తాయి.



మూడోది-ఇన్ఫినిట్ త్రీడీ ఆధారిత ఫ్యాబ్రిక్ ఇది. సాగేలా, చూడ్డానికి ఉన్నిలా కనిపించే ఈ మెటీరియల్‌పై ఉండే అతి సూక్ష్మ రంధ్రాలు.. పిల్లల పాదాలకు గాలి తగిలేలా చేస్తాయి. ఇలా ఈ మూడు పద్ధతులు ఉపయోగించి తయారుచేసే ఈ షూస్ పాదం పరిమాణం పెరుగుతున్న కొద్దీ చుట్టూ సమానంగా సాగుతూ చూడ్డానికి సహజ లుక్‌ని అందిస్తాయి. అంతేకాదు. ఈ షూస్ తయారీలో వాడే ప్రత్యేకమైన సోల్ పిల్లల్లో ప్రవర్తన లోపాల్ని సవరించి, మెదడు అభివృద్ధికి దోహదం చేస్తుంది. అంటూ చెప్పుకొచ్చారు కృతిక. తాము స్వయంగా అభివృద్ధి చేసుకున్న ఈ మూడు ప్రత్యేకమైన పద్ధతులపై 20కి పైగా దేశాల్లో పేటెంట్ హక్కుల కోసం కూడా దరఖాస్తు చేసుకుంది మిత్ర ద్వయం.

**భవిష్యత్తులో....** కేవలం భారత్‌లోని పిల్లలకే కాదు.. యూఎస్/యుకె/ఈయూ.. వంటి దేశాల్లోని పిల్లల పాదాల సైజుల్ని బట్టి కూడా వీళ్లు షూస్ తయారుచేస్తున్నారు. ఇక ఈ షూస్ తయారీలో వాడే ఆయా మెటీరియల్స్ కూడా రీసైక్లింగ్ చేసినవే కావడం విశేషం. 2021లో ప్రారంభమైన ఈ బ్రాండ్.. ఏటికేడు వేలాది ఉత్పత్తుల్ని విక్రయించి కోట్ల రూపాయలు ఆర్జిస్తోంది. ప్రస్తుతం మీరు 0-2, 5-7, 5-9 ఏళ్ల పిల్లలకు సరిపోయే షూస్ తయారుచేస్తున్నారు. భవిష్యత్తులోఓ 11 ఏళ్ల పిల్లల దాకా షూస్ తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామంటున్నారు కృతిక. అలాగే ప్రి-స్కూల్స్, ప్రైమరీ స్కూల్స్, పిల్లల శిక్షణ కేంద్రాలు. మొదలైన వాటి భాగస్వామ్యంతో తమ బ్రాండ్‌ను మరింతగా విస్తరించే దిశగా ప్రణాళిక రచిస్తున్నట్లు చెప్పుకొచ్చారామె. ❑

# రంజాన్ వెజ్ హాలీమ్



**కావాల్సినవి :** క్యారెట్ తురుము- అరకప్పు, బీన్స్ బంగాళాదుంప ముక్కలు, బఠానీలు- అర కప్పు చొప్పున పచ్చిమిర్చి తరుగు- రెండు చెంచాలు, గోధుమ రవ్వ- అర కేజీ, నెయ్యి-200గ్రా, జీడిపప్పు, బాదం పప్పు, పలుకులు, పిస్తా పప్పు-అరకప్పు చొప్పున, మిరియాలు-చెంచా, యాలకులు-ఆరు, పసుపు- చెంచా, ఉప్పు- తగినంత, పుదీనా ఆకులు-అర కప్పు, నిమ్మ చెక్కలు- నాలుగు, ఉల్లిపాయ-ఒకటి, పాలు- అర కప్పు,

**తయారీ :** కూరగాయ ముక్కలను తగినన్ని నీళ్లు పోసి ఉడికించి, ఆ నీటిని పక్కన పెట్టాలి. తర్వాత పాన్‌లో నెయ్యి వేసి కరిగాక జీడిపప్పు, బాదం, పిస్తా పప్పు ముక్కలు వేసి వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి. తర్వాత అదులో ఉల్లి తరుగు వేసి వేయించాలి. మందపాటి గిన్నెలో సగం నెయ్యి వేసి యాలకులు, మిరియాలు, ఉడికించిన కూరగాయ ముక్కలు, పచ్చిమిర్చి వేసి వేయించాలి.

ఇప్పుడు పసుపు, గోధుమరవ్వ వేసి పది నిమిషాలు వేయించాలి. కూరగాయలు ఉడికించిన నీళ్లు, పాలు, ఉప్పు వేసి మరో అరగంటపాటు ఉడికించి ముక్కలను పప్పు గుత్తితో మెదపాలి. ఆ తర్వాత ముందుగా వేయించి పెట్టుకున్న బాదం, పిస్తా జీడి పప్పు పలుకులు వేసి నిమ్మరసం కలపాలి. వేయిం చిన ఉల్లిపాయ ముక్కలు కొత్తిమీర, పుదీనా, నిమ్మ చెక్కలతో అలంకరించి వేడివేడిగా అందించాలి. ❑

**చెలి చిట్కా**

**టొమాటో సూప్‌కు మంచి రంగు రావాలంటే అందులో బీట్‌రూట్ ముక్క వేయాలి.**

**ఆరోగ్య భాగ్యం**


# పిల్లల్లో ప్రక్క తడపడం



**డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి**

**సాధారణంగా పసిపిల్లలు** తరుచుగా ప్రక్క తడుపుతుంటారు. 2-3 సంవత్సరాలు వచ్చేసరికి మూత్రాశయంపై కంట్రోలింగ్ పవర్ వల్ల 80% పిల్లలు నిద్రలో ప్రక్క తడపడం మానివేస్తారు. అయితే 20% మంది పిల్లలు 5-6 సంవత్సరాలు దాటిన ప్రక్క తడుపుతుంటారు. మరి కొంతమంది 5% పిల్లలు 10-12 సంవత్సరాలు వచ్చినా మూత్ర విసర్జనపై నియంత్రణ లేకపోవడం వల్ల ప్రక్క తడుపుతుంటారు. పిల్లలు వారికి తెలియకుండా, అప్రయత్నంగా నిద్రలో, మూత్ర విసర్జన చేయడాన్ని బెడ్ వెట్టింగ్, శయ్యా మూత్రం, నీక్టర్నల్ ఎన్యూరసిస్, యూరిన్ ఇన్‌కాంటినెన్స్ అని అంటారు. ఇది కిడ్నీ వ్యాధి కాదు. మూత్రాశయ కండరాల పటుత్వం లేకపోవడం, మూత్ర విసర్జనపై సరైన నియంత్రణ లేకపోవడం వల్ల వస్తుంది. ఇది 5-10% పిల్లల్లో కన్పించే సర్వసాధారణమైన సమస్య. 1వ శతాబ్దం బిసిలో లూక్రెటియస్ శాస్త్రవేత్త దీన్ని మొదట గుర్తించడమైనది. ఆడ పిల్లల కన్నా మగ పిల్లల్లో రెండు రెట్లు ఎక్కువగా, ప్రపంచ వ్యాప్తంగా 5 మిలియన్ బాధితులున్నట్లు గుర్తించడమైనది.

**కారణాలు :** మూత్రశయం చిన్నగా ఉండడం, సరిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల రాత్రిళ్ళు మూత్రం నిల్వ ఉండకుండా పోవడం, మూత్రాశయం, యురెత్రల్ వాల్వుల లో లోపాలు, మూత్రాశయం నిండినట్లు, మూత్ర విసర్జనకు లేచిపోవాలని తెలియక పోవడం, మూత్రాశయ సంకోచ వ్యాకోచాలు, రిఫ్లెక్స్ సరిగా లేకపోవడం, మెదడు నుండి సరైన సంకేతాలు గాఢనిద్ర వల్ల అందకపోవడం కారణం కావచ్చు. మానసిక, శారీరక ఒతిడ్తి, ఆందోళన, అభద్రతా భావం, తెలియని భయాల వల్ల, రాత్రి కలలతో మూత్రవిసర్జన చేసేస్తుంటారు. కొంతమంది పిల్లలు నిద్రలో లేచి (స్లీప్ వాకర్స్) బాత్‌రూమ్‌లో కాకుండా బెడ్ ప్రక్కన మూత్ర విసర్జన చేస్తారు. కొందరు స్లీప్ అప్నియా వంటి సమస్యల వల్ల కూడా మూత్రం పోసేస్తుంటారు. వంశ చరిత్రలో ఈ సమస్య ఉంటే 15% తల్లిదండ్రులిరువురిలో వుంటే 40-70% తల్లిదండ్రుల్లో ఒకరికి ఉంటే 25-30% వారి పిల్లలకు వస్తుంది. 26.6% మందిలో న్యూరాలాజికల్ ప్రాబ్లమ్స్ వల్ల 14% మందిలో పుట్టుకతో, గాయాలు, ఆక్సిడెంట్స్ వల్ల వెన్నెముక ప్రాబ్లమ్స్ వల్ల ఈ సమస్య వస్తుంది. ఆహారంలో కెఫిన్, డయూరిటిక్స్ ఎక్కువగా ఉన్నా మూత్రాన్ని ఆపుకోలేరు. పోషకాహార లోపం, దీర్ఘకాలిక రోగాలున్న, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న, బుద్ధి మాంద్యం ఉన్న పిల్లల్లో ఎక్కువ కడుపులో మలిపురుగులు, కొరికి పురుగులున్నప్పుడు ఈ సమస్య ఉంటుంది. ఇన్ఫెక్షన్స్ వల్ల, ఎడినాయిడ్స్, టాన్సిల్స్, కోరింతదగ్గు, గురక వంటి వ్యాధులవల్ల, ఫుడ్ ఎలర్జీల వల్ల కూడా ప్రక్కతడుపుతుంటారు.



**రకాలు :** ఈ సమస్య రెండు రకాలుగూ ఉంటుంది.

1. ప్రైమరీ నాక్టర్నల్ ఎన్యూరసిస్ : ఇది 80% మందిలో ఉంటుంది జెనిటిక్ సమస్యలు, బద్దకం, నిద్ర నుండి లేవలేకపోవడం,న టాయిలెట్ ట్రైనింగ్ లేకపోవడం వల్ల, మూత్రాశయ సమస్యలవల్ల వచ్చి 5-6 సంవత్సరాలు లేదా ఇంకా ఎక్కువగా ఉండి తగ్గిపోతుంది.
2. సెకండరీ నాక్టర్నల్ ఎన్యూరసిస్: ఇది 20% మందిలో ఉంటుంది. స్ట్రెస్, పేరెంట్స్ కేర్ లేకపోవడం, ఇంట్లో గొడవలు, టైప్ 1 డయాబెటిస్, యూరిన్ ఇన్ఫెక్షన్స్, న్యూరాలాజికల్ సమస్యల వల్ల పిల్లల్లో తరుచుగా కన్పిస్తుంది. 1-2% పెద్దయిన తర్వాత కూడా కన్పిస్తుంది. ❑

# అందమైన గులాబీ సోయగం

ఎన్ని రకాల పూలున్నా.. గులాబీల ప్రత్యేకతే వేరు. ముఖ్యంగా ఫ్యాషన్ యువనికపై రోజా పువ్వుది ప్రత్యేక స్థానం. అమ్మమ్మ, అమ్మల తరంలోనే కాదు.. మా తరానికీ ఇదే హాట్ ఫేవరెట్ అంటోంది యువత. ఎప్పటికప్పుడు కొత్త అందాలను మూటకట్టుకుని మురిపించే ఈ పువ్వు.. ఇప్పుడు డిజిటల్ ప్రింట్ రూపంలో దుస్తులపై హొయలుపోతోంది. చీరలూ, లెహెంగాలూ, షర్టులూ, కుర్తీలూ, దుపట్టాలూ, ఒకటేమిటి అన్నింటి మీదా అందంగా ఒదిగిపోతోన్న ఈ ట్రెండ్.. కట్టుకున్నవారికి కొత్త కళనూ తెచ్చిఎడుతోంది. వేసవిలో గుబాళిస్తోన్న ఈ గులాబీ పూల సోయగాన్ని మీరూ చూసేయండి.









# చిన్నారులు ఒంటరిగా..

**తోటి పిల్లలతో ఆడుతూ ఉల్లాసంగా గడపాల్సిన సమయంలోనూ కొందరు ఒంటరిగా ఉంటారు. కారణ మడిగితే చికాకు పడతారు. కొంత సేపటికి వారే మామూలు అవుతార్లే అని వదిలిపెట్టఊడదంటున్నారు నిపుణులు.**

స్కూల్లో, స్నేహితులతో గొడవ పడ్డారేమో కనుక్కోవాలి. అనునయంగా మాట్లాడుతూ సమాచారాన్ని రాబట్టగలగాలి. సరైన సమాధానం చెప్పకపోతే ఆ విషయాన్ని కాసేపు వదిలేసి వేరే వాటి గురించి మాట్లాడాలి. ఒంటరిగా, ఖాళీగా కూర్చోనివ్వకుండా వారికిష్టమైన ఏదోక పని చెప్పి చేయమనాలి. అప్పుడు వారి బాధ/కోపం తగ్గుముఖం పడుతుంది. తర్వాత వారే మెల్లగా నోరు విప్పుతారు.



**కారణం...** చిన్నపిల్లలకేం సమస్యలుంటాయని తేలిగ్గా తీసుకోవద్దు. వారి ప్రతి కదలిక వెనుక ఏదో ఒక విషయం దాగి ఉంటుంది. చిన్నారులతో ఎంత ఎక్కువగా మాట్లాడతే అంతగా వారి హృదయాన్ని చదవగలం. తమ సమస్యను చెప్పినప్పుడు అది పెద్దవాళ్లకు చిన్నగానే కనిపించొచ్చు. అయితే పిల్లలస్థాయికి అది పెద్దది కావొచ్చు. వారి భావోద్వేగాలకు వలువనివ్వాలి. అదే స్థాయిలో ఆలోచించి పరిష్కారం చెప్పినట్లుగా ఉంటేనే వారికి తృప్తి. అప్పుడే వారి ఆందోళన, ఒత్తిడి దూరమవుతాయి.

**స్పష్టత..** చిన్నారుల ఆలోచనా విధానంలో ఎంత స్పష్టత ఉందో గుర్తించాలి. సమస్యను చెప్పనివ్వాలి. పిల్లల ముందు కాకుండా, వీలైనప్పుడు ఉపాధ్యాయులతో మాట్లాడాలి. పిల్లలెలా నడుకుంటున్నారన్నది వారి కోణం నుంచీ తెలుసుకుంటేనే అన్ని వైపుల నుంచి వాళ్ల మనసు అర్థమవుతుంది. స్కూల్‌లో ఎటువంటి వాతావరణాన్ని కల్పిస్తున్నారో గుర్తించాలి. అక్కడ పిల్లల ప్రవర్తనెలా ఉందో తెలుసుకోవాలి. ఆ ప్రభావమూ పిల్లలనై పడే ప్రమాదం ఉంది.

**భరోసా...** తమ బాధ, వేదనను చెబితే పెద్ద వాళ్లు సానుకూలంగా తీసుకొని పరిష్కారం చెబుతారనే భరోసా పిల్లలకు దొరకాలి. తప్పు చేసినప్పుడు దండించినా, స్నేహితులుగానే మెలగాలి. అప్పుడు వారికి అమ్మ బడి లేదా నాన్న సాన్నిధ్యం భరోసాగా ఉంటుంది. అది సమస్యలను ఎదుర్కొనే ధైర్యాన్ని స్తుంది. మచి అలవాట్లు నేర్పాలి. ఇతరులు మాట్లాడే విధానాన్ని బట్టి వారినెలా అర్థం చేసుకోవాలో శిక్షణ నివ్వాలి. దీనికి ఇంట్లో చిన్నచిన్న డిబేట్స్ ఏర్పాటు చేసి సరదాగా వారికి తెలియ కుండానే నేర్పడానికి ప్రయత్నిస్తే చాలు. వారి కంటూ బలమైన వ్యక్తిత్వం ఏర్పడుతుంది. చిన్న చిన్న సమస్యలను భయపడటం మానేస్తారు. ❑

# అక్షయ తృతీయ

**అంటేనే నేటికాలంలో** బంగారం, వెండి లేదా ఇతర ఏదేని విలువైన వస్తువులు కొనడ అనేది ప్రచారంలో ఉంది. ఈ రోజన కొన్నది అక్షయం అవుతుందని చెప్పిన వ్యాపార ప్రచారాన్ని వాస్తవంగా నమ్మి వాటిని కొనుగోలు చేయడం అనవాయితీగా మారింది. అసలు అటువంటివి కొనాలని అనుకుని డబ్బు లేకున్నా అప్పుచేసో, తప్పుచేసో కొంటే కొన్న బంగారం అక్షయం అవడం అటుంచి చేసిన అప్పులు, తప్పులు తత్సంబంద పాపాలు అక్షయం అవుతాయని శాస్త్రాలు వివరిస్తున్నాయి. మత్స్య పురాణ అరవై ఐదవ అధ్యాయం ప్రకారం. ఈశ్వరుడు పార్వతీదేవికి సర్వకామ ప్రథమైన అక్షయ తృతీయ వ్రతం గూర్చి చెప్పాడు. వైశాఖ శుద్ధ తదియనాడు చేసే ఏ వ్రతమైనా, జపమైనా, హూమమైనా, దానాదులేనైనా లేక పుణ్య కార్యాచరణమేదైనా దాని ఫలితము అక్షయ మౌతుంది. అలాగే పుణ్య కార్యాచరణ వల్ల వచ్చే ఫలితం అక్షయమైనట్లే, పాపకార్యాలచరణ వల్ల వచ్చే పాపం కూడా అక్షయమే అవుతుంది. ఈనాడు, తృతీయా తిథి బ్రహ్మతో కలిసి ఉంటుంది. అందుచే విశేష పూజీ నాయమైనది. ఈనాడు ఉపవాస దీక్షజరిపి, ఏ పుణ్య కర్మనాచరించినా కూడా తత్సంబంద ఫలము అక్షయముగానే లభిస్తుంది. ఈ తిథినాడు అక్షయుడైనా విష్ణువు పూజింపబడతాడు. అందుకే దీనికి అక్షయ తృతీయ అని పేరు. ఈ రోజు అక్షతోదకముతో స్నానం చేసి, అక్షతలను విష్ణు భగవానుని పాదములపై ఉంచి, అర్చించి, తరువాత ఆ బియ్యమును చక్కగా మరోసారి ఏరి బ్రాహ్మణులకు దానమిచ్చి , మిగిలిన వాటిని దైవోచ్ఛిష్టంగా, బ్రాహ్మణోచ్ఛిష్టంగా తలచి వాటిని ప్రసాద బుద్ధితో స్వీకరించి భోజనం చేసిన వారికి ఈ ఫలం తప్పక కలుగుతుంది అని పురాణంలో ఈశ్వర హక్కు ఇలా ఒక్క వైశాఖ శుక్ల తదియనాడు పైన చెప్పిన విధంగా నియమంతో అక్షయ తృతీయా వ్రతాన్ని ఆచరించిన తరువాత వచ్చే 12 మాసాలలో శుక్ల తృతీయ నాడు ఉపవసించి విష్ణువును ప్రీతితో అర్పిస్తే రాజసూయ యాగము చేసిన ఫలితము కలిగి అంత్యము ముక్తిని పొందగలడు. అక్షతలు అంటే ఏ మాత్రము విరగని, పగుళ్ళు లేని, గట్టిగా ఉన్న బియ్యము అవి వరి ధాన్యము నుండి కావచ్చు. గోధుమ దాన్యము నుండి కావచ్చు. యవల నుండి కావచ్చు. ఇటువంటి వాటితో సిద్ధం చేసిన ఆహారమును అక్షతాన్నము లేదా అక్షతాహారము అంటారు. ❑

ఆధ్యాత్మికం

# సమస్యలొస్తాయ్ జాగ్రత్త..

**ఫ్యాషన్ సౌకర్యం, శ్రద్ధ.. పేరుతో నిత్యం మనం చేసే కొన్ని పనుల వల్ల కొత్త సమస్యలు ఎదురుకొవొచ్చు. హాని కూడా కలగొచ్చు. అవేంటో చూడండి.**

- ఎండ కాలుష్యం నుంచి రక్షణగా కట్టుకునే స్కార్ఫ్‌వల్ల జుట్టు రాలడం, మొటిమలు వంటి ఇబ్బందులు ఎదురవుతాయి. దుమ్ము, ధూళి నుంచి రక్షణగా వాడే సాక్సులు, గ్లవుజులను ఎక్కువ సమయం ఉంచుకోవడం, పదేపదే వాడటం చేయకూడదు. ఇన్‌ఫెక్షన్లకు దారి తీస్తాయి.
- ఒంటికి అతుక్కుపోయే లెగి ంగ్స్, జెగ్గింగ్స్ వంటి వాటిని ఎక్కువ సమయం వేసుకుంటున్నారా? చర్మానికి గాలి తగలదు. అలర్జీలు ఇబ్బందిపెడతాయి. వీలైతే తక్కువ సమయం వాడేందుకు ప్రయత్నించండి.
- ఎప్పుడూ చెప్పులేసుకొని తిరగటం వల్ల పాదాలు మరీ సున్నితంగా మారతాయి. గార్డెన్‌లో అయినా సరే కాసేపు చెప్పులేసుకోకుండా నడిచి చూడండి. ఒత్తిడి తగ్గి, రక్త సరఫరా మెరుగుపడుతుంది. ఉదయం వేసుకున్న మేకప్ తీయకుండా పడుకోవద్దు. తలకి పెట్టుకునే పిన్నులు, రబ్బరు బ్యాండ్లతో జుట్టు బిగుతుగా ఉంటుంది. అప్పటికవి అందంగానే ఉన్నా భవిష్యత్తులో జుట్టు ఎక్కువగా రాలుతుంది.



- బిగుతైన బ్రాలు వాడ టం వల్ల క్యాన్సర్లు వస్తున్నట్లు వివిధ అధ్యయనాల్లో తేలింది. నిద్రపోయే ముందు వాటిని తీసే యడం మర్చిపోకండి.
- ఫ్యాషన్ యాక్సెసరీస్ వాడే విధానంలో తెలిసీ, తెలియక తప్పులు జరిగితే అవి మన శరీరానికి అనారోగ్య సమస్యలను తెచ్చిపెడతాయి. అందుకే కొత్త వస్తువులు వాడేప్పుడు వాటి ప్రయోజనాలు, దుష్ఫలితాలను తప్పనిసరిగా తెలుసుకోండి. ❑

# చైనా ఏసియన్ గేమ్స్‌కు భారత్ క్రికెటర్లు నో!




**న్యూఢిల్లీ:** చైనాలోజరిగే ఏసియన్‌గేమ్స్‌కు భారత క్రికెట్ జట్లను పంపించలేమని బిసిసిఐ స్పష్టంచేసింది. మహిళలు, పురుషుల టీమ్‌లను కూడా పంపించలేమని, ఫ్యూచర్‌టూర్‌ప్రోగ్రాహాలోభాగంగా కొన్ని కమిట్‌మెంట్స్ ఉన్నందవల్ల ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ ఏడాదిసెప్టెంబరు 23నుంచి అక్టోబరు 8వవరకూ చైనాలోని హాంగ్జౌవేదికగా ఏసియన్‌గేమ్స్ జరగనున్నాయి.

గత ఏడాది బర్మింగ్‌హామ్ కామన్‌వెల్త్‌గేమ్స్‌కు బిసిసిఐ మహిళల క్రికెట్‌జట్టును పంపిన సంగతి తెలిసిందే. ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిన హర్మన్‌సేన సిల్వర్‌మెడల్ గెలిచింది. కామెన్వెల్త్‌లాగే ఏసియన్ గేమ్స్‌లోనూ ఈ సారి క్రికెట్‌ను ప్రవేశపెట్టారు. భారత ఏసియన్‌గేమ్స్ చీఫ్ భూపేందర్ భజ్వామమాట్లాడుతూ చైనాలో జరిగే ఏసియన్ గేమ్స్‌లో అన్నివిభాగాల్లో ఎంట్రీపేర్లు ఇచ్చాం. ఒక్క క్రికెట్‌పేరు ఇవ్వలేదు. క్రికెట్‌జట్లను అక్కడికి పంపించకూడదని బిసిసిఐ నిర్ణయించిందని చెప్పారు. డెడ్‌లైన్‌కు ఒక్కరోజు ముందు మాకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌నుంచి మెయిల్ వచ్చింది. అప్పటికే బిసిసిఐ పురుషులు, మహిళల క్రికెట్ షెడ్యూలను ప్లాన్‌చేసింది. ఏసియన్‌గేమ్స్ సమయంలో ముఖ్యమైన మ్యాచ్‌లు ఉన్నాయి. అందుకే భారత క్రికెట్‌జట్లను చైనాకు పంపించకూడదని నిర్ణయించినట్లు తెలిపారు. ఎఫ్‌టిపి ప్రకారం టీమిండియా మెన్స్ జట్టు అక్టోబరు నవంబరునెలల్లో స్వదేశంలో వన్డేప్రపంచకప్ ఆడనుంది. అదేసమయంలో మహిళల జట్టు దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌లలో సిరీస్‌లు ఆడనుంది.

అయితే ఏసియన్‌గేమ్స్ కూడా అప్పుడే జరుగుతున్నందున వేరేదారిలేక పోటీల్లో తాము పాల్గొనడంలేదని బిసిసిఐ నిర్ణయం తెలిపింది. మహిళల క్రికెట్‌కు ఛాన్స్‌లేకపోయినా పురుషుల క్రికెట్‌లో ఛాన్స్ ఉంది. వన్డేప్రపంచకప్‌కు సీనియర్‌జట్టు ఉన్నందున ఏసియన్‌గేమ్స్‌కు జూనియర్ జట్టును పంపించవచ్చని సిఫారసులు వస్తున్నాయి. 1998లో కౌలాలంపూర్‌లోజరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో భారత పురుషుల జట్టుపాల్గొంది. అదే సమయంలో పాకిస్తాన్‌తో టొరంటోలో మరో టీమిండియా జట్టు వన్డే సిరీస్‌ను ఆడింది. తాజాగా 2021లో భారత సీనియర్‌జట్టు ఇంగ్లండ్‌లో టెస్టుమ్యాచ్ ఆడేందుకు వెళ్లగా శిఖర్‌ధావన్ సారథ్యంలో జూనియర్ జట్టు శ్రీలంకలో వన్డేసిరీస్ ఆడింది. ఇపుడు అదే సిరీస్‌ను చైనా ఏసియన్‌గేమ్స్‌కు వర్తింపచేయాలని చూస్తున్నారు.



## ఒకే టీమ్‌పై వార్నర్ పరుగుల రికార్డ్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ బోణీకొట్టింది. వెటరన్ ప్లేయర్లు ఇషాంత్‌శర్మ, డేవిడ్ వార్నర్ల మెరుపులతో కోల్‌కత్తాపై తొలివిజయం సాధించింది. డేవిడ్ వార్నర్ సైతం ఈసీజన్‌లో నాలుగో అర్ధసెంచరీ నమోదుచేసాడు. తొలి ఐదు మ్యాచ్‌ల్లో నెమ్మదిగా ఆడిన వార్నర్ ఈమ్యాచ్‌లో తనదైనశైలిలో బ్యాటింగ్‌చేసాడు. కోల్‌కత్తా బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. 33 బంతుల్లోనే అర్ధసెంచరీచేసిన డేవిడ్ ఈక్రమంలో 11 ఫోర్లు బాదేసాడు. లోయర్ ఆర్డర్ విఫలం అయినప్పటికీ వార్నర్ అర్ధసెంచరీ సాధించడంతో ఢిల్లీ లక్ష్యాన్ని చేరుకోగలిగింది. గత సీజన్‌లో 432 పరుగులు చేసిన వార్నర్ ఈసీజన్‌లో ఇప్పటికే 285 పరుగులుచేసారు. ఆరెంజ్ క్యాప్‌రేసులో డుప్లెసిస్ 343 పరుగులు వెనుకే వార్నర్ నిలిచాడు. ఈమ్యాచ్‌లో ఢిల్లీని గెలిపించడమే కాకుండా రోహిత్‌శర్మ, శిఖర్‌ధావన్‌లను వెనక్కినెట్టి వార్నర్ మరో రికార్డుసాధించాడు. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌పై 1075 పరుగులుచేయడంద్వారా ఐపిఎల్‌లో ఓ జట్టుపై అత్యధికపరుగులుచేసిన క్రికెటర్‌గా వార్నర్ నిలిచాడు. ఈక్రమంలో కోల్‌కత్తాపై రోహిత్‌వర్మ 1040 పరుగులు, చెన్నై సూపర్‌కింగ్స్‌పై శిఖర్‌ధావన్ 1029 పరుగులు చేసిన రికార్డులను వార్నర్ బ్రేక్‌చేసాడు. పంజాబ్‌కింగ్స్‌పైనా వార్నర్ 1005కిపైగా రన్స్ చేయడం గమనార్మం. సిఎస్కేపై 985 పరుగులుచేసిన కోహ్లీ ఈజాబితాలో ఐదోస్థానంలో నిలిచాడు.

## అయ్యర్‌కు శస్త్ర చికిత్స విజయవంతం



**కోల్‌కత్తా:** టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్, కెకెఆర్ ఫుల్‌టైమ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వెన్నుగాయంపై అప్‌డేట్ వచ్చింది. బ్యాక్‌పెయిన్‌తో బాధపడుతున్న అయ్యర్ ఈసీజన్ మిస్సయ్యాడు. లండన్‌లోని ఓవల్ స్టేడియంలోజరిగే ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు కూడా దూరం అయ్యాడు. లండన్‌లో చికిత్స చేయించుకుంటున్న కెకెఆర్ కెప్టెన్ ఐపిఎల్‌కుముందే లండన్‌కువెళ్లిపోయాడు. తాజాగా శస్త్రచికిత్సను కూడా వైద్యులు పూర్తి చేసారు.

ఆసుపత్రి బెడ్‌పైనుంచి థమ్సప్ సిగ్నల్ ఇస్తూ శ్రేయస్ అయ్యర్ లేటెస్ట్ ఫోటోను విడుదలచేసాడు. బ్యాక్ సర్జరీ ముగిసిన తర్వాత కొద్దిసేపు నడిచినట్లు తెలిసింది. నడుస్తుండగా ఎలాంటి ఇబ్బందులు లేవని మునపటిలా పెయిన్‌కూడా లేదని అయ్యర్‌కు సర్జరీ నిర్వహించిన వైద్యులను ప్రస్తావిస్తూ వార్తలు వచ్చాయి. 28 ఏళ్ల ఈ డ్యాషింగ్ బ్యాటర్ మూడు నెలల విరామం తర్వాత పూర్తిస్థాయిలో క్రికెట్‌లో ఎంట్రీ ఇవ్వవచ్చని అంచనావేసింది. మూడునెలల రెస్ట్‌తర్వాత బెంగళూరులోని నేషనల్‌క్రికెట్ అకాడమీలో రీహ్యాబిలి టేషన్ క్యాంప్‌కు హాజరు కావాలి.

తన ఫిట్‌నెస్ నిరూపించుకోవాలిస ఉంటుంది. పూర్తిఫిట్‌నెస్ సాధిస్తే ఈఏడాది అక్టోబరునవంబరు మధ్య జరిగే ఐసిసి ప్రపంచకప్ 2023కోసం జట్టుకు అందుబాటులోకి రాగలదని అంచనా.

## చోరీ జరిగిన ఢిల్లీ కేపిటల్స్ క్రికెట్ కిట్లు రికవరీ

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్ టీమ్‌లోని కొందరుప్లేయర్ల కిట్‌లు చోరీకి గురయ్యాయి. బెంగళూరు మ్యాచ్ అనంతరం తదుపరి మ్యాచ్ కోసం ఢిల్లీకి చేరింది. ప్రయాణంలో ఢిల్లీ జట్టులోని కెప్టెన్ డేవిడ్ వార్నర్, ఆల్‌రౌండర్ మిచెల్‌మార్ష్, యంగ్ బ్యాటర్‌యశ్‌దూల్ బ్యాట్స్ చోరీకి గురయ్యాయి. దీనితో కోల్‌కత్తా మ్యాచ్‌లో పూర్తిస్థాయి కిట్‌లేకుండానే ముగ్గురూ మ్యాచ్ ఆడారు. బెంగళూరునుంచి ఢిల్లీకి ప్లేయర్లు వెళ్లేక్రమంలో వారి లగేజి తరలింపు బాధ్యతని ఓ ప్రైవేటు ఏజెన్సీకి ఢిల్లీ టీమ్‌మేనేజ్‌మెంట్ అప్పగించింది ఆ ఏజెన్సీలో పనిచేసే వ్యక్తులు ముగ్గురు క్రికెటర్ల కిట్‌లోని బ్యాట్‌లను దొంగిలించారు. పోలీసులు తమ దర్యాప్తులో నిందితుల్ని అదుపులోకి తీసుకుని ప్లేయర్లకు వారి బ్యాట్‌లను అందచేసారు. ఈ మేరకు ఆబ్యాట్‌ల ఫోటోని డేవిడ్ వర్నర్ తన ట్విట్టర్‌ఖాతాలో షేర్‌చేసాడు. ఇంకా కొన్ని బ్యాట్‌లు మిస్ అయ్యాయని వార్నర్ వెల్లడించాడు.

## మా విజయాన్ని ఊర్వశి ఖాతాలో వేయడమేంటి?

### ఢిల్లీకేపిటల్స్ విక్టరీపై ఫ్యాన్స్ కామెంట్స్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఎట్టకేలకు తొలివిజయం సాధించింది. కెకెఆర్‌తో జరిగిన మ్యాచ్లఓ 128 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. ఈ విజయాన్ని కొందరు మాత్రం బాలివుడ్ నటి ఊర్వశి రౌతేలా క్రెడిట్‌లో వేయడం ఆసక్తి కలిగించింది. ఇక ఢిల్లీకేపిటల్స్ కెకెఆర్‌మ్యాచ్‌లో బాలివుడ్ నటి ఊర్వశిరౌతేలా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పసుపు కలర్ మిడ్డీలో వచ్చిన ఆమె తన అందంతోప్రేక్షకులను కట్టిపడేసింది. ఊర్వశిరౌతేలా ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఢిల్లీకేపిటల్స్ విజయాన్ని ఆమెతో ముడిపెట్టడం ఏంటని కొందరు ఫ్యాన్స్ మండి పడుతున్నారు.

ఆమే ఏదో మ్యాచ్‌చూడ్డానికి వచ్చింది. అలా అని ఢిల్లీ కేపిటల్స్ విజయానికి రౌతేలా అనడం కరెక్ట్ కాదు. ఇది వినడానికే విడ్డూరంగా ఉంది. ఇంకెంతకాలం ఊర్వశి రౌతేలా జపంచేస్తారు అని కామెంట్ చేసారు.




## ప్లేఆఫ్స్, ఫైనల్స్‌కు బిసిసిఐ షెడ్యూల్

**ముంబయి:** ఉత్కంఠభరితంగా సాగుతున్నఐపిఎల్ 16వ సీజన్‌లో ప్లేఆఫ్స్ ఫైనల్ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూలు, వేదికలను భారత క్రికెట్ నియంత్రణ మండలి ఖరారుచేసింది. చెన్నై, అహ్మదాబాద్ మైదానాలు వేదికలుగా ఈ మ్యాచ్‌లు జరుగుతాయని వెల్లడించింది. మే 23వ తేదీన క్వాలిఫయర్ వన్, 24వతేదీ ఎలిమినేటర్‌మ్యాచ్‌లు చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా నిర్వహిస్తారు. ఇక మే 26వ తేదీ క్వాలిఫయర్ రెండు, 28వ తేదీ ఫైనల్‌మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియం వేదికగాజరుగుతాయని బిసిసిఐ కార్యదర్శి జైషా వెల్లడించారు. ఐపిఎల్ 16వ సీజన్ లీగ్ దశలో మొత్తం 70 మ్యాచ్‌లు జరుగుతాయి. మే 21వ తేదీతో లీగ్‌మ్యాచ్‌లు ముగుస్తాయి. తర్వాత ప్లేఆఫ్ మ్యాచ్‌లు ప్రారంభంఅవుతాయి. ప్రస్తుతం ప్లే ఆఫ్స్ రేసు ఆసక్తికరంగాను, ఉత్కంఠ భరితంగాను సాగుతోంది.

# వాణిజ్యం

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఐటి, కన్స్యూమర్ గూడ్స్ రంగ షేర్లలో వచ్చిన అమ్మకాలు హరించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ చివరికి 22.71 పాయింట్లు లాభపడి 59,655.95 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 0.40 పాయింట్ల స్వల్ప లాభాంతో 17,624.05 మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 18 పైసలు పతనమై రూ.82.22 వద్ద నిలిచింది. ఐటిసి, టిసిఎస్, విప్రో, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హెచ్‌డిఎఫ్‌సి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, మారుతి సుజుకీ, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటి కంపెనీ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ 2022-23 నాలుగో త్రైమాసికంలో రూ.3,983 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. ఆదాయాలు 18శాతం వృద్ధి చెంది రూ.26,606 కోట్లకు చేరాయి. ఈ నేపథ్యంలో కంపెనీ షేరు 1.03 శాతం పెరిగి రూ.1,048.20 వద్ద నిలిచింది. వొడాఫోన్ ఐడియా బోర్డులోకి కుమార మంగళం బిర్లా తిరిగొచ్చిన నేపథ్యంలో కంపెనీ షేర్లు శుక్రవారం పుంజుకున్నాయి. షేరు విలువ 6.61శాతం పెరిగి రూ.6.40వద్ద నిలిచింది. జెన్‌సోల్ ఇంజినీరింగ్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ.633 కోట్ల రుణాన్ని మంజూరు చేసింది. దీంతో ఈ షేరు 1.76శాతం పుంజుకొని రూ.1,140 వద్ద నిలిచింది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ షేరు 2.09 శాతం క్షీణించి రూ.156.65 వద్ద నిలిచింది.



## పసిడిపైనే సంపన్నుల పెట్టుబడులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** దేశంలోని అత్యంత సంపన్న వర్గం (యుహెచ్ఎన్ డబ్ల్యుఐ) 2022లో తమ మొత్తం పెట్టుబడిలో ఆరుశాతం బంగారంపై పెట్టారని ఓ నివేదిక తెలిపింది. చైనాలోని అధిక సంపన్నులు సైతం బంగారంపై 6శాతం పెట్టుబడితో భారత్‌తో పాటు సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నారని ఒక ప్రకటనలో తెలిపింది. మొదటి స్థానంలో ఆస్ట్రియా లోని అత్యంత సంపన్న వర్గం తమ సంపదలో 8శాతాన్ని బంగారంపై పెట్టారు. ప్రపంచ ఆసియా-పసిఫిక్ ప్రాంతాల సగటు కంటే భారతీయ అధిక సంపన్నులే ఎక్కువగా బంగారం కోసం కేటాయిస్తున్నారు. గతేడాది ప్రపంచంలోని యుహెచ్‌ఎన్‌డబ్ల్యుఐలు బంగారంపై 3శాతం పెట్టుబడి పెట్టగా, ఆసియా-పసిఫిక్ ప్రాంతం సగటు బంగారంపై పెట్టుబడి 4శాతంగా ఉంది. కొన్నేళ్లుగా పసిడి అందిస్తున్న రాబడి కారణంగానే సంపన్నులు బంగారంపై పెట్టుబడులకు ప్రధాన కారనాలలో ఒకటని కూడా ఆ నివేదిక తెలిపింది. 2019-2023 మధ్య ఐదేళ్లలో బంగారం 69శాతం కంటే



ఎక్కువ రాబడిని ఇచ్చింది. కరోనా మహమ్మారి, తక్కువ వడ్డీరేట్లు, ప్రపంచంలోని అనేక సెంట్రల్ బ్యాంకులు అనుసరించిన లిక్విడిటీ చర్యల తో పసిడి ధరలు పెరిగిన విషయం విదితమే. ప్రస్తుత అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో స్థిరంగా, ద్రవ్యోల్బ ణాన్ని అధిగమించి రాబడి, రక్షణను అందించే బంగారం లాంటి పెట్టుబడి మార్గాలను ప్రజలు ఎంచుకుంటున్నారని కూడా నివేదిక వెల్లడించింది.

## కియా, హ్యుండాయ్ కార్ల రీకాల్

**వాషింగ్టన్, ఏప్రిల్ 21:** దక్షిణ కొరియాకు చెందిన దిగ్గజ వాహన తయారీ సంస్థలైన కియా, హ్యుండాయ్ కంపెనీల కార్లను అమెరికా దేశంలో రీకాల్ చేసేయాలని ఆ దేశ ఫెడరల్ ప్రభు త్వానికి అభ్యర్థనలు వచ్చాయి. ఎందుకంటే ఆ కార్లను సులువుగా దొంగిలిస్తున్నారని. అమెరికాలోని 17 రాష్ట్రాల అటార్నీ జనరల్‌లు మిలియన్ల కొద్దీ కియా, హ్యుండాయ్ కార్లను రీకాల్ చేయాలని ఫెడరల్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. అమెరికా దేశంలో గత దశాబ్దంలో విక్రయించిన కొన్ని కియా, హ్యుం డాయ్ కార్లలో ఇంజిన్ ఇమ్మొ బిలైజర్‌లు లేవు. వీటిని చాలా కార్లలో ప్రామాణిక ఫీచర్‌గా పరిగణిస్తారు. కీ లేకుండా ఇంజిన్‌ను స్టార్ట్ చేయకుండా ఈ ఇంజిన్ ఇమ్మొబిలైజర్‌లు నిరోధిస్తాయి. కేవలం స్క్రూడ్రైవర్, యుఎస్‌బి కేబుల్‌తో కియా, హ్యుండాయ్ కార్లను ఎలా కొట్టేయొచ్చో చూపించే కొన్ని విడియలో సోషల్ మీడియాలో, టిక్ టాక్‌లో దర్శనమిస్తున్నారు. లాస్ ఏంజిల్స్‌లో కేవలం హ్యుండాయ్, కియా కార్ల దొంగతనాలు 2022లో దాదాపు 85శాతం పెరిగాయి. నగరంలో జరిగిన మొత్తం కార్ల దొంగతనాలలో హ్యుండాయ్, కియా కార్ల దొంగతనాలు 20శాతంగా ఉన్నాయని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ కార్యాలయం తెలిపింది. దొంగిలించిన ఈ కార్లు 14 ప్రమాదాలు, ఎనిమిది మరణాలకు కారణమయ్యాయని పేర్కొంటోంది.




## ఇపిఎఫ్ఒలో 13.46 లక్షల మంది చేరిక

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** రిటైర్‌మెంట్ ఫండ్ బాడీ ఇపిఎఫ్ఒ ఈ యేడాది ఫిబ్రవరిలో 13.96 లక్షల మంది కొత్త సబ్‌స్క్రైబర్‌లను నమోదు చేసింది. ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ తాత్కా లిక పేరోల్ డేటాలో ఈ మేరకు హైలైట్ చేసిం ది. కొత్త సభ్యుల్లో దాదాపు 7.38 లక్షల మంది తొలిసారిగా ఇపిఎఫ్ఒ పరిధిలోకి వచ్చారని కార్మిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కొత్తగా చేరిన సభ్యుల్లో అత్యధికంగా 2.17 లక్షల మంది 16-21యేళ్ల వయస్సు గలవారు కాగా, 1.91 లక్షల మంది 22-25 యేళ్ల మధ్య వయ స్కులని కేంద్రం తెలిపింది. ఫిబ్రవరిలో నమో దైన మొత్తం కొత్త సభ్యుల్లో 18-25 సంవత్సరాలున్న వారు 55.37 శాతం మంది ఉండడం విశేషం. అయితే దేశంలోని సంఘటిత రంగం లోకి అడుగిడిన మోజారిటీ సభ్యులు మొదటి సారి ఉద్యోగార్థులు అని పేర్కొంది. దాదాపు 10.15 లక్షల మంది సభ్యులు ఇపిఎఫ్ఒ సభ్యత్వంలో తిరిగి చేరారని, గతేదాదితో పోలిస్తే ఈ సంఖ్య 8.59 శాతం పెరిగిందని కార్మిక శాఖ విడుదల చేసిన డేటా చెబుతోంది. అయితే వీరు గత కంపెనీలో ఫైనల్ సెటిల్ మెంట్ కోసం దరఖాస్తు చేయడానికి బదులు వారి అకౌంట్లను బదిలీ చేసుకున్న వారని పేర్కొంది. లింగం వారీగా చూస్తే నికర మహిళా సభ్యుల నమోదు 2.78 లక్షలు ఉండగా, ఆ నెలలో మొత్తం చేరిన మెంబర్స్‌లో వారి వాటా 19.93 శాతమని వెల్లడించింది.




వ్యవస్థీకృత వర్క్‌ఫోర్స్‌లో మహిళల భాగస్వామ్య ధోరణిని ఈ డేటా సూచిస్తోందని చెప్పింది. తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ మొదలైన రాష్ట్రాల్లో నికర సభ్యుల చేరికలో ట్రెండ్ నెల వారీగా పెరుగుతోంది. నికర సభ్యుల చేరిక విషయానికి వస్తే మొదటి 5 స్థానాల్లో మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, ఢిల్లీ లు ఉన్నాయి. ఇవి కలిసి ఫిబ్రవరిచేరికల్లో 58.62 శాతాన్ని సూచిస్తున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర లో అత్యధికంగా 20.90 శాతం కాగా తమిళ నాడు 11.92 శాతంతో రెండో స్థానంలో ఉంది.

## కోకాకోలా భూమి ప్రభుత్వానికి అప్పగింత


**తిరువనంతపురం, ఏప్రిల్ 21:** శీతల పానీయాల తయారీ సంస్థ కోకాకోలా పాలక్కాడ్ జిల్లాలోని ప్లాచిమడలో తన 35 ఎకరాల భూమిని కేరళ ప్రభుత్వానికి తిరిగి ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకోసం కోకాకోలా కంపెనీ చర్చల ప్రక్రియను ప్రారంభించింది. హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఆఫీసర్ జువాన్ పాబ్లో రోడ్రిగ్జ్ ట్రోవాటో, రాష్ట్రానికి ఆస్తి, భవనాన్ని అప్పగించాలనే కంపెనీ నిర్ణయాన్ని తెలియచేస్తూ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు లేఖ పంపారు.




రైతుల నేతృత్వంలోని ప్రతిపాదిత ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కోసం భూమిని విడుదల చేయడానికి కోకో కోలా కంపెనీ ఇప్పటికే చర్చలు ప్రారంభించింది. విద్యుత్ శాఖ మంత్రి కెఇ కృష్ణంకుట్టి నేతృత్వంలో జరిగిన చర్చల ప్రారంభంలోనే శీతల పానీయాల తయారీదారుడు భూమిని బదలీ చేసేం దుకు అంగీకరించారు. అక్కడి రైతులకు డెమో ఫామ్ ఏర్పాటు చేసేందుకు సాంకేతిక సహకారం అందించడానికి కంపెనీ ముందు కొచ్చింది.

## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఏప్రిల్ 21:** అక్షయ తృతీయ ముందు పసిడి ప్రియులకు షాక్ ఇస్తూ బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగాయి.



ఇప్పటికే గత రెండు రోజులుగా పెరుగుతున్న బంగారం ధరలు శుక్రవారం కూడా మళ్లీ పెరిగాయి. 22క్యారెట్ల బంగారం పై రూ.200, 24క్యారెట్లు 10గ్రాముల బంగారంపై రూ.220 చొప్పున పెరిగాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,050, 10గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,150గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,200లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,250గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.60,050గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,150గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22క్యారెట్ల బంగారంధర రూ.56,00గా ఉండగా, 10గ్రాముల 24క్యారెట్ల బంగారం ధర రూ.16,180గా ఉంది. విజయవాడ, విశాఖపట్నం, కడప, కర్నూలు, చిత్తూరు, గుంటూరు, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,050గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,150గా ఉంది. దేశంలోనే బంగారం ధరలు అత్యధికంగా ఉండే తమిళనాడులోని చెన్నై, మధురై, కోయంబత్తూర్, సేలం, ఈరోడ్, తిరుపూర్, తిరునవ్వేలి, తిరుచ్చిలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.61,800లుగా కొనసాగుతోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.